A-000263

Vol. X

No. 1

2t8h July, 1975.

(Monday)

6 Sravan, 1897 S E

# THE ANDHRA PRADESH

# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS


| | | PAGES |
|---|---|---|
| Government Motion : | | |
| re : Suspension of certain Rules of the Rules of Procedure and conduct of Business in Legislative Assembly during the current emergency session. | .. | 1 |
| Presentation of the First Batch of Supplementary Estimates of Expenditure for 1975-76. | .. | 10 |
| Papers laid on the Table : | | |
| re : Copy the Andhra Pradesh General Sales Tax (Amendment) Ordinance, 1975 (A. P. Ordinance No 2 of 1975.) | .. | 11 |
| re : Copy of A. P Municipalities (Amendment) Ordinance, 1975 (A. P. Ordinance No. 1 of 1975). | . | 11 |
| Papers laid on the Table of the House : | | |
| In Pursuance of Rule 359 of the Rules of Procedure and Conduct of Business in the A P. Legislative Assembly | .. | 11 |
| re: Copy of letter No Rs.1/37/75-B dated 24th July, 1975 from the Secretary General, Rajya Sabha | . | 11 |
| Government Bills | | |
| re : The A. P. General Sales Tax (Amendment) Bill, 1975. (Introduced) | .. | 11 |
| re : The A. P. Municipalities (Fourth Amendment) Bill, 1975. (Introduced) | .. | 11 |


[Contd. on 3rd cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH AT THE GOVERNMENT CENTRAL PRESS HYDERABAD.

1977

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker:** Sri R. Dasaratharama Reddy.

**Deputy Speaker:** Sri Syed Rahmat Ali.

**Panel of Chairman:**

1. Dr. (Mrs.) Fatimunnisa Begum
2. Sri M. V Subba Reddy.
3. Sri Y Venkata Rao
4. Sri N. Venkataratnam.

**Secretary:** Sri G. Ramachandra Naidu.

Assistant Secretaries:

1. Sri M. Ramanadha Sastry.
2. Sri P Ranga Rao.
3. Sri E Sadasiva Reddy.
4. Sri V. K. Viswanath
5. Sri S. Purnananda Sastry.
6. Sri K. Satyanarayana Rao.
7. Sri R. N. Sarma.
8. Sri K. Kutumba Rao.

CONTENTS—(Contd.)


PAGES

Government Resolution :

re : Ratification of the Amendment to the constitution of India proposed to be made by the Constitution (Thirty-ninth Amendment) Bill, 1975 .. 12

Paper placed on the Table :

Decision of the Business Advisory Committee. .. 55

Announcements :

re : Nomination to the panel of Chairman for the fifth session. 55

re : Schedule of time to receiving amendments to the Bills. .. 56

Vol. X XI
No 2

29th Juyl, 1975.
(Tuesday)
7th Sravan, 1897 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

PAGES


Condolence Motions :

re : The demise of Sri R. B Ramakrishna Raju, a former member of the Andhra Pradesh Legislative Assembly.
Sri Gadiraju Jaganna tha Raju, a former member of the Andhra Pradesh Legislative Assembly:
Sri Addepalli Satyanarayana Murthy, a former member of the Andhra Pradesh Legislative Assembly. ... 57

Papers Laid on the Table

Annual Report on the working of Nizam Sugar Factory Ltd, for the year ended 30th September, 1975. .. 64

Notification with which certain rules have been made under the A P. Gram Panchayats Act ; 1964. .. 64

Annual Administration Report of the A. P. State Electricity Board for the year 1973-'74. .. 65

Annual Accounts of the A. P. State Electricity Board together with the Audit Report for 1973-74. .. 65

Supplementary Estimates of Expenditure for 1975-'76. .. 65



PRINTED BY THE DIRECTOR OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS HYDERABAD
1977

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## PRINCIPAL OFFICERS

**Speaker:** Sri R. Dasaratharama Reddy.

**Deputy Speaker:** Sri Syed Rahmat Ali.

**Panel of Chairman:**

1 Dr. (Mrs) Fatimunnisa Begum
2 Sri M. V. Subba Reddy
3. Sri Y. Venkata Rao.
4. Sri N. Venkataratnam.

**Secretary:** Sri G. Ramachandra Naidu.

Assistant Secretaries:

1. Sri M. Ramanadha Sastry.
2. Sri P. Ranga Rao.
3. Sri E. Sadasiva Reddy.
4. Sri V. K. Viswanath.
5. Sri S. Purnananda Sastry.
6. Sri K. Satyanarayana Rao.
7. Sri R. N. Sarma.
8. Sri K. Kutumba Rao.

Vol. XI
No. 1

30th July, 1975.
(Wednesday)
8 Srawan, 1897 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### CONTENTS

| | Pages |
|---|---|
| Ruling by the Hon'ble Speaker : | |
| Regarding raising point of Order by a Minister who is not a Member of the House. | 119 |
| Papers placed on the Table | |
| (i) Appropriation Accounts, Finance Accounts, Reports of the Comptroller and Auditor General (Civil) and (Revenue Receipts) for 1973-74. | 121 |
| (ii) Rules issued for selection of Villages under V. H. P. Scheme (G. O. Ms. No. 56. Housing, Dt. 17-9-1971) and amendment to G O. Ms. No 7 P R Dt 6-1-1974 (G.O. Ms. No. 505, Housing, dt. 17-9-1971). .. | 121 |
| (iii) G.O. RT. No. 749 Home (Tr. II) dt. 11-4-1975 under A. P. M. V. Taxation Act 1963. . | 124 |
| (iv) Notification issued in G. O. Ms, No. 180, Employment and Social Welfare (W) Department dt. 1-3-1975. . | 124 |
| (v) A.P. Legislative Assembly and Legislative Council Members (Free Transit by Railway) Rules, 1975 issued in G O. Ms. No. 395. General Administration (Election-A) Department dt. 29-6-1975. .. | 124 |
| (vi) Administration Report of the Gram Panchayats for year 1972-73 reviewed in G. O. Ms. No. 404. P. R. dt. 21-7-1975. .. | 124 |
| Presentation of the Report of the Committe of the House to Enquire into the Affairs of The Srisailam Devasthanam. | 126 |
| Motions for the Extension of Time for the Presentation of the Report of the Committees. | |

[ Contd. on 3rd cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
[illegible]

Vol. [illegible]
No. 1

9th August, 1975.
(Saturday)
18 Sravan, 1897 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| Condolence Motion: | |
| re. Demise of Sri B. Mallikarjuna Rao, Member of the Andhra Pradesh Legislative Assembly. .. | 1 |
| Paper laid on the Table of the House in Pursuance of Rule 359. | |
| re: The Constitution (Fertieth Amendment) Bill, 1975 as introduced in Lok Sabha. .. | 5 |
| re: The Constitution (Fertieth Amendment Bill, 1975 as passed by the Houses of Parliament . | 5 |
| Government Resolution: | |
| re: Ratification of the Amendments to the Constitution of India as proposed by the Constitution (Fortieth Amendment) Bill, 1975. | 6 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1977

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker:** Sri R. Dasaratharama Reddy.

**Deputy Speaker:** Sri Syed Rahmat Ali.

**Panel of Chairman:**

1 Dr (Mrs) Fatimunnisa Begum.

2 Sri M. V. Subba Reddy.

3. Sri Y Venkata Rao.

4. Sri N. Venkataratnam.

**Secretary:** Sri G. Ramachandra Naidu.

Assistant Secretaries:

1. Sri M. Ramanadha Sastry.
2. Sri P. Ranga Rao.
3. Sri E. Sadasiva Reddy.
4. Sri V. K. Viswanath.
5. Sri S. Purnananda Sastry.
6. Sri K. Satyanarayana Rao.
7. Sri R N. Sarma.
8. Sri K. Kutumba Rao.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

First Day of the Fifth Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 28th July, 1975.

The House met at Ten A. M. of the Clock.

(Mr. Speaker, in the Chair)

## GOVERNMENT MOTION

re: Suspension of certain Rules of the Rules of Proceedure and Conduct of Business in the Legislative Assembly during the Current emergent Session.

Sri P. Narasa Reddy (Minister for Revenue):—Sir, I beg to move:

"This House resolves that the current session of Legislative Assembly being in the nature of an emergent session to transact certain urgent and important Government business, only Government Business be transacted during the session and no other business whatsoever including questions, calling attention and any other business to be initiated by a private member be brought before or transacted in the House during the session and all relevant rules on the subject in the Rules of Procedure and Conduct of Business in Legislative Assembly do hereby stand suspended to that extent"

Mr. Speaker:—Motion Moved.

Sri A. Sriramulu (Eluru):—Mr. Speaker, Sir, I am unable to agree with the Hon'ble Minister's Resolution. I do not say, this is not an emergency session. It may be an emergency session. But what exactly is the reason for holding the emergency session, when everything is normal in our State, and perhaps our Chief Minister is the most comfortable person in the country, perhaps our Legislature is the most co-operative, most responsible and highly accommodative Legislature; and even the Opposition in this House is highly responsive Opposition rather an ideal Opposition which any Democratic Country can boast of. When this is the type of ideal situation, where was the necessity for declaring the emergency. That the Chief Minister has to tell us, because the right of the Members to seek certain information from the Minister has been done away with We are in a pathetic position of having to learn what the Government

has been doing through newspapers only. During the past 3-4 months things have been moving very fast ; radical changes are taking place, rapid developments are taking place. When this is the situation, is it not obligatory and fair on the part of the Government and Leader of the House to give an opportunity to the Members of the House to know what exactly is heppening directly from the Ministers themselves. There had been news about agreement on Godavari Waters. It is a serious question, for the next day I read a contradictory statement. If during emergency certain things are going to move which will hit hard the interests of the people of the country – after all the interest of the State are inter-linked with the country – and when such vital questions are being discussed day and in day out, it is a very sorry state of affair that this House is not in a position to know what actually is happening.

I expected, the Chief Minister would explain the House before moving the Resolution, as to what led to the declaration of emergency, and what is the purpose sought to be achieved. He did not say how our Ministry is going to implement the 20-Point Programme. The Leader of the House must have taken the House into confidence. We are all here for radical economic programme. What was the necessity to dispense with the Questions and Call Attention If we have simply to rubber-stamp on these statements, I am sorry to say that we have been deprived of the fundamental right of eliciting information as free and elected representatives. Therefore, I request the Leader of the House to tell us whether or not we will get another opportunity to elicit information. It is a calm, cool and fine atmosphere. We do not know whether the Govern nent would use this atmosphere for the progress of the people or want to use it in an autocratic way. We do not know what exactly is the object of the Government, and what it wants to do in this atmosphere.

I want the Leader of the House to give a clarification If that is given, then only we will be in a position to give our wholehearted co-operation.

శ్రీ జె. వెంగళరావు (ముఖ్యమంత్రి) :—అధ్యక్షా, శ్రీరాములుగారు చెప్పిన దానికి క్లారిఫికేషను యిస్తాను. తరువాత మిగతా వారు మాట్లాడ వచ్చును.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (యల్లారెడ్డి) :—అధ్యక్షా, మేము మాట్లాడిన తరువాత వారు క్లారిఫై చేయాలి ఎమర్జన్సీలో 20 పాయింట్సు ప్రోగ్రాం చెప్పారు. ముఖ్య మంత్రిగారు చెప్పాలి. అసలు ఎమర్జన్సీ ఏమిటి ? వేరే దేశాలు వచ్చి మన దేశము మీద పడుతున్నాయా ? మన దేశానికి ఏమైనా బాధలు కలుగు తున్నాయా ? ఎమర్జన్సీ ఎందుకు వచ్చింది? ఈ విషయాలు అన్నీ ఆ రెజొల్యూషన్ మూవ్ చేసే ముందు ఎక్స్‌ప్లేన్ చేయవలసి వుండెను. క్వశ్చన్స్ లేవు. దిస్ యీజ్ డెమొక్రసీలో డిక్టేటర్‌షిప్ అయిందా అని అడుగుతున్నాను. We are all elected Members, rot nominated Members. క్వశ్చన్ అవర్ లేదు. ఏమీ అడగడానికి లేదు. బ్రూట్ మెజారిటీ వుంది గాబట్టి మేము తెచ్చిన దానికి రబ్బర్

స్టాంప్ వేయాలి అంటే ఐ సే యిట్ యీజ్ యింపాజిబుల్ 20 పాయింట్సు గురించి చెప్పారు. ఎందుకు తీసుకువచ్చారు ఎమర్జన్సీ ? ఇవి కొత్త పాయింట్సా? యింతకు ముందు వున్నవే పాతవే, అపోజిషన్ పగే పదే చెబుతూ వుండినవే మీకు యింప్లిమెంటు చేయడానికి చేతకాలేదు పేద ప్రజలకు ఏమి కావాలి ? నిత్య అవసర వస్తువులను తక్కువ రేట్సుకు యివ్వాలి, అని అపోజిషన్ చెప్పడం తప్పా? ఎన్నోసార్లు చెప్పిన తరువాత యిప్పుడు కొంచం వంట్లో సిగ్గు వగ్గు వచ్చి అమలు చేస్తున్నామని బయలు దేరారు. ఇంతవరకు ఎక్కడ పడుకున్నారు ? 20పాయింట్సు పథకం కొత్తది కాదు, పాతదే ఎప్పుడో వచ్చింది ఎందుకు అమలు చేయలేదు? మెంబర్సు, మినిస్టర్సు ఏమి చేస్తున్నారు ? అపోజిషన్ చేయబట్టి మీ కండ్లు తెరుచుకున్నారు. అపోజిషన్ తప్పు చేసిందా ? యీనాడు వన్ సైడ్ ప్రాపగండ అవుతున్నది. ప్రెస్‌వాళ్ళు మేము ఏదైనా చెబితే యివ్వడానికి వెనకాడు తున్నారు. ఏదైనా యిచ్చినా కూడా పబ్లిష్ చేయడానికి వెనకాడుతున్నారు. ఏమిటీ ? ఏమి వచ్చింది ? యివి అన్నీ పూర్తిగా క్లారిఫై చేయాలి. ఓంకార్ గారిని అరెస్టు చేశారు కౌన్సిల్‌లో సుబ్బరాజు, జూపూడి ఎల్ ఎస్. రాజు, రామారావు, యిటువంటి వారిని అరెస్టు చేశారు అది కూడా ఏ పేపర్లో రాలేదు. రేడియోలో రాలేదు రేడియో వింటే అంతా మీ విషయమే. యీ భక్తులు అంతా ఏదో చేసినట్లు, అపోజిషన్‌వారు షెడ్యూల్డ్ కాస్ట్సు యితర బీదలకు వుండడానికి తావు యివ్వండి. వారికి భూములు యివ్వండి, యితర సౌకర్యాలు కల్పించండి అని చెబుతూ వచ్చారు యీనాడు ఎమర్జన్సీ వచ్చిందట. ఎందుకు వచ్చింది ? ఎందుకు యివి అన్ని గొడవలు ? ఎందుకు ప్రెస్‌ను బందు చేశారు ? ఇక ఏమి చెప్పాలి అన్నా యీ హౌస్‌లోనే చెప్పాలి యీ విషయాలు అన్నింటి గురించి ముఖ్య మంత్రిగారు చెప్పాలి. ముఖ్యంగా చెప్పేది, మేము ఎంత మాట్లాడినా కూడా ప్రెస్ చోట ప్రెస్ వుంటుంది ప్రెస్‌లో ఏమీ రాకుండా చేస్తున్నారు యిక్కడ మేము ఏ రిజల్యూషన్ తెచ్చినా మూవ్ చేయడానికి లేదు. క్వశ్చన్ అడగడానికి లేదు. దేనినైనా డిస్కస్ చేయడానికి లేదు యిటువంటివి అన్ని వున్నవి. వీటి గురించి క్లారిఫై చేయాలి మేము మాట్లాడ వలసిన అవసరం లేదు. వాకౌట్ చేయాలనుకున్నాను. ముఖ్య మంత్రిగారు ఏమి చెబుతారో. తరువాత దాని విషయములో ఆలోచన చేస్తాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—అధ్యక్షా, ఎమర్జన్సీ ప్రొక్లేం చేయడం కొరకు భారత దేశములో రైట్ రీయాక్షనరీస్ పార్టీస్, దేశాన్ని వున్నటువంటి డెమొక్రసీని ఆధారము చేసుకొని, నాశనం చేయడానికి ప్రయత్నం చేసిన మాట వాస్తవం అయితే యీ ఫోర్సెస్ యొక్క బలం ప్రధానంగా ఎక్కువగా నార్త్ యిండియాలో వుంది మన రాష్ట్రానికి యిది అప్లయి చేసినప్పుడు యీ ఫోర్సెస్ యొక్క డేంజరు ఏమైనా వుందా అంటే As a matter of fact not from the Opposition Sir. హిస్టరి ఒకసారి చూస్తే తెలుస్తుంది. మనరాష్ట్రంలో ప్రజాస్వామ్య 10 00 a. m.
మును వినియోగించడంలోను, అభివృద్ధిని దెబ్బకొట్టడానికి పెపరేటిస్టు ఫోర్సెస్ మన

ఎకానమిని దెబ్బకొట్టడానికి ప్రయత్నించడం వాస్తవమయిన విషయం. ఇప్పుడు మన అసంబ్లి ప్రొసీడింగ్స్ చూస్తే తమరుకూడా చాలాకాలంగా మెంబరే తమకూ తెలుసు. అన్ని రాష్ట్రాల అసంబ్లీల కంటె మన అసంబ్లి చాలా డిగ్నిఫైడ్‌గా చాలా హుందాగా ఫంక్షను చేస్తూంది, ఒక తెలంగాణా మూవ్‌మెంట్ సందర్భంలో తప్ప. కాబట్టి ఎమర్జన్సి అంతా కూడా అన్ని రాష్ట్రాలకు ఈక్వల్‌గా అప్లయి చేయడంకంటె ఇక్కడున్న భౌతిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని డిక్లేర్ చేస్తే బాగుంటుంది. ముఖ్యంగా మన అసంబ్లికి సంబంధించిన క్వశ్చన్ అవరు తీసెయ్యడం ద్వారా చూస్తె రైట్ రియాక్షనరి ఫోర్‌సెస్‌కు ఉపయోగపడుతుంది దానికి కారణం చూస్తె డెమక్రసి స్ట్రెంతెన్ చేసి ఎమర్జన్సి ప్రొక్లయిము చేసే సందర్భంలో రైట్ రియాక్షనరి ఫోర్‌సెస్, బ్యురాక్రటిక్ ఫోర్‌సెస్ లాండ్‌లార్డ్స్, వీరిని దెబ్బకొట్టడానికి అనేక రకాల కృషిచేసే సందర్భంలో ప్రజా ప్రతినిధులుగా ఉన్న మనం యీ ప్రాబ్లెమ్స్‌ను త్రు క్వశ్చన్ ఫారమ్‌లో తెచ్చి అరికట్టె అవసరం ఉంది: కాబట్టి ఇది ఎమర్జెన్సి సెషను. పార్లమెంటు పాస్ చేసే చట్టాలు మనం ఒకె చేయాలి. ఆ ఆబ్లిగేషను మనకు ఉంది. యీమూడు రోజులు కాకపోయినా వచ్చే అసంబ్లి సెషనులో అయినా యీ సమస్యలన్ని కేవలం ప్రభుత్వ యంత్రాంగం ద్వారా 20 పాయింట్ ప్రోగ్రాము అమలు చేయడమే కాదు, రైట్ రియాక్షనరి ఫోర్‌సెస్ దెబ్బకొట్టడానికి వీరు బయట కాని ఔట్ సైడ్‌ది కాంగ్రెస్‌గాని లోపలగాని ఉన్న సంగతి అందరకూ తెలుసు, యీ రియాక్షను రూట్ అవుట్ చేయాలంటే యీ క్వశ్చన్ ఫారం మనం ఆయుధంగా ఉపయోగించుకోవాలి. యీ మూడు రోజులు లేకపోయినా వచ్చే సెషనుకు క్వశ్చన్ అవరు ఉండాలి యీ 20 పాయింట్ ప్రోగ్రామును దెబ్బకొట్టేవారిని యీ అసంబ్లిలో ఎక్స్‌పోజు చేసే వీలు కల్పించాలి. కాబట్టి వచ్చే అసంబ్లి సెషనులో క్వశ్చను అవరు ఉండాలని ఆ రైట్ తీసెయ్యవద్దని కోరుతున్నాను. మద్రాసులోకాని కేరళలోకాని మైసూరులో కాని వెస్ట్ బెంగాల్‌లోకాని ఎక్కడచూసినా మన అసంబ్లికి ఉన్న మంచి రికార్డు మరెక్కడాలేదు. మన రాష్ట్రానికి ఎమర్జన్సి అమలుచేసినప్పుడు రైట్ రియాక్షనరీ ఫోర్‌సెస్ వితిన్ ది కాంగ్రెస్, ఔట్ సైడ్ ది కాంగ్రెస్, బ్యురాక్రటిక్ ఆఫీసర్సు, బ్లాక్ మార్కెటీర్సుపయినా ఎఫెక్టివ్‌గా అమలుచేయాలి. దేశానికి శత్రువులవలన వచ్చే ప్రమాదాన్ని దెబ్బకొట్టాలంటె మాసివ్‌గా వారినైజం ఎక్స్‌పోజ్ చేసే పరిస్థితి త్రు ప్రోగ్రాం ద్వారా చేయాలి కాబట్టి వచ్చే సెషనుకయినా కాల్ ఎటెన్షను మోషన్సు, క్వశ్చన్ అవర్ ఉండాలని కోరుతున్నాను.

శ్రీ పి జనార్ధనరెడ్డి (కమలాపూర్) :—అధ్యక్షా.

శ్రీ జె. వెంగళరావు :—నేను ఒకసారి చెబుతాను. వారు మాట్లాడే అవసరం ఉండదు. నేను ముందు పాయింట్సు క్లారిఫై చేస్తాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—నేను మాట్లాడాలి. లేకపోతే ప్రజలు అపార్థం చేసుకుంటారు. ఇదే లాస్టు అసెంబ్లీ కూడాను.

మిస్టర్ స్పీకర్ :—ఇది లాస్టు అసెంబ్లీ కాదు.

శ్రీ పి జనార్ధనరెడ్డి .— మనం ఏ పరిస్థితులలో ఇక్కడ కూర్చున్నామో ఎంత భయాందోళనలతో కూర్చున్నామో అందరకూ తెలుసు ఏ మెంబరయినా ఇక్కడ మాట్లాడితే అవతలకు వెళ్లినాక అరస్టు చేస్తారేమోనన్న భయంతో ఉన్నాము.

శ్రీ జె వెంగళరావు :—మీకు అంత ఇంపార్టెన్సు ఇవ్వము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి — ఇప్పుడు ఎమర్జెన్సి పరిస్థితి ఏమి ఉంది ? శ్రీ వంకా సత్యనారాయణగారు లిమిటెడ్‌గా చెప్పారు వారు వారి కాన్‌స్టిట్యుయన్సి గురించి చెప్పలేదు, అందుకు ధన్యవాదాలు. 27 సంవత్సరాలనుంచి దేశాన్ని పాలించేది నెహ్రూ కుటుంబం కావా అని అడుగుతున్నాను. అది అర్థం చేసుకోవాలి. ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ డెమక్రసి, పవరు అంతాకూడా ఒకే కుటుంబం చేతిలో అన్ని రోజులుగా ఉంది మనం యీ నాడు ఇంత దీనావస్థలో ఉండడానికి కారణం నెహ్రూ కుటుంబం కాదా కాంగ్రెసు పార్టీ కాదా గుండెలమీద చేయి వేసుకుని చెప్పండి నేను వంకా సత్యనారాయణగారితో ఏకీభవిస్తాను. He said the Congress Party is the forum of right reactionaries. That is there, I agree.

Sri Vanka Satyanarayana .—Not all.

శ్రీ పి జనార్ధనరెడ్డి :—నేను సిక్కిం బిల్లు విషయంలో చెప్పాను. పవరు ఇవ్వడమనేది డెమక్రటిక్ ఇన్‌స్టిట్యుషనుల లక్షణంకాదు ఏ ప్రొగ్రెసివ్ ఎలిమెంట్సుతో ఇందిరాగాంధి అధికారంలోకి వచ్చారు ? కామరాజ్ గతి ఏమయినది ? సోషలిస్టు ఎలిమెంట్సు కాంగ్రెసులో ఉన్న మోహన్ ధారియా చంద్రశేఖర్ గతి ఏమయినది ? జైలులో ఉన్నారు. యీ విషయం శ్రీ వంకా సత్యనారాయణగారు కాదనగలరా ? చరిత్ర ఏమి చెబుతూంది ? పురాణాలలో విషకన్య కథ చదివాము.

శ్రీ జె. వెంగళరావు :—యీ రిజల్యూషనుకు వారు చెబుతున్న దానికి ఏమీ సంబంధంలేదు.

శ్రీ పి జనార్ధనరెడ్డి :—సంబంధం చాలా ఉంది. శ్రీ వంకా సత్యనారాయణ గారు చెప్పారు, శ్రీ శ్రీరాములుగారు చెప్పారు. ఎమర్జన్సీ డిక్లేర్ చేసే పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో లేదు. ఇక్కడ ప్రశాంతంగా ఉంది ; మీ పాలనలో మాకు ఏమీ ఇబ్బందిలేదు ; మీరు అపొజిషనుతో హాయిగా ఉన్నారు. మేము ఇందిరాగాంధిగారి 20 సూత్రాల పథకం అమలుచేయవద్దన్నామా ? భూములు పంచుతామంటే వద్దన్నామా ? కాంగ్రెసులో ఎవరయినా వద్దంటే అది ఇందిరాగారి శిష్యులే వద్దన్నారు మేము కాదు. మేము ప్రొగ్రెసివ్ ఎలిమెంటు వద్దనలేదు. పరిస్థితి మీరు అర్థం చేసుకోవాలి. నేను భవిష్యత్తులో మీకు కాషన్ చేస్తున్నాను కాంగ్రెసు పార్టీలో మోహన్ ధారియా చంద్రశేఖరులకు పట్టిన గతి రెండుమాసములలో మీకు పడుతుంది కాబట్టి ఇప్పటికైనా వాకచాక్యంగా వ్యవహరించి, దేశ ప్రజలపయిన ప్రేమాభిమానాలు ఉంచి గాంధికన్న కలలు నిజం చేయాలి. 42 వ సంవత్సరంనుంచి మీరు స్ట్రగుల్ చేశారు. మీలో చైతన్యం ఉండాలి. కాని సెల్ఫిష్‌నెస్ పెరిగితే మేము ఏమి చేయలేము. తెల్యు

కళ్ళతో ప్రజలు మీ వ్యవహారం అంతా చూస్తున్నారు. వచ్చే తరంవారయినా మిమ్ము క్షమించరు అని మనవిచేస్తున్నాను

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, ఇప్పుడు పెట్టుకున్నటువంటి అత్యవసర సమావేశంలో క్వశ్చన్ అవర్ అన్నీ సస్పెండు చేస్తూ పెట్టినటువంటి తీర్మానం విషయంలో గౌరవసభ్యులు కొన్ని అనుమానాలు వ్యక్తం చేసారు ముఖ్యంగా ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా చాలామంది ఎమర్జన్సీని సపోర్టు చేస్తూ ఈ 20 పాయింట్సు ప్రోగ్రాంను సత్వరమే ఇంప్లిమెంటు చేయాలని చెప్పారు. తప్పకుండా ప్రయత్నం చేస్తాము వారంతా సపోర్టు చేసినందుకు చాలా సంతోషం. అసలు ఆగస్టు 18 నుంచి అసెంబ్లీ పెట్టుకొని ఈ కార్యక్రమం నడుపుకోవాలని మనం అనుకున్నాము కాని ఈ ఎమర్జన్సీని ప్రకటించడం, కాన్‌స్టిట్యూషను అమెండుమెంటు రావడం—ఈ అమెండుమెంటును హాఫ్ ది స్టేట్సు రాటిఫై చేయాలనే ఉద్దేశంతో అత్యవసరంగా ఈ 28 న అసెంబ్లీని పెట్టాము. మన రాష్ట్రంలో భగవంతుని దయవల్ల పరిస్థితులు బాగానే ఉన్నాయి. దీనివల్ల మన రాష్ట్రం ఏదైనా లాభం పొందాలనే ప్రభుత్వం అభిప్రాయం 18 వ తేదీన సెషను పెట్టడానికి నాకు అభ్యంతరం ఏమీ లేదు. అధ్యక్షా, ప్రిసైడింగు ఆఫీసర్సు కాన్ఫరెన్సు అయిన తరువాత సెషను పెట్టమని తమరు అన్నారు. అందుచే ఆగస్టు లాస్టు వీక్‌లో మళ్లీ మనం సెషను పెట్టుకుందాము మీరు క్వశ్చన్సు అడగాలి, మేము చెప్పాలి. మన స్టేట్‌లో జరుగుతున్నవి మీముందుంచి మీ సంపూర్ణ సహకారం తీసుకుంటాము. అపోజిషన్ వారిని కాంగ్రెస్ వారిని కలిపి ఈ కార్యక్రమం చేయాలని నా అభిప్రాయం. రేపు కాని ఎల్లుండి కాని 20 పాయింట్సు ప్రోగ్రాంలో ఇంతవరకు ఏమేమి స్టెప్సు తీసుకున్నామో వివరంగా నోటు పెడుతున్నాము తాలూకా లెవెల్‌లో, ఫిర్కా-లెవెల్‌లో జిల్లా లెవెల్‌లో నాన్ అఫీషియల్సు ఇన్‌క్లూడింగు అపోజిషన్ అందరినీ కలిపి ఏమి చేయాలని సలహా తీసుకుంటాము. ఈ తరుణంలోనే బీదవారికి మన రాష్ట్రంలో చేయాలని వుంది. దీనికి తప్పకుండా మీ సహకారం తీసుకుంటాము. మళ్ళీ రెగ్యులర్ సెషను పెట్టుకుందాము. స్పీకరుగారు ప్రిసైడింగు ఆఫీసర్సు కాన్ఫరెన్సుకు వెళ్ళి రావడంతోనే పెట్టుకుందాము, మీరు ఎన్ని రోజులు పెట్టమంటే అన్ని రోజులు పెట్టుకుందాము. గౌరవసభ్యులు గోదావరి వాటరు గురించి చెప్పారు నేను అస్యూరెన్సు ఇస్తున్నాను. మన స్టేటుకు నష్టం జరిగే పని నేను చేయను. నేను ఏమైనా చేయదలచుకుంటే మీ అప్రూవల్ పొంది, మీతో మాట్లాడి అన్ని సందర్భాలలో చేయడానికి అభ్యంతరం లేదని మనవిచేస్తున్నాను. ఇక అత్యవసర పరిస్థితి ఎందుకు పెట్టవలసి వచ్చిందో నేను కాన్‌స్టిట్యూషన్ అమెండుమెంటు మూవ్ చేసేటప్పుడు చెబుతాను. దానికి కారకులెవరో కూడా చెబుతాను. ఇప్పుడు ఈ రిజల్యూషను విషయంలో తమరు అనుమానం అక్కరలేదు. మీ రైట్సును తీసివేయాలని కాని ఖచ్చితంగా బైపాస్ చేయాలనే ఆలోచన కాని లేదని మనవిచేస్తున్నాను మీరు ఎప్పుడు సెషను పెట్టమంటే అప్పుడు సెషను పెట్టుకొని అన్ని విషయాలు చర్చించి చేద్దాము ఇటువంటి పరిస్థితులు మన రాష్ట్రంలో లేవని మీకు అస్యూరెన్సు ఇస్తున్నాను. ఎమర్జన్సీని పెట్టుకొని అధికారాలను దుర్వినియోగం చేయాలని ఏమాత్రమూ లేదు. అన్ని రాష్ట్రాలలో కన్నా

తక్కువలో తక్కువ అదుపులో తీసుకొన్న రాష్ట్రం ఇది ఒక్కటే. ఎక్కడైనా దుర్వినియోగం అయితే తరువాత నిముషములో రెక్టిఫై చేసుకుంటాను. నాకు ఎవరి మీదనైనా కోపం ఉంటే దీనిని వినియోగించుకుంటానని అనుమానం ఎవరికి ఉండనక్కరలేదని మనవిచేస్తున్నాను. ఎక్కడైనా పొరపాటు జరిగితే చెప్పండి ఇక్కడ ఒక సభ్యుడిని పార్టీ దృష్టితో అరెస్టు చేసాము. వేరే దృష్టితో చేయలేదు. మీరు ఇక్కడ మాట్లాడితే అరెస్టు చేస్తామని భయపడనక్కరలేదు. అట్లాగ చేయాలనుకుంటే ఇదివరకే చేసేవాళ్ళము. ఆ పొరపాటు జరుగకుండా ఉండాలనే చేస్తున్నాను ప్రతిపక్ష సభ్యులమీద దీనిని వేయకూడదని నా కోరిక, దీనిని మన రాష్ట్రంలో సద్వినియోగం చేస్తున్నాము అని మనవిచేస్తున్నాను

శ్రీమతి జె. ఈశ్వరీబాయి .—ముఖ్యమంత్రిగారు చెప్పారు. What we are asking is, why this emergency is here వారు చెప్పినవన్నీ బాగానే ఉన్నాయి ఎమర్జన్సీ ఎందుకు ఉండాలో చెప్పండి.

శ్రీ జె. వెంగళరావు ·—నేను కాన్‌స్టిట్యూషన్ అమెండుమెంటు మూవ్ చేసినప్పుడు చెబుతానని చెప్పాను.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—ఇప్పుడు బయటికిపోతే ఏమి జరుగుతుందనే భయం లేదు. We are politicians. We are ready for everything. You may even arrest us. We are not bothered.

శ్రీ జె వెంగళరావు —మిమ్ములను ఎందుకు అరెస్టు చేస్తాను. మిమ్ములను అరెస్టు చేసి గవర్నమెంటు డబ్బులు ఎందుకు ఖర్చు పెడతాను.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) —ఎమర్జన్సీ గురించి చర్చించే అవకాశం మనకు చాలా ఉంది. దానిమీద మన ఒపీనియన్ చెప్పవచ్చు. This House being in the nature of an emergent session అంటే షార్టు నోటీసు ఇచ్చి ఎమర్జెంటుగా చేయవలసి వచ్చింది కాబట్టి చేసాము అంటున్నారు. అసలు ఎమర్జన్సీ మీద డిస్కషన్ తరువాత ఉంది కదా. అప్పుడు ప్రతివారు చెప్పవచ్చు

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—ఈ ఎమర్జంటు సెషనులో ఈ క్వశ్చన్ అవరు, కాల్ అటెన్షన్సు తీసివేయడం సమంజసంగానే ఉంది. కాని ఇదే ప్రెడిషను మాత్రం వచ్చే సెషనులో కంటిన్యూ చేయకూడదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker —That need not be repeated. The assurance is given by the Chief Minister.

Sri Kudipudi Prabhakara Rao :—That has to be confirmed.

Mr. Speaker :—It has been confirmed by the Chief Minister.

Sri Kudipudi Prabhakara Rao :—To ventilate the grievances of the public............

శ్రీ జె. వెంగళరావు — ఆ అవసరం లేదు ఇప్పుడు సెషను 3 రోజులు మాత్రమే. ఇప్పుడు క్వశ్చన్సు ప్రింటు చేయడానికి, తేవడానికి టైము లేకపోవడం చేత ఇలాగ చేసాము

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— ఈ ఎమర్జన్సీవల్ల ఏ కామన్ మానుకు అయినా లాభం కలిగిందా అనే లెక్కలు వచ్చే సెషను నాటికి చెప్పవలసినటువంటి బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

Mr. Speaker :—You will have an opportunity in the next session

Sri Kudipudi Prabhakara Rao .—That is true, Sir. As representatives of the public we have to bring it to your notice. ఆ స్టాటిస్టిక్సు పెట్టవలసిన అగత్యం ఉంది.

శ్రీ జె వెంగళరావు :— అది నా డ్యూటీ. ఆ స్టాటిస్టిక్సు చెప్పవలసిన బాధ్యత మామీద ఉంది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు — ఇందాక ఈశ్వరీబాయిగారు మాట్లాడుతూ మేము ఏమి మాట్లాడినా ప్రెస్ సెన్సార్ ఉందా అన్నారు అసెంబ్లీ ప్రొసీడింగ్సుకు కూడా సెన్సార్ ఉంటుందా ? లేకపోతే యాజ్ యిట్ ఈజ్ పబ్లిక్‌కు తెలియడానికి అవకాశం ఉంటుందా ?

శ్రీ జె. వెంగళరావు :— అన్నింటికీ ఉంటుంది పార్లమెంటులో ఏ విధంగా ప్రొసీడ్ అయ్యారో అలాగే ఇక్కడ కూడా ఉంటుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి — ఇక్కడ మీరే కూర్చొని డెసిషను తీసుకోవచ్చు. ఇక్కడ అసెంబ్లీ ఎందుకు ? మేము ప్రజా ప్రతినిధులము మేము ఏమి మాట్లాడామో ప్రజలకు తెలియాలి As a protest I want to walk out. But I want to say a few more things. బియ్యం చౌక అయినాయని, అగ్గువలో ఇస్తున్నామని అంటున్నారు కాని ఏమీ కాలేదు పేపర్లలో మాత్రమే ఉంది. దీనికి ప్రొటెస్టు చేస్తూ నేను వాక్ అవుట్ చేస్తున్నాను

10-10 a.m. ( At this stage, Smt. J. Eswari Bai staged a walk out ).

శ్రీ పి జనార్ధనరెడ్డి .— అధ్యక్షా, వెనక నెహ్రూగారు ఆవడి సెషన్‌లో సోషలిజమ్ తెస్తామని చెప్పినపుడు- దానిని మేము సపోర్టు చేశాము అప్పటి నుండి మేము సోషలిస్టు విధానాలను సపోర్టు చేస్తూ వస్తున్నాము అయితే ఇపుడు యీ ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా-మేము అసెంబ్లీలో కూర్చోదలచుకోలేదు. We are serious in saying that 20 point formula should be implemented in toto. అధ్యక్షా. ప్రెస్ సెన్సార్‌షిప్ ఇక్కడ అసెంబ్లీలో ఎందుకు పెట్టాలి ? మీరు యీ అసెంబ్లీకి అధ్యక్షులు. You have to decide that matter.

శ్రీ జె. వెంగళరావు — అసెంబ్లీలో పెట్టలేదు. బయట పెట్టాము.

Sri A. Sreeramulu :—I appreciate the Chief Minister's attitude in undertaking our point of view. This is how the democracy should function The opposition's view point has got to be appreciated by the ruling party and we should also appreciate the difficulties of the ruling party. I am now convinced with the object of this Resolution.

In regard to censorship, there are certain rules issued by the Government of India. Over and above these rules, I understand some guide-lines have been given by the State Government that nothing said by the Members of the opposition should be printed except the name. This is going too far, Suppose. I make a constructive suggestion, that will not go into the press When I make such an useful and constructive suggestion and if that suggession is also to be blacked-out from the news paper, what exactly is the use or object of this censorship?

Sri J Vengal Rao —We are strictly following the Central Government rules మన గవర్నమెంట్ ఏమీ గైడ్‌లైన్స్ ఇవ్వలేదు సెంటర్ అక్కడ ఏమి చేశారో, అది మనం ఫాలో అవుతున్నాము పార్లమెంట్‌లో వారు ఏ ప్రొసీజర్ చేశారో, అదే మేము ఎడాప్టు చేస్తున్నాము. అంతకంటె ఎక్కువ మేము ఏమీ చేయటం లేదు.

Sri A. Sreeramulu :—I may inform the Chief Minister that the States are autonomous. This is a Federal Republic and in Federal Constitution Government of India cannot dictate terms to State Government. You must see your status, authority. and position. There is no point of your becoming some thing like a servant to the Prime Minister

శ్రీ జె వెంగళరావు :—ఈ మాట మీరు చెప్పినట్లు మొదట్లో తమిళనాడు గవర్నమెంట్ గుజరాత్ గవర్నమెంట్ చెప్పి, తర్వాత దారిలోకి వచ్చారు

ఎమర్జెన్సీలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పవర్స్ ఉన్నాయి. అవి మనం ఇంప్లిమెంట్ చేసితీరాలి.

Sri A. Sreeramulu :-The object of censorship must be achieved. Suppose there is constructive opinion or suggestion from the members of the opposition, it should be published. It may be in regard to the steps that had to be taken in the emergency period. In furtherance of the emergency, some suggestions might be given If you want to black-out all these things, it is not fair. If that is the case, it is an absurd censorship and it must be brought to the notice of the Government of India.

శ్రీ జె. వెంగళరావు :—ఇక్కడ చెప్పే విషయాలన్నీ ఇక్కడ రికార్డులో బాగానే వస్తాయి. ఇక్కడ ఏమీ తీసివేయటంలేదు.

శ్రీ వి శ్రీకృష్ణ :—అధ్యక్షా, ఈ సమస్యమీద కేంద్ర ప్రభుత్వం ఒక పొరపాటు చేస్తే మనం సలహా ఇవ్వాలి. ఇన్ ది ఇంటెరెస్టు ఆఫ్ ది నేషన్ ఇపుడు ఎమర్జెన్సీని సబ్‌స్టాన్షియేట్ చేస్తూ పవర్‌ఫుల్‌గా మన నేషనల్ ఇంటరెస్టులో-ఇవాళ

మన ఇంటరెస్ట్సు సేఫ్‌గార్డు కావటానికి అవసరమైనటువంటి అనేక సూచనలు, అనేక ఆర్గ్యుమెంట్స్ ఈ హవుస్‌లో చెబిగే అవి మన కంట్రీలో డెమాక్రటిక్ ఫోర్సెస్‌ను, డెమాక్రసీని స్ట్రెంగ్‌దెన్ చేస్తాయా, లేక వీకెన్ చేస్తాయా అన్నదికూడ ఆలోచించకుండా అపోజిషన్ ఏమి చెప్పినా ప్రెస్‌లో పడకూడదు అనే స్టాండ్ కొంచెం మార్చుకోకపోతే ప్రయోజనం ఉండదు మేము ఏదైనా నేషనల్ ఎమర్జెన్సీమీద మాట్లాడితే-ఇక్కడ రికార్డులో ఉంటే-ఇవి ఆరునెలల తర్వాత అచ్చుఅయితే, అప్పుడు మేము చదువుతాము కాని పబ్లిక్‌కు మేము ఏమి మాట్లాడామో తెలియదు దీనిమీద మా యాటిట్యూడ్ ఏమిటో పబ్లిక్‌కు తెలియనటువంటి దుస్థితి దేశానికి ఎందుకు పట్టాలి? ఎమర్జెన్సీలో ఉన్నటువంటి దానికి భిన్నంగా నేషనల్ ఇంటరెస్టుకు నష్టం కలిగేవిధంగా ఉండే భాగాలను ప్రభుత్వం సెన్సార్‌చేసి తీసివేయవచ్చును అది కొంచెం ఆలోచించాలి.

శ్రీ జె వెంగళరావు —ఇపుడు రాజ్యసభలో, లోక్‌సభలో గౌరవ సభ్యులు మాట్లాడారు ఫలానావారు అనుకూలంగా మాట్లాడారు, ఫలానావారు వ్యతిరేకంగా మాట్లాడారు. అని వారు సర్టెన్ గైడ్‌లైన్స్ కొన్ని వారు డైరక్టుగా ప్రెస్‌కు ఇస్యూ చేశారు మేము దానిని ఫాలో చేస్తున్నాము. స్టేటుగవర్నమెంట్ ఇపుడు కొత్తగా ఏమీ పెట్టలేదు. మీరు చెప్పిన సూచనలు—మనవాళ్లు మంచిమాటలు చెప్పారు అవి వాటికి కన్‌వీన్ చేస్తాను.

Mr. Speaker:—The question is

"This House resolves that the current session of Legislative Assembly being in the nature of an emergent session to transact certain urgent and important Government Business, only Government Business be transacted during the session and no other business whatsoever including questions, calling attention and any other business to be initiated by a private member be brought before or transacted in the House during the session and all relevent rules on the subject in the Rules of Procedure and Conduct of Business in Legislative Assembly do hereby stand suspended to that extent."

The Motion was adopted.

## PRESENTATION OF THE FIRST BATCH OF SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 1975-76.

Sri P. Ranga Reddy (Minister for Finance).—Sir, I beg to present the statement showing the first batch of Supplementary Estimates of Expenditure for 1975-76.

Mr. Speaker.—The first batch of Supplementary estimates of expenditure for 1975-76 are presented.

Under Rule 170 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I am to announce that the cut motions in respect of the first batch of Supplementary estimates of expenditure for 1975-76 will be received up till 5-00 p. m today i. e 28th July, 1975.

## PAPERS LAID ON THE TABLE

Sri P. Ranga Reddy —Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh General Sales Tax (Amendment) Ordinance, 1975 (A. P. Ordinance No. 2 of 1975) as required under Article 213 (2) (a) of the Constitution of India.

Mr. Speaker :—Paper laid on the Table.

Sri Ch Subbarayudu (Minister for Municipal Administration):- Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Municipalities (Amendment Ordinance, 1975 (A P. Ordinance No.1 of 1975) as required under Article 213 (2) (a) of the Constitution of India.

Mr. Speaker.—Paper laid on the Table.

## PAPER LAID ON THE TABLE OF THE HOUSE IN PURSUANCE OF RULE 359 OF THE RULE OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Sri G. Ramachandra Naidu (Secretary, Legislature) —Sir, I beg to lay under Rule 359 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, a copy of letter No Rs. 1/37/75-B, dated 24th July, 1975 from the Secretary-General-Rajya Sabha to gether with a copy in each of the following:—

1. The Constitution (Thirty-ninth Amendment) Bill, 1975 as introduced in Lok Sabha.

2. The Constitution (Thirty-ninth Amendment) Bill, 1975 as passed by the Houses of Parliament

Mr. Speaker: -Paper laid on the Table.

## GOVERNMENT BILL

### THE ANDHRA PRADESH SALES TAX (AMENDMENT) BILL, 1975

Sri P. Ranga Reddy —Sir, I beg to move.

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1975."

Mr. Speaker. -Motion moved. (Pause)

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1975."

The motion was adopted and the Bill was introduced.

### THE ANDHRA PRADESH MUNICIPALITIES (FOURTH AMENDMENT) BILL, 1975

Sri Ch. Subbarayudu:—Sir, I beg to move

"That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1975"

Mr. Speaker —Motion moved. (Pause)

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1975."

The motion was adopted and the Bill was introduced.

## GOVERNMENT RESOLUTION

re: Ratification of Amendment to the Constitution of India Proposed to be made by the Constitution (Thirty ninth Amendment) Bill, 1975.

Sri J Vengala Rao :— I beg to move :

"That this House ratifies the amendments to the Constitution of India falling within the purview of the proviso to clause (2) of article 368 thereof, proposed to be made by the Constitution (Thirtyninth Amendment) Bill, 1975, as passed by the two Houses of Parliament, and the short title of which has been changed into "The Constitution (Thirty-eighth Amendment) Act, 1975"

10-40 a. m. Mr. Speaker :—Motion moved.

శ్రీ జె. వెంగళరావు :— అధ్యక్షా, ఇప్పుడే గౌరవ సభ్యులు చాలామంది చెప్పారు, ఈ కాన్‌స్టిట్యూషనల్ ఎమెండుమెంట్, ఎమర్జెన్సీ ఈ విషయంలో కొంత మంది అనుమానాలు వ్యక్తం చేశారు, రాష్ట్రపతి ఎమర్జన్సి డిక్లేర్ చేయకముందు జరిగిన సంఘటనలన్నీ మనం ఒకసారి దృష్టిలో పెట్టుకోవాలి. గౌరవసభ్యులంతా పత్రికలు చదువుతున్నారు. బాగా క్షుణ్ణంగా తెలిసినటువంటి వారు. ఎక్కువ చెప్పనక్కరలేదు. ఇప్పుడు కొన్ని మాటలు చెప్పి డిస్కషన్ తరువాత జవాబు చెప్పవలసిన అవసరం యున్నది ఇప్పుడు గౌరవ సభ్యులు మాట్లాడినట్లు డిక్టేటర్‌షిప్ కోసం గాని, అపోజిషన్ పార్టీస్‌ను అణగద్రొక్కివేయడానికి యివన్నీ చేస్తున్నారు అని కొంతమంది వాదనలు చేస్తున్న వారికి జవాబు చెప్పవలసిన అవసరం యున్నది. దీనికంతటికి కారణం ఈనాడు మన దేశంలో ప్రతి పక్షాలవారు అని నేను ధైర్యంగా చెపుతున్నాను. వారే ఈ పరిస్థితులు సృష్టించారు వారు ఈ దేశంలో ఎన్నికలలో ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని నడవనీయకుండా, గత రెండు సంవత్సరాలలో అనేక సంఘటనలు, అనేక కార్యక్రమాలు వారు చేసిన దానికి ఈ పరిస్థితి ఈ రకంగా వచ్చినది చాలా మంది ప్రజాస్వామ్యం అంతా నాశనం అయిపోయింది డిక్టేటర్ షిప్ వచ్చినది. ఎవరిని నోరు ఎత్తనీయడం లేదు. అది చేస్తున్నారు, యిది చేస్తున్నారు అని అంటున్నారు. నిజంగా దీనివల్ల చట్టబద్ధంగా వ్యవహరించే వారికి ఎవరికి మన రాష్ట్రంలో గాని దేశంలో గాని ఏ రకమైన యిబ్బంది జరగలేదు. జరగదు అని మనవి చేస్తున్నాను. వ్యక్తి స్వాతంత్ర్యం పేరుతో హద్దు మీరి ప్రవర్తించి, దేశంలో అరాజకం సృష్టించి, ప్రభుత్వాన్ని పడగొట్టాలని యితర కార్యక్రమాలు చేయాలని అనుకొన్న వారికి కొంత యిబ్బంది కలుగుతుంది. అట్లాంటి వారిని ఆదుపులో పెట్టడానికే యిది జరిగింది. దేశం యొక్క భవిష్యత్ కోసం, మన దేశంలో ప్రజాస్వామికం నాలుగు కాలాల పాటు ఉండడానికి అన్ని రంగాలలో క్రమ శిక్షణ ఏర్పరచడానికి యిదే మంచి అవకాశం. దీనిని సద్వినియోగం చేసుకోవాలి.

దాని కోసమే యిది పెట్టబడిందని మనవి చేస్తున్నాను. కొంత మందికి యిబ్బంది కలుగవచ్చు మనపుంధక్షం దేశ స్వాతంత్ర్యం కోసం, వాక్ స్వాతంత్ర్యం కోసం పాటుబడ్డవాళ్లం 27 సంవత్సరాలు స్వేచ్ఛగా అనుభవించిన తరువాత హద్దులో పెట్టడానికి ప్రయత్నంచేస్తే కొంత యిబ్బంది కలుగవచ్చు స్వేచ్ఛ కుంటు పడి పోయిందనే భావం కలుగవచ్చు పత్రికల వారికి గాని మరికొంత మందికి గాని ఆ స్వేచ్ఛ హద్దు దాటిపోయినప్పుడు హద్దులు పెట్టక పోయినట్లయితే దేశానికి భవిష్యత్ లేదు. జాతికి భవిష్యత్ లేదు అనే ఉద్దేశ్యంతో ఈనాడు కాన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది దీనిలో ముఖ్యమైనది. కోర్ట్సుకు రెస్ట్రిక్షన్ పెట్టడం, చేసిన చర్యను వారు క్వశ్చన్ చేయడానికి వీలు లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ అమెండుమెంటు పెట్టబడింది. గౌరవ సభ్యులు మాట్లాడితే దానికి నేను అప్పుడు జవాబు చెపుతాను మంచి ఉద్దేశ్యంతో చేయబడినది డిక్టేటర్‌షిప్ తీసుకువచ్చి ఎవరినో అణగద్రొక్కాలనే దురుద్దేశ్యంతో చేయలేదు. ఎవరైనా అట్లా చెపితే వారు ప్రజలను తప్పు మార్గాన పట్టించడానికి చెపుతున్నారని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, ఎమర్జెన్సీ డిక్లరేషన్‌ను నేను పూర్తిగా బలపరుస్తూ కొన్ని విషయాలు చెపుతాను. ఇవ్వాళ భారతదేశంలో జరుగుతున్నటువంటి ఘటనలు సర్‌ఫేస్‌మీద మనకు కనబడే విషయాలు మాత్రమే కాకుండా కొంచెం లోతైనవి ఆ లోతుకు వెళ్ళి ప్రతి ఒక్కరు పరిశీలించాలి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 28 సంవత్సరాలలోను పరిస్థితులు క్రమక్రమంగా పరిణామం చెందుతూ యివ్వాళ రెండు రకాలైన శక్తుల మధ్య కన్‌ఫ్రొంటేషన్ ఆల్ యిండియా స్కేల్‌లో ప్రారంభం అయింది. సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా దేశంయొక్క స్వాతంత్ర్య ఆర్థికాభివృద్ధికోసం పేట్రియాటిక్‌గా పని చేసే ఫోర్సెసు ఒక వైపున, గ్రాడ్యుయలుగా సమీకృతం అవుతున్నాయి. రెండవ వైపున సామ్రాజ్య వాదానికి, దాని చెప్పు చేతలకు అనుకూలంగా నేడు వర్తిస్తున్నది. జాతీయ ప్రయోజనానికి విరుద్ధంగా ప్రవర్తించే శక్తులు ఒక వైపున కట్టకట్టుకొని సమీకృతం అవుతున్నాయి. క్లియరుకట్‌గా గీత మాత్రం రాలేదు కొంతమంది పేర్లు కూడ చెప్పుకోవచ్చు. పొరపాటున అటుపోయిన వారు కూడ అనుభవంమీద యిటు వైపున రాగలిగిన పార్టీలు గ్రూపులు ఉన్నాయి. ఇలాంటి కొన్ని తేడాలు ఉన్నప్పటికి దేశంలో మొత్తం మీద వాటి మధ్య కన్‌ఫ్రొంటేషన్ తయారు అవుతున్నది. అదే రకంగా మన దేశంలో ఉండే లౌకిక రాజ్యాంగాన్ని పార్లమెంటరి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనే శక్తుల మత ప్రాంతీయ దురహంకారాలను రెచ్చగొట్టి ఫాసిస్టు నియంతృత్వపు పోకడలను తీసుకు వచ్చి వాటికి కూడ కన్‌ఫ్రొంటేషన్ యిదే స్థాయిలో జరుగుతున్నది. దేశ ఆర్థిక కార్యక్రమాలు అభ్యుదయ కార్యక్రమాలను బలపరచే గుత్త సంస్థలను, సామ్రాజ్యవాదుల యొక్క ప్రయోజనాలను. దేశంలో భూస్వామ్య వర్గాల యొక్క ప్రయోజనాలను, వ్యతిరేకించి సామాన్య ప్రజలకు మేలు చేయాలనే వారు.

సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా మూడు వర్గాలకు మద్దతు యిచ్చేవారు తయారు అవుతున్నారు వాటి కన్‌ఫ్రాన్‌టేషన్ జరుగుతున్నది. గత చరిత్రలో ఒక సమస్య మీద వారు తీసుకొన్న వైఖరినిబట్టి స్పష్టంగా అర్థం అవుతున్నది ఇటీవల కొన్ని సంఘటనలు జరిగినాయి. 1971 లో జరిగినటువంటి ఎన్నికల అనంతరం—ఎన్నికలలోనే కన్‌ఫ్రాన్‌టేషన్ వచ్చినది. ఆ తరువాత బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు: రాజ్యాంగ చట్టం సవరణలు జరిగినాయి. సవరణలను వ్యతిరేకించిన వారు, ఒకరిద్దరు చిన్న పార్టీలు మినహా, ఈ రకమైన అభ్యుదయకరమైన చర్యలను వ్యతిరేకించిన వారంతా యిప్పుడు కట్టకట్టుకొని సమైక్యంగా దేశంలో ఉద్యమాన్ని నిర్వహించడానికి ప్రారంభించారు దానికి దీనికి సంబంధం ఎట్లా ఉన్నదో చెప్పడానికి చెపుతున్నాను జనసంఘ్ దానిని వ్యతిరేకించింది. స్వతంత్ర పార్టీ వ్యతిరేకించింది. సోషలిస్టు పార్టీ ఎసెన్‌షియల్‌గా వారితోనే వోట్ చేస్తూ వచ్చినది. ఇలాంటివన్నీ ఒక ప్రక్కన కట్టకట్టుకొని పని చేస్తూ ఉండి, వారు 1971 లో దెబ్బతిన్నా తిరిగి కోలుకొని యిటీవల గుజరాత్ ఉద్యమం సఫలీకృతం అయిన తరువాత, బీహారులో కొంత వాతావరణం సృష్టించారు ఆల్ యిండియా మూవ్‌మెంటు తీసుకొని రావాలని ప్రయత్నం చేస్తే బీహారులో తిరుగుదాడిగా వెనక్కు పోయిన తరువాత ఆల్ యిండియా మూవ్‌మెంటుకు స్థానం లేనప్పుడు గ్రూప్ టెరరిజమ్‌కు యిండివిడ్యుయల్ టెరరిజమ్ మొదలు పెట్టారు మిశ్రా హత్య సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌ను మర్డర్ చేయడానికి ప్రయత్నం. శాసనసభ్యులను లబెట్టి దౌర్జన్యంతో రాజీనామా చేయించాలనే గుండాయిజమ్, యిలాంటివన్నీ ప్రత్యేకించి ఆ రకంగా కొన్ని శక్తులు బైటికి వచ్చిన విషయం మన అందరికి తెలుసు. ఉద్యమాన్ని ఒక కొలిక్కి తీసుకువచ్చి అలహాబాద్ హైకోర్టు తీర్పు వచ్చిన తరువా బాగా పుంజుకొని, సుప్రీంకోర్టు సింగిల్ జడ్జి తీర్పు కూడ వచ్చిన తరువాత జూన్ 29 న సత్యాగ్రహ కార్యక్రమం అని పేరు పెట్టి సత్యాగ్రహానికి పిలుపు యిచ్చారు సత్యాగ్రహం పేరు మాత్రం చాల బాగా ఉంటుంది. సత్యాగ్రహం కాక దీని వెనుక యింకా ఏమైనా ఉన్నదా అని ఆలోచిస్తే-ఢిల్లీలో 20వ తేదీన బహిరంగ సభలో సాధుమూర్తి, సర్వోదయ నాయకుడు అయిన జైప్రకాశ్ నారాయణ్ పబ్లిక్ ప్లాట్‌ఫారమ్ నుంచి సైన్యం ప్రభుత్వంయొక్క ఆర్డర్సును ధిక్కరించకుండా ఆమోదించి శిక్షణతో ఉంటే ఖబడ్దార్, మీ ఒళ్ళు వలిచేస్తాను అనే ప్రకటన చేసి సైన్యాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేశారు ఆల్ ఇండియా రేడియోను, టెలివిజన్‌ను పని చేయించకుండా చూడాలి. అవసరం అయితే దానిని ధ్వంసం చేయాలి అనే పిలుపు కూడ అక్కడ నుంచి జరిగింది ఆ తరువాత ఢిల్లీలో కొన్ని రహస్య సమావేశాలు జరిగినాయి. అందరికి తెలుసు ముఖ్యంగా మా పార్టీకి తెలుసు. పార్లమెంటులో దీనికి సంబంధించిన సమాచారం పెట్టిన వాటిలో, దానిలో పాల్గొన్న వ్యక్తులు ఏ ఏ పద్ధతులలో వ్యవహరించారో మనకు తెలుసు. నానా దేశముఖ్ ఆర్. ఎస్. ఎస్ నాయకుడిని కమాండరుగా నిర్ణయించి 29వ తేదీన ఢిల్లీలో ఢిల్లీ పరిసర రాష్ట్రాల నుంచి అయిదువేలమంది ట్రైనింగ్ సైన్యాన్ని దింపి మొత్తం ఢిల్లీలో భారత్ బంద్

చేయించి యిండివిడ్యుయల్ మర్డర్సుకు లిస్టు తయారు చేశారు అక్కడ నుంచి పారలైజు చేసి అరాజకాన్ని సృష్టించి, ఆ పరిస్థితికి తీసుకు రావాలని చెప్పే ప్లాన్ ఒకచోట కూర్చుని చేసినది అందరికీ స్పష్టంగా తెలిసినదే 10-50 a m. ఇప్పుడు పట్టుకున్న ఆర్ యస్ యస్. డంప్ వున్నది. రహస్య భూగర్భంలో వున్నది. అమెరికన్ స్టాంప్డ్ బులెట్, దిగుమతి చేసుకున్న ఎక్స్—రే ఎక్విప్మెంట్; ట్రాన్సిస్టర్స్, ఆయుధాలు పిస్టల్స్, మిలిటరి బూట్స్, కాకి డ్రెస్. ఇంక, దీనిలో పట్టుకున్న డాక్యుమెంట్సు యికముందు బయటకు వస్తాయి ఇదంతా కూడా యీ ప్లాన్‌లో ఒక భాగమని స్పష్టంగా గమనించాలి ఇదే టైములో ఢిల్లీలో వున్న విదేశీ రాయబార కార్యాలయాలు, ముఖ్యంగా సామ్రాజ్యవాద దేశాలకు సంబంధించిన కార్యాలయాలు చాలా యాక్టివ్‌గా, ఎలర్ట్‌గా పనిచేశాయి ఎవరిని, ఏ పొలిటికల్ లీడర్సును ఎప్పుడెప్పుడు కలుసుకున్నారో మొత్తం సమాచార మంతా వుంది. అంతా పారలైజ్ చేసి, ఢిల్లీలో అరాచకం జరిగి, కాల్పులదాకా వచ్చి దేశంలో అనిశ్చిత పరిస్థితులు వచ్చాయి అన్నప్పుడు కాంగ్రెసులో నుంచి కొంతమంది ఓపెన్‌గా బయటకు వచ్చి, ఇందిరా గాంధి నాయకత్వంలో యీ అరాచకత్వం వస్తున్నది కాబట్టి ఆమె రాజీనామా చేయాలి అని. ఆ స్థానంలో ఎవరిని పెట్టాలో అభ్యర్థిని కూడా నిర్ణయం చేసుకున్నారు ఇదీ ప్లాన్. ఈ ప్లాన్ ఎందుకు వచ్చింది, ఇవన్నీ ఎందుకు జరిగాయి అని మనం పరిశీలించినప్పుడు ఇవన్నీ మనం దృష్టిలోకి తీసుకుని ఆలోచించాలి, ఢిల్లీలో బహిరంగ వేదిక నుంచి జయప్రకాశ్ నారాయణ చెప్పింది ఏమిటి? సుప్రీం కోర్టు చీఫ్‌జస్టిస్ ప్రైంమినిస్టర్ అపీలు వినడానికి వీల్లేదు అని డిమాండు చేస్తూకూడా ప్రకటన చేశాడు. ఆర్మీని రివోల్టు కమ్మని, రేడియో స్టేషన్స్, టెలివిజన్ స్టేషన్స్ ధ్వంసం చేయమని, దేశంలో మాట వినకుండా అరాచకం సృష్టించమని, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌ను తన విధులను నిర్వహించవద్దని ఇటువంటి ప్రకటన చేస్తూవుంటే, వారు చేస్తున్న ప్రకటనలు వింటూ, చూస్తూ వూరుకుంటే ఏ ప్రభుత్వం అయినా, ఎవరైనా వారు అమాయకులని, రాజకీయ పరిజ్ఞానం లేని వారవుతారని గమనించాలి. ఏ లక్ష్యంతో ఏ ఆశయంతో యిటువంటి ప్రకటనలు చేశారు? ఈ మధ్య జరిగిన సంఘటనలు చూస్తే తెలుస్తుంది ఆలిండియా రేడియో, టెలివిజన్ స్టేషన్‌లో ఫైర్ యాక్సిడెంట్ జరగడం, ఆనందమార్గం పోయి ఎల్ ఐ. సి. భవనం—మనకు పబ్లిక్ సెక్టర్‌తో ప్రతిష్ట తెచ్చిన-భవనాన్ని మద్రాసులో తగలబెట్టడం, ఇలాంటి ఘటనలు చూస్తే వీరి యాక్టివిటీస్ అర్థమవుతాయి. ఇవన్నీ మనం దృష్టిలోకి తీసుకుని ఆలోచించినప్పుడు ఇవి ఎప్పుడు జరిగాయి? అనేది కూడా ఆలోచించాలి. ఒక వైపున సామ్రాజ్య వాదులు అంతా కూడా విపరీతమైన ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో పడినప్పుడు— వియత్నాంలో చావు దెబ్బతిని మూటాముల్లె కట్టుకుని, సర్దుకుని వచ్చినప్పుడు, అరబ్ వరల్డ్‌లో కొన్ని పరాజయాలు పొందిన తరువాత, పశ్చిమ యూరప్‌లో—ఇటలీలో కమ్యూనిస్టు పార్టీ విజయాలు పొందడం, పోర్చుగల్ ఘటనలు రావడం, 30 ఏళ్ల రాజ్యం ఏలిన ఫాసిస్టు నియంత సాలజార్‌కు ఉద్వాసన జరగడం యీ పరిణామాలన్నీ యూరప్‌లో వచ్చి, యూరప్‌లో శాంతిలేక, సమిష్టి భద్రత కొరకు యూరప్ దేశాల

సమావేశం జరుగుతున్నప్పుడు, అమెరికన్ సామ్రాజ్యవాదులు అక్కడ నుంచి వారి దురాక్రమణ చర్యలు సౌత్ ఏషియన్ రిజియన్‌లోకి మారాయి. డిగోగార్షియా మనకు తెలుసు. మనకు వెయ్యి మైళ్ల దూరంలో ఉన్నది. బి–52 విమానాలు వచ్చి లాండ్ చేయగలిగిన దూరంలో వున్న డిగోగార్షియాలో ఒక అటం–మిలిటరీ కేంద్రాన్ని నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. పాకిస్తాన్ ఆర్మ్స్ సప్లయ్ ఎంటార్గొను ఎత్తివేశారు. తరువాత, గల్ఫ్ కంట్రీస్‌కు పెద్దయెత్తున ఆర్మ్స్ సప్లయ్ చేస్తున్నారు. వారి నౌకా దళం అరేబియా సముద్రంలో విన్యాసాలు చేస్తున్నది. ఇవన్నీ జరుపుతూ, అమెరికన్ సామ్రాజ్యవాదులు–ఓపెన్‌గా కీసింజర్, నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో అనిశ్చిత పరిస్థితిని కల్పించమని, ఆ పరిస్థితులు కల్పిస్తే మేము వెనక వున్నాం అని ప్రకటిస్తూ వుండగా, మన దేశంలో యిలాంటి ఘటనలు జరుగుతూవున్నాయంటే దేనిని దృష్టిలో పెట్టుకుని యిక్కడ యీ విధంగా చేస్తున్నారో మనం ఊహించవచ్చు. అలాగే ప్రపంచంలో అనేక దేశాలలో ఘటనలు చూసినప్పుడు మనకు యీ విషయం చాలా స్పష్టంగా తెలుస్తుంది. ఎలెండీని ఎవరు హత్య చేశారు? ఏలెండీని హత్యచేసి, అక్కడ పాప్యులర్లీ ఏలెక్టెడ్ గవర్నమెంటును ఎవరు పడగొట్టారు? ఎవరి ద్వారా అది జరిగింది? అదే రకంగా–ఇటీవల వస్తున్న వార్తన బట్టి–సి ఐ ఎ లో పది పన్నెండేళ్లు పని చేసి, బయటకు వచ్చినవారు యిచ్చిన సాక్ష్యంలో చెప్పిన విషయాలను చూస్తే–సుకర్ణోను, కాస్ట్రోను ఎవరెవరిని హత్య చేయడానికి ఎట్లా ప్రయత్నం చేశారో, కాస్ట్రో హత్య కొరకు చివరకు కెన్నెడీ ఎట్లా ఆమోదించి సంతకం పెట్టారో ఇవన్నీ బయటకు వస్తున్నాయి. అలాగే, వియత్నాం ఘటనలు. లావోస్‌లో చేసినది, కాంబోడియాలో చేసినది ఇవన్నీ జరిగిన తరువాత ఇవాళ సౌత్ వియత్నాంలో వారు మిలిటరీ శక్తిని పెంపొందించడానికి ప్రయత్నిస్తున్నారు. ఆసియాలో మన చుట్టు ప్రక్కల దేశాలలో యీ విధంగా జరుగుతూవుంటే, వీటన్నింటికి మన దేశంలో ఘటనలకు ఏ విధంగా సంబంధం వుందో ఆలోచించవలసి వున్నదని చెబుతున్నాను. ఇది ఒక కౌంటర్ రివల్యూషనరీ ఎటెంప్టు Counter revolutionary attempt by imperialist elements and the counter reactionary elements inside.... ... ఈ శక్తులు పెరగడానికి ఇంతకాలమూ ఇంత అవకాశం యిచ్చి, ఇప్పటికయినా, చాలా ఆలస్యంగానయినా, ప్రమాదం ముంచుకు వచ్చిన తరువాతయినా యీ చర్య తీసుకున్నందుకు చాలా సంతోషం. ఎమర్జెన్సీని డిక్లేర్ చేసిన తరువాత, బలపరచిన దేశాలేవో గమనించండి వ్యతిరేకించిన దేశాలేవో చూడండి; మన మిత్రదేశంగా అన్ని ఆపద సమయాలలోను ఆదుకున్న దేశం బలపరచింది. బంగ్లాదేశ్‌లో సమస్యవచ్చి, పాకిస్తాన్‌తో యుద్ధం వచ్చినప్పుడు మొట్టమొదట తన సుహృద్భావాన్ని, సహకారాన్ని ప్రకటించిన జి. డి. ఆర్. బలపరచింది. నిన్నగాక మొన్న సామ్రాజ్యవాదులపై విజయం పొందిన, పార్లమెంటులో స్పీకర్‌గానున్న సుహృద్భావ డెలిగేషన్‌తో వచ్చారు. వియత్నాం విప్లవ ప్రభుత్వం యీ ఎమర్జెన్సీ బలపరచింది, ఆల్‌ఫతా పాలస్తీనా లిబరేషన్ ఫ్రంట్ నాయకుడు, మొట్టమొదటిసారి చరిత్రలో పూర్తిగా రికగ్నయిజ్ కాని దేశం, ఒక పర్మనెంట్ అబ్జర్వర్ అర్హతపొంది కీర్తి

పొందిన అల్ ఫతా బలపరచాడు, అర్జీరియా, కోరియా బలపరచాయి. టాంజనియా బలపరచింది యుగోస్లియా బలపరచింది దీనిని వ్యతిరేకిస్తున్నది పశ్చిమదేశాల సామ్రాజ్యవాదులు వారి కుట్ర ఫస్ట్రేమైనది, ఇరుకులోపడ్డారు అక్కడనుతో రోజూ బి.బి.సి గాని, వాయిస్ ఆఫ్ అమెరికావి, దేవిలో విన్నా వచ్చి అపద్ధాలు చెప్పలేనన్ని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు మొట్టమొదట, ఒరెస్టు చేయడం మొదలు పెట్టిన తరువాత జగ్జీవన్‌రామ్‌ను, బ్రహ్మానందరెడ్డి గారిని హౌస్ అరెస్టు చేశారని రేడియోలో ప్రకటించాను దీనినిబట్టి ఎంత కుట్రతో ఎంత విషంతో యీ సామ్రాజ్యవాదులు ప్రచారం చేస్తున్నారో ఎట్లా కుట్రలు పన్నుతున్నారో పూర్తిగా అర్థం చేసుకోవాలి దీనికి యీ బాక్‌గ్రౌండ్ అంతా దృష్టిలో పెట్టుకుని ఆలోచించాలని మనవిజేస్తున్నాను

ఇంక, ఆర్ యస్. యస్‌ను ఇవాళ నిషేధించారు 28 సంవత్సరాలుగా ఆయుర్దాయంపోసి, పెంచి, దానికొన విషవృక్షంగా దేశమంతా విస్తరిల్లడానికి కాంగ్రెసులో వుండిన భిన్నాభిప్రాయాలు, తగాదాలు తోడ్పడ్డాయి మహాత్మా గాంధీని చంపిన తరువాత, 1948 జనవరిలో దీనిని బాన్ చేశారు. అక్టోబర్‌లో పటేల్‌గారు గోల్వాల్కర్‌ను పిలిచిxxx, చర్చలు జరిపి, కామన్వెల్త్ ప్రైమినిస్టర్సు కాన్ఫరెన్సు లండన్‌లో జరుగుతూవుంటే, అప్పుడు నెహ్రూ అక్కడవుంటే, ఆర్ యస్ యస్‌పై బాన్ ఎత్తివెయ్యడానికి ఆయనను ఆమోదించమని ఒక లెటర్ వ్రాశారు. నెహ్రూ అక్కడ నుండి ఏమని చెప్పారంటే — The lifting of the ban would give an impression of encouraging certain fascist elements in India! అని రిప్లయ్ వ్రాశారు ఆ తరువాత ఇంకొక ఉత్తరం వ్రాస్తూ More and more I have come to the conclusion that Bapu's murder was not an isolated business but part of a much wider conspiracy organised chiefly by R S S. పండిట్ నెహ్రూ ఆ స్టాండ్ తీసుకుంటే, ఆనాడు నేటివ్ స్టేట్స్ ఇంటిగ్రేట్ చేసి, దేశంలో కలిపికూడా రాజభరణాలను, వారి ప్రత్యేక హక్కులను, వారికి వున్న లాండ్స్‌ను భవనాలను అన్నింటినీకూడా వారికి కట్టబెట్టి వారిని రాజ్ ప్రముఖులుగాను, మహారాజ్ ప్రముఖులుగాను చేసి వారిని కాపాడిన పటేల్ యీ గోల్వాల్కర్‌తో ఒక బోగస్ ఎగ్రిమెంటు చేసుకుని 'మేము కల్చరల్ యాక్టివిటీ తప్పితే గోడ్సేలాంటి యాక్టివిటీలోకి పోము' అని ఎగ్రిమెంటు తీసుకుని మళ్లీ 49 జూలైలో ఆర్.యస్ యస్.పై బాన్ ఎత్తివేయించాడు బాన్ ఎత్తివేసిన తరువాత —

Sri S Jaipal Reddy (Kalvakurthi).—Point of Order, Sir. He is passing uncalled for remarks on the revered memory of late Sardar Patel. I call upon the Speaker to have the remarks expunged from the records

Sri V. Srikrishna:—Not necessary, Sir. Your leader Jayaprakash Narayan himself condemned Mr. Patel and the other man, Shyamaprasad Mukerji at that time. Devastating criticism was made by your own ideological leader by Mr Jayaprakash Narayan.

x x x Expunged as ordered by the Chair

Sri S Jaipal Reddy :—He should mind his business and I appeal to the Speaker to consider this.

Sri V Srikrishna :-You mind your own business I am quoting an authority and statement. If there is anything wrong, let him quote other statement Don't become allergic and don't become annoyed by my criticism. I appreciate your annoyance I know your ideas and I appreciate your annoyance

Sri S. Jaipal Reddy :—You have no right to criticise.

Sri V. Srikrishna :—I have a right. There is nobody who is immune from any criticism.

Mr. Speaker —You have raised the point.

Sri S. Jaipal Reddy :—I sought your ruling,

Mr. Speaker — I cannot do it immediately. I must look into it. I have seen the point you have raised

Sri S. Jaipal Reddy :— Are you reserving the ruling ?

Mr Speaker :— I will go into the question I have also appealed him not to mention all those things. I have said it is unnecessary.

శ్రీ వి. శ్రీకృష్ణ :— అప్పటినుంచి దేశంలో జరిగిన కమ్యూనల్ రైట్స్, ఆ ఎంక్వయిరీ కమిటీస్, ఆ డిటెయిల్స్‌లోకి పోను, దేశంలో ఎన్ని కమ్యూనల్ రైట్స్, దేశమంతా ఏ విధంగా కమ్యూనల్ రైట్స్ రెచ్చగొట్టి ఎన్ని చిక్కులు తెచ్చిపెట్టారో మనకు తెలుసు. నెహ్రూ పోయిన తరువాత, '65లో పాకిస్తాన్‌కు మనకు యుద్ధం వచ్చినప్పుడు,—మరి, ఎట్లా చేశారో, ఏ అవగాహనతో చేశారోగాని, ఢిల్లీలో వుండే ట్రాఫిక్ డ్యూటీస్ అన్నీ ఆర్.యస్.యస్‌కు అప్పగించారు. అంటే వారు ఢిల్లీని అడ్మినిస్టర్ చేయడానికి అవకాశం ఇచ్చారు. చివరికి మెట్రోపాలిటన్ సిటీని పట్టుకున్నారు. తిరిగి తీసుకోడానికి పేగులు ఎండుకుపోయాయి ఇటువంటి పాత చరిత్రను దృష్టిలో పెట్టుకుంటే. ఇంతవరకు చేసిన తప్పును ఇప్పుడు దిద్దుకుని, 28 సంవత్సరాల తరువాత ఇప్పుడు దీనిని నిషేధించినందుకు చాలా సంతోషం తరువాత, జనసంఘ్ దీనికి పొలిటికల్ వింగ్‌గా వచ్చింది—రంగంలోకి. దీనిని గురించి చెప్పాలంటే—నేను చెప్పడం కంటే బాలరాజ్ మధోక్ చెప్పిన విషయాన్నే చదువుతాను. మధోక్—అద్వానీగారికి ఆయన పార్టీ నుంచి బయటకు వెళ్లినప్పుడు ఒక లెటర్ వ్రాశాడు. "My experience of working with your party has convinced me that no one who does not belong to the R.S.S and who is not a Brahmin can have any place in the Jan Sangh." అంటే ఆర్.యస్.యస్‌కు దీనికివున్న బ్రహ్మముడి ఏమిటో అర్థమయ్యేట్లుగా, ఆ పార్టీకి అధ్యక్షుడిగా వుండి, తరువాత ఆర్. ఎస్. ఎస్‌లో చర్చలు జరి

డిఫరెన్సెస్ వచ్చిన తరువాత బయటకువచ్చి చెప్పిన విషయాలు చూస్తే దీనిచరిత్ర అర్థం చేసుకోవడానికి వీలవుతుంది ఇవన్నీ అయిన తరువాత మళ్లీ '72లో సుభద్రాజోషి లోక్‌సభలో రిజల్యూషన్ పెట్టి, ఆ రిజల్యూషన్ లోక్‌సభచేత పాస్ చేయించడం జరిగింది. 'రికమెండింగ్ బాన్ ఆన్ ఆర్.ఎస్ ఎస్ అండ్ జమాతె ఇస్లామి' యీ రెంటినీ బాన్ చేయమని, ఆ రిజల్యూషన్ '72లో పాస్ అయితే. ఆ రిజల్యూషన్‌ను కూడా గవర్నమెంటు ఇంప్లిమెంట్ చెయ్యలేదు తరువాత, మిశ్రా మర్డర్ తరువాత, ఎ ఐ సి సి లో తీర్మానం పెడితే, సిద్ధార్థ శంకర్ రే దానిలో ఒకభాగంగా ఒక సవరణ పెట్టారు, దానిని అమలు జరపలేదు ఇప్పటికయినా చేసినందుకు నాకు అభ్యంతరం లేదు చాలా మంచిపని జరిగింది ఆలస్యమైనప్పటికీ చాలా మంచి పని జరిగిందని నేను చెప్పదలచుకున్నాను. ఇక ఆర్.ఎస్ ఎస్. ప్లెడ్జెస్ వున్నాయి ఇదంతా ఎందుకు చెప్పవలసివస్తున్నదంటే, ఇకముందు మనకు ఏ రకమైన అనుమానం లేకుండా దీన దయాళ్ ఉపాధ్యాయ గాంధి డెత్ యానివర్సరీ, జనవరి '61 న యీ విధంగా వ్రాశారు ''

''With all respect to Gandhiji, let us cease to call him Father of the Nation If there is any life which can be called national, it is Hindu life If there are people in the country outside the pale of Hinduism, it is their duty in the interest of nationalism to emulate and subscribe to the ways of Hindu life'' అంటే దేశంలో క్రిస్టియన్స్, పార్సిస్, ముస్లిమ్స్ వీరెవరూ ఉండకూడదు. ఇంక వీరి ప్లెడ్జు ఏమిటి? ''I shall be true in behaviour and conduct towards not only the Swayam Sevak Sangh but to all Hindus and will unhesitatingly serve them'' ఈ అభిప్రాయాలు వుండి, యీ ప్లెడ్జెస్ తీసుకునే పార్టీస్‌ను దేశంలో వుంచి యిది సెక్యులర్ డెమొక్రసీ అని చెబితే—వీటిపై బాన్ పెట్టవద్దు, వీటిని నిషేధించవద్దు అనేవారు దేశం యొక్క ప్రయోజనాలు కించిత్తుకూడా మనసులో లేని వారనేది గమనించాలి పైగా హిందూస్‌లో కూడా కన్వర్‌లాల్‌గుప్తా '67 డిశంబరు 6 వ తేదీన లోకసభలో లాంగ్వేజ్ బిల్లును ఎదురుగా, సభా సమావేశంలో తగలబెట్టాడు. అంటే, హిందితోబాటుగా ఇతర భాషలకు రాష్ట్రాలలోగాని, సెంటరులోగాని, ఇవ్వవలసిన ప్రాధాన్యత గురించి బిల్లు వస్తే ఏ భాష పనికిరాదని, రాష్ట్రాలలోని మాతృభాషలకు వ్యతిరేకంగా బిల్లును తగులబెట్టాడంటే ఎంత దురహంకారంతో ప్రవర్తించారో అర్థమవుతుంది ఇవన్నీ లోతుగా తీసుకుని ఆలోచించాలి, '54లో ఆనందమార్గ్ వచ్చింది. మిడ్ '66లో ఒక టాప్ ఫంక్షనరీ యు. ఎస్ ఎంబెసిలో, కమర్షియల్ సెక్షన్‌లో డిప్లొమాటిక్‌గా చేరారు మెల్లగా ఆనందమార్గ్‌లో ఇన్‌ఫిల్ట్రేట్ అయ్యారు. ఒక సి ఐ. ఎ ఏజెంటుగా, అప్పుడు ఉద్దేశం నక్సలైట్ యాక్టివిటీస్ చెక్‌మెజర్ చెయ్యడానికి, కాని ఇప్పుడు ఎందుకో నక్సలైట్స్ వారూ ఒకచోటే వున్నారు ఎందుకంటే—చైనా అమెరికాతో లావాదేవీలు పెట్టుకుంది కాబట్టి యాంటి సోవియట్ కాబట్టి! నక్సలైట్స్ యాంటి కమ్యూనిజమ్, యాంటి సోవియట్ కాబట్టి—యీ రెండు ఆనందమార్గకు కూడా వుంది కాబట్టి ఇప్పుడు కామన్‌ప్లాట్‌ఫారమ్‌పైకి వచ్చాయి, ఆ పేరుతో వచ్చే అవధూతలను కాంటాక్టు చేసి,

ఆఖరికి సర్కారు—టాప్‌మోస్ట్ లీడర్‌ను కలిసి అతని ద్వారా ఆనందమార్గకు వి. ఎస్ ఏస్ అనే ఆర్మీ వింగ్‌ను ఏర్పాటుచేయడానికి, హెర్మిస్టు అనే పొలిటికల్ వింగ్‌ను ఏర్పాటుచేయడానికి, ఆతను ఇనిషియేట్ చేసి ఉన్నారు ఆ తరువాత విచ్చలవిడిగా దేశంలో ఏమి చేసిందీ వారి కార్యకలాపాలేమిటో అందరికీ తెలుసు మాధవానంద్ అనే ఒక అవధూత ఒక మర్డర్ కేసులో ముద్దాయిగా స్పెషల్ జడ్జి ముందు డిపోజిషన్ యిస్తూ ఆయన చెప్పినదేమిటో చూడండి భారతదేశంలో అవసరమైతే ఎంత మందినయినా హత్యచేసి ఆఖరికి దేశంలో సర్కారును డిక్టేటరుగా పునస్థాపితం చేయడానికి మా అందరినీ మర్డర్స్ చేయడానికి, ప్రోత్సహించాడు; వినియోగించాడు, అని, దీనిని బట్టి వీరి ఉద్దేశాలేమిటో—ఎమర్జెన్సీ వచ్చింది డిక్టేటర్‌షిప్ అని అంటున్నవారు—అర్థం చేసుకోవచ్చు ఆనందమార్గ అంటే ఏమిటో; ఎటువంటి ప్రయత్నాలు జరిగాయో, అప్పటికే వీరితో భిన్నాభిప్రాయం వచ్చిన 24 మంది అవధూతలను చంపారు వీరు ఇన్‌స్ట్రక్షన్, డైరెక్షన్ ఇవ్వడానికి—ఎక్కడనుంచి ఇచ్చారు ? తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ, గెస్టు హవుస్ తాతానగర్, జెంషడ్‌పూర్ నుంచి, ఇంకా. ఎవిడెన్స్‌లో చెప్పిన ప్రకారం—వారు చంపే పద్ధతి యానస్‌లో ఇనపరాడ్లు అర్ధగజం, మువ్పావు గజం దించడం, యీ చంపే పద్ధతి నేను ఎక్స్‌ప్రెస్ చెయ్యలేను, శాడిస్టిక్, బార్బరిక్, హిట్లర్ నాజీ కాంప్స్‌లో ఎట్లా చేశారో అట్లా వీరిది పుర్రెల రాజ్యం, ఈ పుర్రెల కల్చరును హిందూ కల్చర్‌గా తీసుకువస్తున్నారు. ఇటువంటి ఫాసిజంను దేశంలో తీసుకువస్తే ఏమి అవుతుంది అనేది గమనించాలి.

11-20 a. m ఆనంద మార్గతోపాటు వాటి 14 వింగ్స్‌ను కూడా నిషేధించాలి It is an effective measure and wild measure దీనిని కూకటి వ్రేళ్లనుంచి బైటకు లాగాలని చెబుతున్నాను. ఇదంతా ఎక్కడ నుంచి జరుగుతోందనేది చూడాలి. 1969 లో బ్యాంకులు జాతీయం చేయడం ప్రివీ పర్సులు రద్దు చేయడం రంగంలోనికి వచ్చిన తరువాత ఏడుకొండలవారి సమక్షంలో కౌంటర్ యాక్షన్ తీసుకున్నారు జంతర్ మంతర్ వీధిలో కాంగ్రెసు-ఓ ఆఫీసులో 29 వ తేదీన దీనికి మొత్తం యాత్ర అంతా తయారైనది దీనికంతకు ఒక మహా నాయకుడు, సర్వసేనాని దొరికాడు—జె. పి. ఆయనను గురించి సర్వోదయ నాయకుడని సత్యాహింసలు నమ్మినవాడని చాలా మంది అంటూంటారు నేను ఒకే విషయం చెబుతాను హిట్లరు బ్రహ్మచారి సురత్రాగడు. రెడ్ ఆర్మీ వెంటబడి బెర్లిను వరకు తరిమిన తరువాత హిట్లరు ఆత్మహత్య చేసుకున్న తరువాత ఆయనఅండర్ గ్రౌండ్ డెన్‌లో దొరికిన సామగ్రినిబట్టి ఆయన చరిత్ర విశదం అవుతుంది జె. పి అంతటి సాధు పుంగవుడైతే సైన్యాన్ని తిరుగుబాటు చేయాలని ఎందుకు పురికొల్పాలి ? శాసన సభ్యులను బజార్లలో నిలబెట్టి గుడ్డలు ఊడతీయించి రాజీనామా చేయించాలని ఎందుకు చెప్పాలి ? ఆర్.ఎస్.ఎస్. ఫాసిస్టు ఐతే నేను కూడా ఫాసిస్టునే అని డిక్లరేషన్ ఎందుకు ? ఆర్.ఎస్.ఎస్. ఫాసిస్టు సంస్థ అని దానిని బలపరచినందుకు సర్దారు పటేలును తీవ్రంగా విమర్శించిన జె. ప. ఎందుకు మారాడో, ఎప్పుడు మారాడో తెలియదు. అయూబ్‌ఖాన్ పాకిస్థానులో తెచ్చిన బేసిక్ డెమాక్రసీ ఉత్తమోత్తమమైనదని అందరికి ఆచరణయోగ్యమైనదని డిక్లేర్ చేసినవాడు జె. పి వియత్నాం విజయం

గురించి ప్రపంచంలోని అన్ని అభ్యుదయ శాంతి కాముక దేశాలు ప్రజలు పొగడుతుంటే ఆనందిస్తుంటే తన నోటి వెంబడి ఒక్క మాట పొగడడానికి రానివాడు జె పి ఆఖరుకు ఏమన్నాడు—చైనా, రష్యాలు వియత్నాంలో ఉండకుండా ఉండడానికి అమెరికా సైన్యాన్ని పంపి ఆ విధంగా చేసారు, అది నెరవేరలేదు, తెలివితక్కువ పని చేసారని అన్నారు వియత్నాంలో రక్తం ఉడుకెత్తే ఘటనలు జరిగాయి. దానిని ఖండించలేనివాడు, ఇంపీరియలిస్టులకు అనుకూలుడు, సోషలిస్టు దేశాలకు వ్యతిరేకి జె పి. చైనా పంచశీల అన్నప్పుడు, భారత దేశంతో స్నేహం నెరపుతూ బాండుంగ్ సమావేశం జరిగినప్పుడు చైనాను ద్వేషించి వ్యతిరేకంగా మాట్లాడిన జె. పి చైనా అమెరికాతో స్నేహం చేసి రష్యాను ద్వేషిస్తుంటే చైనాను అమెరికాను బలపరుస్తున్నవాడు జె. పి. వీటికి ఆయన సమాధానం చెప్పాలి. ఇంతకుముందు మాట్లాడిన ప్రతిపక్ష సభ్యులైనా సమాధానం చెప్పాలి అంటున్నాను ఇక ఫెర్నాండెజ్. మొన్న పత్రంతో ఆయన సంగతి కూడా బైటపడింది. బ్యాంకులో ఫారిన్ మనీ ఉన్నదట, ఇతరత్రా లోపాయికారీగా ఎంత వచ్చిందో చెబుతాం అంటున్నారు రైల్వే సమ్మె జరుగుతుంటే ఆ సమ్మెను ఉపసంహరించుకునే వరకు నిలబడిన వారు కమ్యూనిస్టు పార్టీ వారు పైకి గంభీరమైన కేకలు వేసి ప్రకటన రాకముందే లోపల చొరబడి విక్టిమైజేషను రాకుండా తప్పించుకున్నవారు మిగతా వారు సికిందరాబాదులోకాని విశాఖపట్నంలో కాని గుంతకల్లులో కాని జరిగింది తీసుకుంటే నిర్ణయానికి బద్ధులై విక్టిమైజ్ ఐన వారి సంగతి తెలుస్తుంది దీనికి సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరాలు కూడా బైట పడుతున్నాయి. ఇతర దేశాలతో ఎటువంటి లింక్స్ పెట్టుకున్నారో తరువాత చెబుతాం అంటున్నారు ఇప్పుడు ప్రజాస్వామిక శక్తులకు అదను వచ్చింది జమాయత్ ఇస్లామి అనేది ఆర్.ఎస్.ఎస్. కు కౌంటర్ పార్టు. సామ్రాజ్య వాదులకు అనుకూలంగా ఉంటూ జమీందారుల ఆస్తులను ముట్టుకోకూడదనే సంస్థ. ప్రవేటు ఆస్తికి వ్యతిరేకంగా ఇస్లాం మతం అభ్యుదయకరంగా వచ్చిందని కొంతమంది చెబుతున్నారు అష్రాఫ్ ఒక పుస్తకం కూడా వ్రాసారు అందులో ఆజాద్ వంటి వారు చెప్పింది కోట్ చేసారు ఐనప్పటికి జమాయత్ ఇస్లామీ అనేది సామ్రాజ్యవాదులకు అనుకూలంగాను జాగీర్దారులకు అనుకూలంగాను మారుతున్న సమాజఅవసరాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నది. ఈసంస్థ మదోన్మాదులసంస్థ గురు గోల్వాల్కరుకు కురాన్‌ను ప్రెజెంట్ చేసినది వీరే మీరూ మేమూ ఆటూ ఇటూ కొడదాం, కమ్యూనల్ టెన్షన్స్ తీసుకువద్దాం అనే ప్రయత్నం. వారికి వీరికి సంయోగం చాలా సందర్భాలలో ఉంది. జనసంఘంతో కలిసి పాల్గొన్న ఈ సంస్థ ముస్లిముల పేరు పెట్టుకుని మోనాపలిస్టులను బలపరుస్తున్నది. ఇటువంటి శక్తులను హద్దులో పెట్టడానికి ప్రజాస్వామిక శక్తులు, సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులు ఏ పార్టీలో ఉన్నప్పటికి ముందుకు రావలసి ఉంది.

It is time for them to wake and come together కాంగ్రెసు పార్టీ వారు కూడా మేమే అంతా చేస్తామని అహంకారం పెట్టుకుంటే. పొరపాటు, జరుగదు. మన రాష్ట్రంలో సపరేటిస్టు ఉద్యమాలు వచ్చినప్పుడు ఇంత

సంఖ్యాబలం ఉన్న వారు ఎమ్. ఎల్ ఏ క్వార్టర్సులోనే ఎందుకు ఉండి పోయారు? సమైక్య రాష్ట్రానికి కమ్యూనిస్టు పార్టీ ముందుకు వచ్చి నిలబడింది. జె పి ఉద్యమానికి కూడా కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకంగా ముందుకు వచ్చి నిలబడింది. బరువాను శిఖండి మాదిరి కమ్యూనిస్టుపార్టీకాపాడుతోందని జె.పి అన్నాడు చిన్నవైనపెద్దవైనఅభ్యుదయ శక్తులు కలిసి సాధించవలసిన విషయమని మనవిచేస్తున్నాను. ఈ విషయం కాంగ్రెస్ వారు గుర్తుంచుకోవాలి. ఆర్ ఎస్ ఎస్, ఆనంద మార్గులు కలకత్తాలో ఒక జెండాలు వదిలి పాల్గొన్నారు సి పి ఎమ్. వారు కూడా పాల్గొన్నారు. ఇప్పుడు వారిలో కొంత ఆలోచన ప్రారంభమైనది అని తెలుస్తున్నది. ఆర్ ఎస్ ఎస్. ఆనందమార్గ్ వంటి సంస్థలను నిషేధించడం బలపరుస్తూ గుజరాతులో సి.పి ఎమ్ సెక్రటరీ దినకర్ మెహతా ప్రకటించారు. వారి పార్టీలో కూడా అంతరంగికమైన చర్చలు జరుగుతున్నాయి, వారి అభిప్రాయంమార్చుకునేఅవకాశంఉందనిఅనుకుంటున్నాను వియత్నాంగురించిఉత్కృష్ట మైన వీరాధివీరులని ప్రకటన వచ్చిన తరువాత వారి అభిప్రాయం మార్చుకుంటారని నేననుకున్నాను నక్సలైట్ల గురించి మాత్రం ఆశలేదు. ఎలెండీని చంపిన మిలటరీ నియంతలను బలపరిచారు. ఆసియాలో అమెరికన్ సైన్యాలు ఉండాలి, వాక్యూం వస్తే రష్యన్ ప్రాబల్యం పెరుగుతుందని అందువల్ల హిందూ మహాసముద్రంలో అమెరికన్ సైన్యాలుఉండాలంటున్నారు యూరపులో నాటో కూటమి ఉండాలి అంటున్నారు. లేకపోతే రష్యా ప్రాబల్యం పెరుగుతుందట సమిష్టి భద్రతా సమావేశం జరగబోతుంటే అందులో చేరవద్దని అంటున్నారు. అమెరికా సప్తమ నౌకాదళంతో చేరి బంగ్లాదేశ్ విముక్తికి వ్యతిరేకంగా ప్రవర్తించారు. దీనినిబట్టి మనకు అర్థంఅయేది ఏమిటంటే సామ్రాజ్యవాద దేశాలు ఏ వైఖరి అవలంబిస్తున్నాయో అదే వైఖరిని చైనా కూడా బలపరుస్తున్నది రష్యా కమ్యూనిస్టు పత్రికల నుంచి కోట్ చేస్తుంటె చైనా జనసంఘం పత్రికల నుండి కోట్ చేస్తున్నది. నక్సలైట్లు కూడా చైనాను అనుసరించేవారు, వారిదికూడా యాంటీ సోవియటిజం వారిని గురించి ఆశలేదు. వారిని రైటాఫ్ చేసుకోవచ్చు. సి పి ఎం. మాత్రం తన వైఖరిని మార్చుకునే అవకాశం ఉంది. ఇతర రాష్ట్రాలలో కూడా వారిని తక్కువగా అరెస్టు చేయలేదు. చేసిన వారిని కూడా విడుదల చేసారు. ఆఖరున కార్యక్రమం గురించి ఒక మాట చెప్పాలి, బారువా గారు ఒక ఇంటర్వ్యూలో చెప్పారు—Emergency has brought about a new situation which is serving effectively in the politics of this country· Till now we were trying a number of economic, political and social changes based on social justice, but this was resisted by our bureaucracy, which was interested in maintaining status-quo· కాంగ్రెసు అధ్యక్షులు చెప్పిన మాటలను ముఖ్యమంత్రిగారు గుర్తుంచుకోవాలి. This

11-20 a.m. was resisted by our bureaucracy, which wanted to maintain status-quo. Secondly, in our own party ranks, some had become cynical because programmes and policies already accepted had not been implemented 1971 నుంచి యింప్లిమెంటు చేస్తే దేశానికి ఈ దుస్థితి పట్టేది కాదు. ఇప్పటికైనా ఆత్యయిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఆంధ్ర గవర్నమెంటు మేల్కొనలేదు.

మధ్యప్రదేశ్‌లో ఆఫీసర్సును వరసపెట్టి కంపల్సరీ రిటైరుమెంటు యాక్షను తీసుకుంటున్నారు  మనం కూడా ఆఫీసర్సును హద్దులలో పెట్టాలి. పెద్దమొత్తాలు దిగమ్రింగిన వారిని డైరెక్టరు పోస్టులకు హాయ్యర్ అఫీషియల్ పోస్టులకు ప్రొమోటు చేయడం అనే పద్ధతికి స్వస్తి చెప్పాలి. వారిని వెంటనే కంపల్సరీగా రిటైరు చేయడం తక్కిన క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోవాలి  చాలా జాగ్రత్తగా పరిశీలించి ఈ ప్రోగ్రామును యింప్లిమెంటు చేయడంలో డిటెయిల్సులోకి వెళ్ళడం లేదు. దానిని మన రాష్ట్రంలో కూడా ఆఫీసర్సు యింప్లిమెంటు చేసేటట్లు ఆ రకంగా పూనుకోవాలి  ముఖ్యమంత్రిగారు తమ సర్‌ప్లస్ లాండును ప్రకటించారు  అదే విధముగా శ్రీ సాగి సూర్యనారాయణరాజుగారు ప్రకటించారు  తక్కినవారు ప్రకటించాలి  అంతటితో సరిపోదు. ఎలియనేషన్ జరిగిన లాండ్సుకూడా వరసపెట్టి టాప్‌లెవెల్‌లో జరిగినవి పర్‌స్యూ చేయడానికి లాండ్ కమిషను అపోజిషన్ మెంబర్సుతో కూడా కమిటీ వేసి పర్‌స్యూ చేయడం చాలా అవసరం. బంజరులాండ్సు డిస్ట్రిబ్యూషనులో జాప్యం చేసిన కలెక్టర్సుమీద యిమ్మీడియేటుగా యాక్షను తీసుకుంటే తక్కిన ఆఫీసర్సు సక్రమమైన దారిలో పడతారు  నేను నెలరోజులనుంచి జబ్బుతో ఉన్నప్పటికి ఆసక్తి కలిగి మాట్లాడడానికి వచ్చాను. నాకు టైము యిచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ కె. లక్ష్మణ బాపూజీ (భువనగిరి) :— అధ్యక్షా, భారతదేశ స్వతంత్ర యుగంలో అత్యవసర పరిస్థితి ప్రకటన చరిత్రాత్మకమైనదని చరిత్రలో ఉండిపోగలదు. ఈ పరిస్థితి ఏందుకు వచ్చిందనే విషయంలో అనేక ప్రకటనలు యివ్వడం జరిగింది. ప్రధానమంత్రిగారు చాలసార్లు చాలా స్పష్టం చేశారు. కొన్ని విషయాలు శ్రీకృష్ణగారు శలవిచ్చారు. నేను వాటిలోకి మళ్లా పోదలచుకోలేదు  ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ప్రజాప్రతినిధులు ప్రజా సంఘాలు తమ బాధ్యతను చక్కగా నెరవేర్చడం అవసరం  భారతదేశంలో కాంగ్రెసు సంస్థ తప్ప వేరే ఏ రాజకీయ పార్టీ భారత ప్రజల అభిమానాన్ని చూరగొని ప్రభుత్వాన్ని నడిపే శక్తిసామర్థ్యాలు లేవనే విషయం స్పష్టం. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే అపోజిషన్ పార్టీ బలంగా ఉండడం కూడా ఎంతో అవసరం. కాని దురదృష్టకరమైన విషయం ఏమిటంటే భారత స్వతంత్రం వచ్చి 26—27 సంవత్సరాలైనప్పటికి అపోజిషనువారు బలమైన సంయుక్త అపోజిషను పార్టీని భారతదేశానికి అందించజాలక పోయినారు. అనేకపార్టీలు అనేక ఆశయాలతో ఉంటూ నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను స్వస్తిచెప్పి భారత ప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెసును అధికారాన్నుంచి తొలగించే శక్తిసామర్థ్యాలను ప్రజలనుంచి సంపాదించుకొని అపోజిషన్ కేవలం ప్రజలచేత ఎన్నుకోబడిన ఇందిరాగాంధి గారి నాయకత్వం పటిష్టమైన నాయకత్వం అని భారతదేశంలోనే గాక సర్వ ప్రపంచంలో కూడ పేరుగాంచిన నాయకత్వం, అటువంటి నాయకత్వాన్ని కూలద్రోయాలని చట్టానికి విరుద్ధమైన చర్యలకు పూనుకొన్నారు అపోజిషను వారు. అధ్యక్షా, ఎమర్జెన్సీ ప్రకటించిన రోజులలో మనం గమనిస్తే దేశంలో ప్రజాస్వామ్యం నిలబడుతుందా పోతుందా అనే పరిస్థితి నిర్మాణమైన రోజులవి. ఒకవైపు సుప్రీంకోర్టు వారు తమ తీర్పులో స్పష్టం

చేశారు. రాజ్యాంగ చట్టానుసారం ప్రధానమంత్రిగారు ప్రధానమంత్రిగా రాజ్యం నడప డానికి అర్హత గలవారని స్పష్టం చేశారు అలా ఉండగా అపోజిషనువారు ఆమె రాజీనామా పెట్టాలని లేకుంటే ప్రభుత్వం నడవనియ్యమని పెద్ద మాస్ స్కేలులో యాజిటేషను చేస్తామని ప్రభుత్వాన్ని పడగొడతామని నిర్ణయించుకుని పథకాలు సిద్ధము చేశారు 28వ తేదీన ఎమర్జెన్సీ రాకపోయి ఉంటే దేశంలో డెమొక్రసీ విచ్ఛిన్నం అయిపోయి ఉండేది అనేదానిలో సందేహంలేదు అపోజిషను వారు తమ ప్రజాస్వామ్య బాధ్యతను చక్కగా నిర్వహించాలని గుర్తించాలి. ప్రభుత్వాన్ని పాలించే వర్గం వారికి సరియైన మార్గం చూపించవలసిన అవసరం కలిగించవచ్చు అనేక కారణాలవల్ల అపోజిషను పార్టీలు అసమర్థతతో డిస్ట్రక్టివ్ రోల్, యాంటీ కాన్‌స్టిట్యూషనల్, యాంటీ లీగల్ యాక్టివిటీస్ మాస్ స్కేలులో కలపెట్టబోవడం అనేక కారణాలలో ఒక కారణమని ప్రత్యేకంగా గమనించతగినది. సరే, ఆర్థికాభివృద్ధికి ప్రయత్నం చేస్తున్న కాంగ్రెసు పథకానికి అడ్డంవచ్చి అపోజిషన్ వారు చేసే ప్రయత్నం మన కందరకు తెలియకపోలేదు అయితే కాంగ్రెసు అభివృద్ధికరమైన కార్యక్రమాలను అమలుపరచడానికి అపోజిషనువారు అడ్డం వచ్చినారని చెప్పడంతోపాటు మొగమాటం లేకుండా చెప్పదలచుకున్నాను. ప్రోగ్రెసివ్ ఎకనామిక్ ప్రోగ్రాము యింప్లిమెంటు చేయడానికి అవి కానీయకుండా ఉండడానికి కొంత మంది కాంగ్రెసు వారు కూడా బాధ్యులుగా ఉన్నారని చెప్పదలచుకున్నాను కావున ఇందిరాగాంధి గారు ఎమర్జెన్సీ అవకాశం తీసుకుని ఒకవైపు ప్రజలకు సంబంధించిన కాంగ్రెసు ఆశయాలను అమలు పరచడానికి పూనుకున్నది. ఇంకొకవైపు రాజకీయంగా కూడా అన్ని వర్గాలకు పునరాలోచించే అవకాశం కలిగించింది డెమొక్రసీ అంటే కేవలం నెగెటివ్ అప్రోచ్ ప్రజలనుంచి ఎన్నుకోబడిన వ్యక్తులను పర్సనాలిటీ అసాసినేషన్ లేకుండా కన్‌స్ట్రక్టివ్ రోల్ ప్లే చేసే బాధ్యత అందరిపైన ఉందని గమనించే అవకాశం, చెప్పే అవకాశం కలిగించడం జరిగింది ఇటీవల ప్రధానమంత్రి చేసిన ప్రకటనవల్ల అర్థం ఔతున్నది ప్రస్తుతం డెమాక్రటిక్ ఫంక్షనింగులో కొన్ని బేసిక్ చేంజెస్ పునాదికి సంబంధించిన మార్పులు కూడా అవసరమనే విషయాన్ని వారు గ్రహించినారు డెమాక్రసీ పైన అభిమానం ఉన్నవారందరు గమనిస్తున్నారని మనం తప్పక చెప్పవలసి ఉంటుంది.

11-30 a.m. ఎమర్జెన్సీని పెట్టి ఏదో కాంగ్రెసు పార్టీకి వ్యతిరేకముగా వున్నవారిపైన వ్యక్తిగత కక్షలు తీర్చుకొనే దానికికాదు అని ఎమర్జెన్సీ తరువాత ప్రభుత్వము తీసుకొంటున్న చర్యల ద్వారా మనకు స్పష్టముగా తెలుస్తున్నది. సమాజములో డిసిప్లిన్‌ని నిర్మాణము చేయడము చాల అవసరము ఈ డిసిప్లిన్ కేవలము వ్యతిరేకమైన వారిలోనే కాకుండా ప్రభుత్వమును నడిపేవారిలోను, అంతకంటె ఎక్కువగా ప్రభుత్వ సిబ్బందిలోను కూడ చాల అవసరము. అప్పుడే లక్ష్యసిద్ధి సాధ్యమవుతుంది ఇది రూలింగ్ పార్టీకి ఒక పెద్ద ఛాలెంజి అడ్మినిస్ట్రేషనులో ఆనెస్టీ, డిసిప్లిన్ పెంచడము, చురుకుతనముగా పని చేసేటట్టు చూడడము, అభ్యుదయ కార్యక్రమాలను ప్రభుత్వ సిబ్బంది అమలు చేసే విషయములో జంకకుండా వుండడము చాలా అవసరము. వేరే కొన్ని రాష్ట్రములలో చూసినప్పుడు అవినీతికి పాల్పడిన ఆఫీసర్లను

ఇన్ డిసిప్లిన్ అఫీసర్లను పెద్ద సంఖ్యలో ఉద్యోగమునుంచి తీసివేయడమో, సస్పెండ్ చేయడమో జరిగింది కాని ఆశ్చర్య కరమైన విషయమేమంటే మన ఆంధ్ర ప్రదేశ్‌లో అటువంటిది జరిగినట్లు ఇంతవరకు నాదృష్టికి ఒక్కటీ రాలేదు మండలి వెంకట కృష్ణారావుగారిని కంగ్రాట్యులేట్ చేయ దలచుకొన్నాను వారు స్వయముగా ఆఫీసులకు వెళ్లి సకాలమునకు ఆఫీసుకు రాని ఉద్యోగులను సస్పెండ్ చేశారనే విషయాన్ని పత్రికలలో చూసిన తరువాత మావంటి వారలము చాల సంతోషించాము. ఎమర్జెన్సీని సరియైన స్వరూపములో అర్థము చేసుకొంటున్నారని సంతోషించాము ప్రభుత్వములో కుళ్లు లేదు అనుకొంటే పొరపాటు. ప్రభుత్వ యంత్రాంగములోని కుళ్లును దూరము చేయడానికి ఎమర్జెన్సీ పవర్స్‌ని వాడుకొనడము చాల అవసరము. డిసిప్లిన్ రాంక్ అండ్ ఫైల్ తీసుకురావడము నీతి నిజాయితీతో పని చేసేటట్లు చూడడము, అనేక రంగాలలో చెడును ఆపడానికి ఎమర్జెన్సీని వాడుకోవాలనేది దృష్టిలో పెట్టుకొన్నపుడు ఇందాక ఒక మిత్రుడు చెప్పినట్లు ప్రధాన మంత్రి ప్రకటించిన 20 అంశాల కార్యక్రమము ఒక ఛాలెంజి అని మనవి చేస్తున్నాను గత 27 సం॥లుగా లాండ్ రిఫారమ్స్ గురించి అనుకొంటున్నాము కాని అమలు చేయడము జరగలేదు దానికి కారకులు అపొజిషను వారు అనడము న్యాయము కాదు. కాంగ్రెసువారే కారకులు. గ్రామ స్థాయిలో, పంచాయతీ సమితి స్థాయిలో, జిల్లా పరిషత్తు స్థాయిలో కాంగ్రెసు వారే అధికారములో వుండి అనేక కీలకమైన స్థానాలలో కాంగ్రెసు వారే వున్నపుడు వారి సహకారము వస్తున్నదా లేదా అనేది ఆలోచించుకోవాలి. ప్రభుత్వమును వారే నడుపుతున్నపుడు అపొజిషను వారిని అనడము వల్ల లాభము లేదు. అందువల్ల దీనిని స్పష్టముగా అర్థము చేసుకొన వలసిన అవసరము వుంది. ప్రధానమంత్రిగారు దీనిని ఒక ఛాలెంజిగా మనముందు పెట్టారు దీనికి వ్యతిరేకముగా వున్నవారి విషయములో ఎమర్జెన్సీ పవర్సుని ఉపయోగించ బడుతాయనే సమస్య వుంది వెంగళరావుగారు తన హయాములో ఎవరిని లెక్క చేయకుండా గట్టి చర్య తీసుకోగల నాయకులని నేను నమ్ముతున్నాను ఇటీవల వారికి ఎక్కువగా వున్న భూములను సరెండర్ చేస్తామని చెప్పారు సంతోషము ఈ సరెండర్ చేసే దానిలో ఒక ప్రమాదము వుందనేది గమనించాలి మనకు అక్కరకు రాని భూములను సరెండర్ చేసేది కాకుండా చట్టము ప్రకారము సరెండర్ చేయవలసిన వాటిని దృష్టిలో పెట్టుకొని చేస్తే దీనికి దోహదము చేసినట్లు అవుతుంది లీగల్ ప్రొవిజన్స్‌కి అవకాశం లేకుండా చూసుకొన వలసిన బాధ్యత వుంటుంది. ఎటువంటి మొగమాటము లేకుండా ప్రజా క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఎమర్జెన్సీని వాడుకోవలసిన అవసరం వుంటుంది. ఒక సహించరాని విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు వస్తాను కాంగ్రెసు పార్టీలో బాధ్యతగల కార్యకర్తలను ఈ ఎమర్జెన్సీ పేరు మీద జైలులోకి తోశారు అని డి. యస్. పి. హోదాలో వున్నవారు అన్నారు. ఋజువు చేయడానికి సిద్ధముగా వున్నాను. ఎమర్జెన్సీ అని చెప్పి వారికి పడని వారిని జైలుకు పంపించడము కాదు. బ్యూరోక్రసీ ఇట్ సెల్ఫ్ ఈజ్ కరప్టు. ఈ విషయములో మంత్రి వర్గము ఎక్కువ జాగ్రత్తతో వుండ వలసిన అవసరము వుంది బ్యూరోక్రసీ ఈ ఎమర్జెన్సీని

మిస్‌యూజ్ చేయకుండా చూసుకోవాలి. దేశాభివృద్ధి కోసము ఉపయోగించేటట్లు చేయగలరని చెబుతూ మన ముందు పెట్టిన ప్రతిపాదన రెండు విషయాలకు సంబంధించినదని మనవి చేస్తున్నాను. అత్యవసర పరిస్థితిని ప్రకటించే దానికి సరియైన కారణాలు వున్నవా లేదా అనేది కోర్టులో సవాలు చేయుడానికి అధికారము వుండదు రాష్ట్రపతి తన మైండ్‌ని సరిగా అప్లయి చేశారా లేదా అని కోర్టులో ఛాలెంజి చేయడానికి వీలు లేదు అత్యవసర పరిస్థితిలో ఏర్పరచిన చటాల విషయములో, తీసుకొన బడిన చర్యల విషయములో కారణాలు సరిగావున్నవా లేదాఅనేది ప్రయత్నించడానికివీలులేదు రాజ్యాంగ చట్టములో వున్న సూత్రములను స్పష్టము చేసి, బలమైన సూత్రాలను ఇందులో చేర్చి దేశమును డిసిప్లిన్‌గా ముందుకు తీసుకు పోవాలి ప్రజా స్వామ్యమును నూతన పునాదులపైన నిలబెట్టాలనే ఆశయముతో వున్న ఈ ప్రతిపాదనను బలపరుస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె రామనాథం (ముదినేపల్లి) — అధ్యక్షా, ఈ రోజున మన దేశములో వున్న పరిస్థితి చాల దురదృష్టకరమైనది ఏ ప్రజాస్వామిక దేశాలతోను పోల్చుకొనడానికి వీలులేని రాజ్యాంగమును ఏర్పాటు చేసుకొని, ప్రజాస్వామిక పద్ధతులలో పరిపాలన చేసుకొంటున్న ఈ దేశములో ఈ దురదృష్టకరమైన పరిస్థితులు ఏర్పడ్డము ఎవరికి యిష్టమైన విషయం కాదు ఈ పరిస్థితికి కారకులు ఎవరు అనేది ఆలోచించవలసి వుంది. ప్రజల వద్దకు పోయి, ఓట్లు సంపాదించి ఎక్కువ మెజారిటీతో పరిపాలన చేయడానికి అవకాశము కలిగిన, పార్టీ పాలన చేస్తున్న ప్రభుత్వము ఈ పరిస్థితిని తెచ్చిపెట్టినదనేది సహేతుకమైన వాదన కాదు తగినంత బలము వున్న ఏ ప్రభుత్వము కాని, పార్టీ కాని యిటువంటి పరిస్థితి తెచ్చుకోవలసిన ఆవసరములేదు. కాని ఈ పరిస్థితికి కారకులు వారిని వ్యతిరేకించే వారే అని చెప్పక తప్పదు. మన దేశములో అనేక ప్రతి పక్షాలు వున్నాయి అన్ని పక్షాలు ఈ పరిస్థితికి కారకులు అని చెప్పడానికి లేదు ప్రజాస్వామ్యములో నమ్మకము వుందని కొందరు చెప్పినప్పటికీ, వారు ప్రజల నుంచి ఓట్లు తీసుకొనే అవకాశము లేదని, ప్రజాభిప్రాయము వారిపట్ల లేదని ప్రజాస్వామిక ప్రభుత్వమును పతనము చేసి అధికారములోకి రావాలనే ప్రయత్నమును చేస్తున్నప్పుడు దానిని అడ్డుకొనడానికి ఎటువంటి ప్రయత్నము జరిగిందనేది అందరికి తెలుసు.

11-40 a. m. ప్రజాస్వామికంలో నమ్మకం వున్న ఏ వ్యక్తికూడా ప్రజాస్వామికం పేరుతో కావలసిన స్వాతంత్ర్యాన్ని కోరుకుంటూ ఆ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేసి, ఇతరులకు కష్టం కలిగేవిధంగా, రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తించటానికి చేసే ప్రయత్నాలు ఏమాత్రం ప్రజాస్వామ్య పద్ధతి అని అనిపించుకోదు. ప్రభుత్వాలు నడపటానికి చట్టాలు మనం ఏర్పాటు చేసుకున్నాము అందుకు మనకు ఒక రాజ్యాంగం వుంది. ప్రభుత్వాన్ని దింపాలని అనుకుంటే రాజ్యాంగయుతంగా చేయాలి కాని అందుకు వ్యతిరేకించి చేయరాదు. ప్రజలు మిమ్మల్ని ఎన్నుకొంటే ఎన్నుకోవచ్చు కాని మేము ఇది ప్రజల అభీష్టం కాదు అని చెబుతున్నాము కనుక మీరు పదవి నుండి దిగిపోవాలి, పదవినుండి దిగటానికి రాజ్యాంగంలో ఏ విధానం వున్నా, వాటితో

మాకు నిమిత్తం లేదు. మేము మీపై వేసే గెడ్డతో మీకు వ్యతిరేకంగా మేము చేసే ప్రదర్శనలతో మీరు దిగిపోవాలి అనే వాదం ప్రజాస్వామికం అని అన్పించుకోదు. ఏ ప్రజాస్వామిక దేశంలో కూడా దీనిని సహించదని గ్రహించాలి. ప్రతి దానికీ కొన్ని నిబంధనలు వున్నాయి. ఆ నిబంధనల ప్రకారం నడవాలి. ఆ నిబంధనల ప్రకారమే ప్రభుత్వాన్ని దించాలి. రాజ్యాంగం కాని, చట్టాలు కాని అందుకు అనుకూలంగా లేవనుకుంటే వాటిని సవరించుకోవాలి కాని తమకు ఇష్టమైన పద్ధతిలో మార్చుకుందామని అనుకుంటే అది ఫాసిజం అనిపించుకుంటుంది. కాని ప్రజాస్వామ్యం అని అనిపించుకోదు. అయిదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరపాలనే పద్ధతిని మనం ఏర్పాటు చేసుకున్నాము. ప్రతి పార్టీ కూడా కొన్ని సిద్ధాంతాలను ప్రజలముందు పెట్టి వారి మద్దతును సమకూర్చుకునే పద్ధతి పెట్టుకున్నాము. అయినా ఎన్నికలలో ఓడిపోయిన ప్రతి ఒక్కరూ అది ప్రజల ఉద్దేశం కాదు, ప్రజలు మాకే అనుకూలంగా వున్నారు, మమ్మల్నే అభిమానిస్తున్నారు కనుక మీరు దిగిపొండి అని క్రిందకు లాగటానికి ప్రయత్నం చేస్తే, దానిని మనం ఒప్పుకుంటే ప్రజా స్వామ్యం అనేది వుండదని నేను మనవిచేస్తున్నాను. ఈనాడు ఒక పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఓడిపోయిన పార్టీలు ప్రజాస్వామిక పద్ధతుల్లో కాకుండా, చట్టబద్ధం అయిన పద్ధతుల్లో కాకుండా అధికారంలో వున్న పార్టీని అధికారం నుండి దించటానికి ప్రయత్నంచేస్తే, అలాంటి అవకాశం మనం కలగచేస్తే తిరిగి ఓడిపోయిన పార్టీ అదేపని చేస్తే ఏ ప్రభుత్వమూ సుస్థిరంగా వుండదని, ఏ అభివృద్ధి కార్యక్రమాన్నీ అమలు జరప లేదని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం, దింపటం, ఏర్పాటు చేయడం, దింపటం ఇలా ఒక ఆటగా మాత్రమే సాగుతుందని నేను మనవిచేస్తున్నాను. ఈనాడు మన దేశంలో జరుగుతున్న విషయాన్నే చూడండి. కాంగ్రెసు పట్ల ప్రజలు అభిమానం ప్రకటించి, ఓట్లువేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి అవకాశం ఇచ్చారు. ఇందిరాగాంధిగారి పట్ల అచంచలమైన విశ్వాసం వుండబట్టే ఆమె చెప్పిన కార్యక్రమాలను పూర్తిగా అమలుచేయటానికి పూర్తి అవకాశం ఇవ్వడం జరిగింది. వీటిని అమలు జరపటానికి ఇష్టంలేని అనేక పార్టీల వారు వాటికి వ్యతిరేకంగా, ఆమెకు వ్యతిరేకంగా పెద్ద అలజడి లేవదీయడం మనం చూశాము. అభ్యుదయ కార్యక్రమాలను కాంగ్రెసు పార్టీ కాని, కాంగ్రెసు నాయకత్వం కాని సరిగా అమలు జరపనప్పుడు వాటిని అమలుజరపటానికి ఆందోళన చేస్తే ఇందిరాగాంధి దగ్గర నుండి, వెంగళరావు గారి వరకూ మా అందరి సపోర్టు వచ్చివుండేది. వాటిని అమలుచేయటానికి మేము ముందుకు వస్తున్నామని ఎవరైనా అంటే వారి సహాయ సహకారాలు తీసుకోటానికి మా నాయకులు తప్పక ప్రయత్నించేవారు. కాని అట్లా కాకుండా ఈ ప్రభుత్వమే కొనసాగితే ఆ కార్యక్రమాలను తప్పక అమలు జరుపుతుంది, వాటిని అమలు జరపకుండా చేయాలి, ప్రజల దగ్గరకు వెళ్లి వాళ్లను ఓట్లు అడిగి, వారి అభిమానాన్ని తెచ్చుకోలేము కనుక అలజడితో, దౌర్జన్యంతో అహింసకు దూరమైన మార్గాలతో ఈ ప్రభుత్వాన్ని దించాలని కొందరు ప్రయత్నం చేశారు. ఏ ప్రజాస్వామిక ప్రభుత్వం కూడా ఈ పద్ధతిని తప్పక ఎదుర్కోవాలి. అయినా ఈ దేశంలోని

ప్రభుత్వం చాలాకాలం ఉపేక్షించింది వారికి కావలసినంత అవకాశం ఇవ్వడం జరిగింది. స్వేచ్ఛ పేరుతో చేసిన అరాచకాలను చూస్తూ వూరుకున్నది ఇక చూస్తూ వూరకుంటే చేయి దాటిపోయే పరిస్థితి కలుగబోతున్నది మనకు అనుభవం వుంది ఆంధ్రోద్యమ సమయంలో ప్రజా జీవితం స్థంభించిపోయింది. ఉత్పత్తికి పూర్తి విఘాతం కల్గింది, అలాంటి పరిస్థితిని ఆలిండియా లెవెల్‌లో 29 వ తేదీ నాటికి ప్రభుత్వం దిగ పోతే, ఇందిరా గాంధి పదవి నుండి దిగకపోతే, మేమే ఈ దేశంలో ప్రభుత్వం లేకుండా చేయబోతున్నాం, పార్లమెంటు నడపకుండా చేస్తాం, రైళ్ల పడకొడతాం, బస్సులు తగలపెడతాం అని చెబుతూవుంటే ప్రభుత్వం నిర్వీర్యంగా చూస్తూ వూరుకుంటే ఈ ప్రభుత్వం నిజంగా ప్రజావ్యతిరేకతను ఎదుర్కోవలసివచ్చేది, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకొని ముందుకు తీసుకువెళ్లాలని ప్రతివారూ కోరుకుంటున్నప్పుడు స్వేచ్ఛపేరుతో తమకు ఇష్టం వచ్చినట్లు చూపిస్తూ, అరాచకాన్ని సృష్టిస్తూ కొందరు ప్రవర్తిస్తూ వుంటే సహిస్తూ వుండటం భావ్యంకాదు, ఏ దేశంలో అయినా స్వేచ్ఛకుకూడా కొన్ని పరిమితులువుంటాయి. కొన్ని పరిధులు వుంటాయి, వాటినిమించి పోయినప్పుడు అరికట్టే బాధ్యత ప్రభుత్వం మీద వుంది. జయప్రకాష్ నారాయణ్ వంటి నాయకులు ఈ దేశంలో ప్రజాస్వామ్యం పోయింది, డిక్టేటర్‌షిప్ వస్తున్నది, ఇందిరాగాంధి డిక్టేటర్ అవుతున్నది అని చెబుతూ ప్రభుత్వ యంత్రాంగంలో వుండే సిబ్బందిని, పోలీసును, ఆరమ్డ్ ఫోర్స్‌ను కూడా ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం మాట వినవద్దు, నాయకత్వం ఇచ్చిన ఆర్డర్స్‌ను పరిగణించవద్దు అని చెబితే, అలా చెప్పడం అనేదే ప్రజాస్వామ్యం అయితే అలాంటి ప్రజాస్వామ్యం మాకు వద్దు అని ప్రజలు చెప్పగలరనే దృఢ విశ్వాసం నాకు వుంది ప్రజా ప్రతినిధులకు ఎలాంటి అధికారం వద్దు, నేను చెబుతున్నాను కనుక మీరంతా వారిని వ్యతిరేకించండి అని చెప్పడం ప్రజాస్వామికం అనిపించుకోదు. ఇందిరాగాంధి నియంత అని చెబుతున్న జయప్రకాశ్ నారాయణ్ తాను ఫాసిజాన్ని ప్రాపగాండా చేస్తున్న విషయాన్ని మరచిపోతున్నారు. ప్రజలంటే తాను ఒక్కడేకాదు. ప్రజలున్నారు, ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు వున్నారు. వారి నందరినీ విస్మరించి ఏనాడూ ఎన్నికలలో రాని వ్యక్తి నేనే నాయకుడ్ని. నేను చెప్పిందే ప్రజాభిప్రాయం అని చెప్పే అధికారం ఎంతటి మహా వ్యక్తికి అయినా లేదు, ఈనాడు ఇందిరాగాంధి నియంత అంటూ ఆమెపైచేసిన నేరారోపణలలో సత్యం లేదని మనకు కళ్లకు కట్టినట్లు కన్పిస్తున్నది ఇందుకు నిదర్శనం ఆమె సామాన్య పౌరురాలిగా అలహాబాదు హైకోర్టుకువెళ్లి సాక్ష్యం ఇవ్వటమే, ప్రజాస్వామ్యంలో నమ్మకం వుండబట్టే, కోర్టులపై గౌరవం వుండబట్టే ఆమె ఆ పని చేయగల్గారు, ఆ తీర్పును శిరసావహించిందంటే అదే సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోవడం, ఆమె నియంత అయితే నాకు అధికారం వుంది, నేను రాజ్యాంగాన్ని రద్దుచేస్తున్నాను, ఆ తీర్పు చెల్లదు అనేవారు. ఆమెకు ఈనాటికి కూడా ఆమె కోర్టుల పట్ల అగౌరవంగా మాట్లాడినది ఏదీ లేదు. రాజ్యాంగము ఆమె ప్రజాస్వామ్య పద్ధతులలో కోర్టుకు యివ్వవలసిన గౌరవాన్ని యిచ్చింది. కోర్టులు కూడా తప్పు పడేటటువంటి అవకాశం వుందనే. సత్యాన్ని గ్రహించి మన

రాజ్యాంగములో కోర్టులపైన కూడ అపీలు చేసుకునే అధికారము కలిగించి వున్నారు. ఆ అధికారము కల్పించడం అంటే కోర్టు నిర్ణయం యిచ్చినంత మాత్రాన పూర్తి సత్యం గాదు. జడ్జీలో పొరపాటు పడే అవకాశం వుందని దానిపైన అపీలు కొరకు ప్రొవైడు చేయడం జరిగింది రాజ్యాంగబద్ధంగా తనకు వున్న అవకాశాన్ని వుపయోగించుకొని సుప్రీంకోర్టుకు అపీలు చేసుకుంది అలహాబాదు హైకోర్టు యిచ్చిన తీర్పులో ఆమెకు వ్యతిరేకంగా వున్న భాగాన్ని తీసుకొని దానిని అనుసరించడం లేదని చెప్పడం పొరపాటు. మొత్తం జడ్జిమెంటు అంతటిని తీసుకొని చూచినప్పుడు ఆమె కొనసాగడానికి ఎటువంటి అభ్యంతరం లేదని జడ్జిమెంటులో వున్నప్పుడు — సుప్రీంకోర్టు నుండి స్టే తెచ్చుకున్నప్పుడు - వున్నత న్యాయస్థానము యిచ్చినటువంటి తీర్పును శిరసావహించి అధికారములో వుండడానికి ప్రయత్నం చేసినప్పుడు ఆ కోర్టు ఏ తీర్పు యిచ్చినా మాకు సంబంధం లేదు, మేమే ప్రజలము, మేము చెప్పిందే న్యాయం, ఆమె దిగిపోవాలి అని అలజడి చేసినప్పుడు ఆ నిర్ణయాన్ని ఎదుర్కోవడానికి యీచర్య తీసుకోవడం చాలా సహేతుకమైనటువంటి విషయం. ఆసమయములో ఆ నిర్ణయం తీసుకొని ఎమర్జన్సీ డిక్లేరు చేసి వుండకపోతే యీ దేశములో అరాచకం, అల్లకల్లోలం వచ్చి వుండేది ఇతర దేశాలలోలాగా వున్నటువంటి రాజ్యాంగ పోరాటాన్ని వీధుల్లోకి తీసుకుపోకుండా కోర్టు పార్లమెంటు నిర్దేశించిన ప్రకారం పోవడం ప్రజాస్వామ్యకమైన విషయం కల్లోలాన్ని అరాచకత్వాన్ని అరికట్టడం ప్రభుత్వ బాధ్యత అయి వున్నప్పుడు సకాలములో ఆమె ఆ నిర్ణయం తీసుకున్నది ఆ నిర్ణయం వల్ల వచ్చిన సత్ఫలితాలను యీ రోజు చూస్తున్నాము అభ్యుదయకరమైన మార్పులను వ్యతిరేకిస్తున్నవారిని దృష్టిలో పెట్టుకుని చూస్తే యీ ఎమర్జన్సీవల్ల అభ్యుదయకరమైన కార్యక్రమాలు తొందరగా అమలు కావడానికి వీలుంటుంది ఈ నాడు ఆ అవకాశం వచ్చింది, ఎమర్జన్సీ వున్న తరుణములో కొన్ని రాజ్యాంగబద్ధమైన మార్పులు యీ రాజ్యాంగములో తీసుకురావలసిన అవసరం ఏర్పడింది దేశములో వున్న అంతరంగిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గాని లేక బయటి నుండి వస్తున్నదాడిని దృష్టిలో పెట్టుకొని గాని ప్రెసిడెంటుగారు ఎమర్జన్సీని డిక్లేరు చేయడం అవసరమని నిర్ణయం తీసుకున్నప్పుడు ఆ నిర్ణయాన్ని కోర్టులో ప్రశ్నించే అధికారం లేకుండా చేయడం సమంజసమైన విషయం ప్రొక్లేం చేయవలసిన అవసరముందని నిర్ణయం చేసుకోవలసింది ప్రెసిడెంటు గారు ఇక్కడ ఆర్డినెన్సులు యిష్యూ చేసేది గవర్నరు గారు వారు తీసుకునేనిర్ణయాలను కోర్టులో ప్రశ్నించడం మొదలు పెడితే దానిని అదుపులో పెట్టే ప్రయత్నం చేసి వుంటే అది ఎమర్జన్సీ తరుణం అనిపించుకోదు, ఆ మాటకు వస్తే ఎమర్జన్సీ పెట్టినా ప్రయోజనం వుండదు, అసలు పెట్టే అవకాశం వుండదు, రాజ్యాంగములో కూడా ప్రెసిడెంటుకు సబ్జెక్టు సాటిస్‌ఫాక్షన్ అని మాత్రం వుంది గాని యిటువంటి పరిస్థితి వుందా లేదా అనేది నిర్ణయం చేసే అధికారాం ఏ కోర్టుకు ఏ జడ్జికిగాని వుండాలని రాజ్యాంగం వుద్దేశం గాదు. రాజ్యాంగం రచించిన అధినేతల అభిప్రాయం కూడా యిటువంటి పరిస్థితి వచ్చినప్పుడు ప్రెసిడెంటు యిటువంటి నిర్ణయం తీసుకోవాలని, కాని ఆ నిర్ణయం కోర్టులో ప్రశ్నిస్తే

వుద్దేశం వుండకూడదని వారి వుద్దేశము. కాని యీ రోజున చేసిన ప్రొక్లమేషనును కోర్టులో ప్రశ్నించే ప్రయత్నం వుంది గనుక అది అవసరమైనటువంటిది డబ్బు వృధాగా ఖర్చు అవడానికి సమయం వూరకనే పోగొట్టుకోటానికి అవకాశం కలుగ చేయకూడదని యీ అవసరమైన మార్పులు తేవటం జరిగింది దానివల్ల రాజ్యాంగం రద్దు చేయడం గాని లేక ఒక వ్యక్తికిగాని ఒక పార్టికిగాని అధికారం ఇవ్వడానికి చేసిన ప్రయత్నంగాని గాదు రాజ్యాంగబద్ధంగా యీ ప్రజాస్వామ్యం నడవాలంటే యిటువంటి పరిస్థితులు వచ్చినప్పుడు ఎలా వుండాలి అనే విషయం రాజ్యాంగములో పొందుపరుస్తున్నాము ఇదివరకు పొందుపరిచిన విషయం, కోర్టులలో ప్రశ్నిస్తామంటే అది జరగకుండా వుండాలంటే యిప్పుడున్నటువంటి అవసరాన్నిబట్టి రాజ్యాంగాన్ని మార్పు చేయవలసిన అవసరముంది. ఈ మార్పు చేయడం చాలా సమంజసము. పార్లమెంటు చేసిన యీ మార్పును తప్పనిసరిగా మనమందరము హృదయపూర్వకంగా బలపరచవలసి వుంటుంది ఈ రెజొల్యూషను నేను మనస్ఫూర్తిగా బలపరుస్తూ ఏకగ్రీవంగా పాసు చేయగలరని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری مسعود احمد ( عادل آباد ) ـ جناب صدر- ایمرجنسی کے نفاذ کے تعلق سے جو ریرولیوسن پیس کیا گیا ہے میں اسکی تائید کرتے ہوئے چند باتیں ایوان کے سامنے رکھنا چاہتا ہوں ـ واقعہ یہ ہے کہ ایمرجنسی کے نفاذ سے پہلے ملک نراج کے دہانے پر پہنچ گیا تھا ـ اپوزیشن کی بائیں بازو کی انتہا پسند جماعتوں اور دائیں بازو کی رجعت پسند قوتوں نے آپس میں ملکر ملک میں ایک نراج کی کیفیت پیدا کر دی تھی ـ ہڑتالیں ملک کی معیشت کو برباد کر رہی تھیں ـ طلباء کو اسکولوں اور کالجوں میں جانے سے روکا جارہا تھا ملک میں ایک عجیب قسم کا ہیجان بر پا تھا ـ گجرات میں اسمبلی کو نا کام کرنے کی کوشش کی گئی ـ بہار میں طوفان بر پا کیا گیا- الہ آباد ہائیکورٹ کے فیصلے کے بعد سے ملک کی وہ تمام طاقتیں جو ملک کی ترقی کے خلاف تھیں اکٹھا ہو گئی ـ طلباء کو روکا جانے لگا ـ عوام سے قانون اپنے ہاتھ میں لے لینے کے لئے کہا گیا ـ امن عامہ درہم بر ہم کرنے کی کوشش کی گئی - آر-یس- یس- اور مارکسٹ جو ایک دوسرے کے خلاف تھے دونوں نے آپس میں ہاتھ ملا لیا ـ چائینا اور امریکہ ہندوستان کی مخالفت میں ایک ساتھ ہو گئے- اور مہان جمہوریت کو ختم کرنے کی پوری کوشش شروع ہوگئی- حد ہوگئی کہ ہندوستان میں اٹل بہاری باجپائی وہی باتیں کرتے ہیں جو پاکستان کے وزیر اعظم

مسٹر بھٹو کرتے ھیں ۔ ملک کی بائیں بازو کی انتہا پسند اور دائیں بازو کی ری۔
ایکشنری جماعتوں نے منظم سازش شروع کردی ۔ ایسے میں حکومت نے وقت
کی نبض کو پہچانا ۔ اور فوری ایمرجنسی کا نفاذ کردیا۔ جسکے لئے میں حکومت
کو مبارکباد دیتا ھوں ۔ جیسا کہ پارلیمنٹ کے ایک سینئر ممبر نے خیال ظاھر کیا ھے
اگر ایسا اقدام بر وقت نہ کیا جاتا تو ملک میں خون کی ندیاں بہجاتیں۔ فوج
اور پولس میں بغاوت کے جذبات ابھار کر جمہوریت کو ختم کرنے کی منظم سازش
کا آغاز ھو چکا تھا ۔ ایسی صورت میں ایمرجنسی کا اعلان کرنا نا گزیر تھا ۔ ایمر
جنسی کے نفاذ سے عوام کو کافی فائدے حاصل ھوئے ۔ سب سے پہلا فائدہ تو یہ
ھوا کہ ملک میں ایک منصوبہ بند ڈسپلن قائم ھوا۔ اسمگلنگ ۔ ذخیرہ اندوزی
اور بلاک مارکٹنگ کے ذریعہ ملک میں پیرلل اکانمی قائم کرنے کی کوشش کی
جا رھی تھی ۔ اس لئے سرکار نے سب سے پہلے اسمگلرس، ذخیرہ اندوزی اور بلاک
مارکیٹنگ کرنے والوں کے خلاف کارروائی شروع کی ۔ اس کارروائی سے قیمتوں میں
اضافہ کا رجحان رک گیا اور ھم دیکھ رھے ھیں کہ ایمرجنسی کے بعد سے قیمتیں
دن بہ دن گرتی جا رھی ھیں ۔ اس کے ساتھ ھی وزیر اعظم نے ۲۰ نکاتی پروگرام
کو رو بہ عمل لانے کا اعلان کیا ۔ جسکو حکومت دیانت داری کے ساتھ عمل میں
لانا چاھتی ھے ۔ اس سے پہلے جو یہ کیفیت تھی کہ مدارس کا بائکاٹ ھو رھا ھے
دفتروں میں عہدہ دار ۶ گھنٹوں میں سے ۲ گھنٹے غائب رھتے ھیں ایسی کئی
برائیاں اس پروگرام کے تحت یک لخت ختم کردی گئیں ۔ معاشرہ میں اور نظم و
نسق میں جو برائیاں پیدا ھو گئیں تھیں انہیں دور کرنے کے لئے یہی نہیں بلکہ
اس سے بھی سخت قدم اٹھایا جاتا تو اسکے لئے ھچکچاھٹ کی ضرورت نہیں تھی۔
اسکے ساتھ ساتھ عوام کے فلاح و بہبود کے کاموں کی طرف بھی دھیان دیا جا رھا
ھے ۔ زمین کے بٹوارے کا کام شروع ھو رھا ھے۔ ان تمام اقدامات سے یہ بھی فائدہ
ھوا کہ سیاسی لیڈروں اور بیوپاریوں کے انداز فکر میں بھی تبدیلی آئی آگئی ۔ جیسا
کہ ھمارے صدر مسٹر بروا نے کہا ھے پرائیویٹ لس اکانمی ھونی چاھئے ۔ اسکے
ستور میں ترمیم ھو سکتی ھے ۔ کیونکہ دستور عوام کے فلاح و بہبود کے لئے ھے۔
وام کی فلاح و بہبود کے راستے میں دستور کی وجہ سے کوئی روکاوٹ پیدا ھوتی ھے
تو اسکو دور کیا جاسکتا ھے۔ میں ایمرجنسی کے نفاذ کا خیر مقدم کرتا ھوں ۔
اس موقع سے فائدہ اٹھاتے ھوئے سماج میں جو اونچ نیچ ھے اسکو دور کرنا چاھئے ۔

Sri Ch Parasurama Naidu (Parvathipuram) —Sir, I am one of those who really felt somewhat agitated on hearing of the declaration of emergency, but I have allowed my feeling to come into the picture and to view the matter under which emergency has been declared No doubt the Alahabad judgment and the immediate happenings to some extent led to the necessity for emergency There has been a deterioration of standards, moral and administrative All these standards are there trying for a remedy for long time Remedy is almost delayed Things have become very nauseating The historic process that had brought about the situation is crying for deterrent remedy It has has
12-00 noon to be viewed by us I look at history not for the mere period of 25 years of independence, not for the period 200 years of British occupation of this country but to see how this country had degenerated to such an extent by foreign invasions Now, everything had come into the modern era We wanted development, we wanted to build up history and the development requiries lot of discipline and a lot of responsibility If we have failed I will put it that there is a collective failure on the entire nationals of this courtry to answer to the needs of ushering in a new society Everywhere in history it was a sort of a violent conversion that had brought about the responsibilities for building up this society In our country there was a unique happening under the leadership of Mahatma Gandhi Truth and nonviolence had been made the means of ushering in a new society He has brought in certain holy methods of fast, of satyagraha, of civil disobedience We have forgotten one thing that Civil Disobedience was only a substitute for the violent revolution. We had to rebel against the foreign country that had been in occupation of our country At that time even the violent and most daring rebellion was justified That was a national duty It was a duty of every citizen The duty is towards construction, towards doing thing in an orderly way Certainly the opposition and also every citizen has a right to point out and expose the wrongs of the administration If we do not do it, we will be failing in our duty It was also a constructive contribution to the better administration of our country. Criticism does not mean destructive things and methods, but what have come in? Dharna has come in, wrongful confinement of the official personnel has come in, corruption to the core has entered I don't confine it to the officials but there are non-officials also. We cannot say that we are free from it. If we say we are free from it we are really hypocritical This has overtaken like a Octopus. Every day it is going out. We are crying against it but no action is possible, because of the normal democratic process The other day I went to the General Hospital and the T B. Hospital.

The R M O has complained that a peon had slapped an officer He was dismissed but within the next 10 days he was reinstated, and before the very officer That is the state in which our administration is going on Late Rajendra Prasad had said that the citizens of this country had all rights, rights and privileges privileges and no duties and discipline There lies the entire defect It is not as though everything is all right It is not as though everything is not all right we are here We are not having the remedy of emergency Therefore, I do feel and I support the imposition of emergency There is every justification for it, but the justification will have to be still justified by the purpose and by proper implementation by prevention of the abuse The hon. Chief Minister has really assured us that there will be no abuse Yet, I say that within my knowledge an instance had come wherein already it is sought to be used in an abusive way I have brought it to the notice of the Chief Minister I am sure he is a man who will not tolerate but still these are things which caution us Democracy is not killed. I do not agree. After all we are within the constitutional process. Emergency is invoked by the innovation of the constitutional provision and the very fact that we are here to-day, sitting and discussing the whole thing is a proof positive of the existence of democracy still Press is one of the greatest organs of democracy We do require Press freedom. The imposition of the censorship is too rigid We have to point out that it is not necessary After all demurring voices of a few persons do not really bring the House down Some of these things will have to be rectified in course of time You see how democracy is functioning in Britain, the month of democracy There is a British Commonwealth of Nations where democracy is functioning at the highest level. In Canada, in Austrilia and in all those countries the opposition, the Trade Unions are functioning effectively and are fighting for the rights It is being done in the most constitutional, orderly manner. It is not by burning of buses, or burning of houses or it is not by beating of Legislators has had happened during the separatist agitation. We have seen it at the top-most how people with different opinions had been treated, All these methods are not proper methods.

All these methods are not the proper methods. As Mahatma Gandhi said that civil disobedience does not mean, intimidation of persons and it does not also mean violence or man handling of persons. I have to congratulate the Government for dissolving the students' unions. I have to suggest that even Teachers' Unions should also be dissolved In the Examination Hall, if a techer does not allow a student to malpractice, then see the fate of the techer, he is beaten or murdered This should not be tolerated Now the best thing is declaration of emergency. Trade Unions are coming themselves and they 12-10 p

have to become the masters of the situation. I know some times Ministers are expresing helplessness as against bureacracy's refusal of policies of the Government. Unless you use these emergency provisions even against them, there is always danger to the democracy.

With these few words, supporting the motion, I resume my seat.

శ్రీ కె. కె వి ఎస్ రాజు (యలమంచిలి) :—అధ్యక్షా, ఈ ఎమర్జన్సీని ఎందుకు అమలు పరచవలసి వచ్చిందనే విషయం గురించి నా ముందు మాట్లాడిన సోదర సభ్యులు చెప్పారు ముఖ్యంగా ఈ ఎమర్జన్సీ పిరియడ్‌లో కొంత సాహసోపేతమైనటువంటి పరిపాలన సాగించాలని నేను కోరుతున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చి 27 సంవత్సరములైనప్పటికీ సామాన్య మానవుని బ్రతుకు తెరువు, జీవితాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉంది కాని ఏమీ జరుగలేదు దేశంలో ఉన్నటువంటి కొన్ని ప్రత్యేక శక్తులు అడ్డు తగలడంవల్ల వారి పరిస్థితి మెరుగు పడలేదు. కాంగ్రెస్ పార్టీ రూపొందించినటువంటి కార్యక్రమాలు సక్రమంగా నిర్వర్తించకుండా ఏవో అలజడులు సృష్టించి ఎప్పటికప్పుడు అనవసరమైన పరిస్థితులు కల్పించిన సంఘటలున్నాయి చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను ఎజిటేషనులు చేయించి కూలద్రోయడం మితిమీరిపోయింది. దేశంలో ఏమి చేసినా అడ్డులేని పరిస్థితులు కొంతమంది నాయకులు తీసుకొని వచ్చారు. అటువంటి పరిస్థితులలో ఈ ఎమర్జన్సీ పెట్టడం చాలా హర్షదాయకమైనటువంటి విషయం ఈ ఎమర్జన్సీని అవకాశంగా తీసుకుని ఈ సంఘంలో ఉన్నటువంటి కొన్ని దుష్టశక్తులను రూపుమాపినప్పుడే ప్రజలకు దీనివల్ల లాభం తెలుస్తుంది అప్పుడు వారు సంతోషిస్తారు. ఎమర్జన్సీ వల్ల ఇటువంటి ఫలితాలు కలిగాయని ప్రజలకు చెప్పడానికి వీలౌతుంది కొన్ని తరాలబడి ప్రజలను పీడించి, బ్లాక్ మార్కెట్లు చేసి ఆస్థులు గడించి సంఘంలో వారు పెద్ద మనుష్యులుగా చెలామణి అవుతున్న సంఘటనలు ఉన్నాయి. ఈ ఎమర్జన్సీ పిరియడ్‌లో చట్టబద్ధమైన పరిపాలనా యంత్రాగాన్ని రూపొందించి దానికి నీతి నిజాయితీ పరులైన వారిని ఒక కమిటీగా వేసి లేకపోతే అజమాయిషి సంఘాలుగా వేసి ఇదివరకు వారి ఆస్థి ఎమిటి, ఈ 25 సంవత్సరాల నుంచి ఎలాగ పెద్దవాడు అయ్యాడు ఏవిధమైన పరిస్థితులలో సంపాదించాడు అనే అంకెలు సేకరించి అది ప్రభుత్వ పరం చేసినప్పుడే సంఘం సంతోషిస్తుంది. అప్పుడు ఈ బ్లాక్ మార్కెట్లను అరికట్టి సంఘాన్ని బాగు చేసింది ప్రభుత్వమేనని ప్రజలు సంతోషిస్తారు. స్మగ్లర్సు తాలూకు ఆస్థులు కాన్ఫిస్కేట్ చేస్తున్నట్లు పత్రికలలో ప్రకటించారు. సంఘంలో ఈ రోజున పెద్దవాళ్ల క్రింద చెలామణి అవుతున్నవారు కూడా సంఘద్రోహులని మనవిచేస్తున్నాను. కాబట్టి వారిమీద కూడా నిఘావేసి ఈ ఆస్థులను ప్రభుత్వపరం చేయాలని కోరుతున్నాను, ఒక్క వర్తకులమీదే కాకుండా గవర్నమెంటు సర్వీసులో ఉన్నటువంటి గెజిటెడ్ ఉద్యోగులమీదకూడా నిఘా వేయాలి, ఆ ఉద్యోగికి అంతకుముందున్నటువంటి [illegible] ఏమిటి, అతని ఆస్థి ఏమిటి అనేవి పరిగణనలోనికి తీసుకొని అట్టివారిమీద

కేసులు పెట్టాలి వారు కోర్టులకు పోతే నెగ్గవచ్చు ఆ అవకాశం కలుగజేయకుండా వెంటనే ఉద్యోగంనుంచి తొలగించి ప్రభుత్వం ఆ ఆస్తులను తీసుకోవాలి అలాగ చేస్తే సంఘం హర్షిస్తుంది. అలాగ చేస్తే ఈ ఆర్డినెన్సు ముఖ్యోద్దేశం సామాన్య మానవులకు తెలుస్తుంది. అప్పుడే మనం చేయగలిగామని చెప్పుకొనడానికి అవకాశం ఉంటుంది. దేశాన్ని కొన్ని శక్తులు పాడుచేస్తూ ఉంటే వాటిని అరికట్టేందుకు ఈ ఆర్డినెన్సును పెట్టామని చెబితే లాభంలేదు ఇది ఆచరణలో పెట్టాలి. దీనివల్ల ఈ అభివృద్ధి తీసుకొని వచ్చామని ప్రజలకు మనం నిరూపణ చేయవలసిన అగత్యం ఉంది. శ్రీ వెంగళరావుగారు ఏదైనా సాహసంగా చేసే స్వభావం గలవారు కాబట్టి మీరు దీనిని సాహసంగా చేయగలరు. ప్రభుత్వాలను కూడా స్థంభి పజేసే సంఘటనలు కూడా కొన్ని జరిగాయి. అలాగ జరుగుతాయని ప్రతి ప్రభుత్వానికి, ప్రతి నాయకునికి భయముంది. పదవి ప్రధానంకాదు ప్రజల శ్రేయస్సు ప్రధానం ఈవేళ పదవి ఉండవచ్చు లేకపోతే లేదు, దేశంలో కొన్ని మార్పులు తీసుకొనివచ్చి దుష్టశక్తులను అరికట్టి భావి తరాలవారికి బాటవేసి చేయవలసిన అగత్యం ఉంది దానికి నీతి, పట్టుదల, సాహసం కలిగిన మనుష్యులు కావాలి. కాబట్టి మీరు అలాగ చేయగలరని నాకు నమ్మకంఉంది. మీరు అటువంటి కార్యక్రమాలను చేపట్టి దేశంలోని అన్ని రాష్ట్రాలకంటె ఆదర్శప్రాయమైన రాష్ట్రంగా చేయాలని కోరుతున్నాను. తరువాత ఈ ఉద్యోగస్థులను కొంతమందిని మీరు నియమిస్తున్నారు ఈ ప్రభుత్వ యంత్రాంగం సక్రమంగా నడుస్తున్నదా, ఆఫీసులకు సక్రమంగా వెళుతున్నారా లేదా అని అజమాయిషి చేయాలి. ఆ అజమాయిషి చేసే అధికారులు నీతి నిజాయితీ గలవారై ఉండాలి అవినీతిపరులను కూడా చేయడం జరిగింది. వారిపేర్లు ఇక్కడ చెప్పడం మంచిదికాదు అనే ఉద్దేశంతో చెప్పడంలేదు కాబట్టి అటువంటివారిని వేయకుండా మంచివారిని అజమాయిషిగా వేయాలని కోరుతున్నాను ఈ అమెంటుమెంటును హృదయపూర్వకంగా బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ భాస్కరరావు (కంకిపాడు) :—అధ్యక్షా, ప్రస్తుతం మనముందున్నటువంటి కాన్‌స్టిట్యూషన్ అమెండుమెంటును నేను బలపరుస్తున్నాను. కేవలం ఇటీవల కారణాలే ఈ ఆర్డినెన్సు రావడానికి ప్రధానం వహించాయని నేను అనుకోవడంలేదు. గత 27 సంవత్సరాలుగా సమాజంలో ఉన్నటువంటి స్వేచ్ఛా విహారం గడకట్టుకొని పోయిన అనంతరం చిట్టచివరకు ఈ పరిస్థితులు వచ్చాయని గమనించవలసి ఉంటుంది ముఖ్యంగా ప్రజాస్వామ్యం, సమాజవాదం, సెక్యులరిజమ్ అనే మూడు ప్రధానమైన 12-20 p
సిద్ధాంతాలమీద మన కార్యక్రమాలు నడుస్తూ వస్తున్నవి. ప్రజాస్వామ్యానికి పార్టీలు ప్రధాన అంగాలు. పార్టీలు ఆర్థిక, సాంఘిక కార్యక్రమాలకు పరిమితమై ఉండాలి. అయితే యీ దేశంలో ఏర్పడిన పార్టీలన్నీ యీ కార్యక్రమాలమీద ప్రణాళికాబద్ధంగా ఏర్పడినవా? లేక, వాటిని అధిగమించి ఇతరత్రా స్వేచ్ఛా విహారానికి తావు ఇచ్చే గడిగినటువంటి పద్ధతులు కూడ యీ పార్టీల ప్రణాళికలో ఇమిడి ఉన్నవా? అన్నది చాలా పరిశీలనాత్మకమైన విషయము. బహుశా మొట్టమొదటిసారిగా భారత దేశంలో

అంతరంగికమైన పరిస్థితుల ప్రభావంవల్ల ఏర్పడినటువంటి యీ ఎమర్జెన్సీ యీ ఆర్డినెన్స్ యీ విషయాలను చర్చించటానికి ఒక అవకాశం ఇచ్చిందని నేను భావిస్తున్నాను పార్టీలు తమ ప్రణాళికలద్వారా, తమ నియమ నిబంధనలద్వారా ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నవి. అయితే ఆ నియమ నిబంధనలు క్రమబద్ధంగా ఉన్నవా, క్రమరహితంగా ఉన్నవా అన్నది పరిశీలించవలసిన బాధ్యత ఇంతకుపూర్వం సక్రమంగా తీసుకోబడలేదని నేను అనుమానిస్తున్నాను ఇకముందు అయిన-యీ పార్టీలు ఏ ఉద్దేశ్యముతో, ఏ సక్రమమైన పంథాలో, ఏ క్రమశిక్షణాయుతమైన పద్ధతులలో నడవటానికి ఉద్దేశించినవో తెలుసుకొనటం మంచిది. దానికి కావలసిన యంత్రాంగం కూడ ఒకటి భారతదేశంలో ఉండటం మంచిది రాజ్యాంగ పద్ధతులను అధిగమించటానికి ప్రయత్నం చేసేటటువంటి విధానాలు, కార్యక్రమాలు, ఆచరణలు ఆ పార్టీల ప్రణాళి లో పొందుపర్చబడినా, అట్లాంటివాటిని వెంటనే అదుపులో పెట్ట గలిగినటువంటి ఒక యంత్రాంగం భారతదేశంలో విధిగా ఉండవలసిన అవసరం ఉంది అని యీనాడు మనం ఒక ఆలోచనకు రావటానికి అవకాశం ఏర్పడింది ఇపుడు మనకు ఉన్నటువంటి వాక్ స్వాతంత్ర్యము, సభాస్వాతంత్ర్యము, మనకు ఉన్నటువంటి పత్రికా స్వాతంత్ర్యము ఒక క్రమపద్ధతిలో నడుస్తున్నవా? నడవటంలేదా? నడవక పోవటంవల్ల యీ ఆర్డినెన్స్ అవసరం ఏర్పడిందా? ఇట్లా నడపటంలో ప్రభుత్వం ఎక్కడైనా విఫలము అయినదా?—ఈ విషయాలన్నీ మూల విషయాలుగా మనం పరిశీలించివలసి ఉన్నది. పార్టీలు ప్రజాస్వామ్యానికి ముఖ్య అంగాలు అయినప్పటికీ పార్టీలు సక్రమమైన పంథాలో నడిచాయా-అన్నది మనం ముఖ్య అంశముగా తీసు కొందాము ఈనాటి పార్టీల వ్యవస్థ గురించి చెబుతాను మనం కొన్ని సంవత్స రాలుగా యీ పార్టీలయొక్క వ్యవస్థను చూస్తున్నాము పార్టీలు తాము కట్టుబడిన విధానాలను మాత్రమే, ఆ సభ్యులు అనుసరిస్తున్నారా? ఆ పార్టి టికెట్‌పైన ఎన్నికైన సభ్యులు ఆ కార్యక్రమాలకు మాత్రమే పరిమితమై ఉన్నారా, లేదా, అన్నది మనకు చర్చనీయాంశమైన విషయము. మనం అనేక పర్యాయాలు చూశాము ఒక పార్టి టికెట్‌మీద ఎన్నికైన సభ్యులు అవకాశవాదం కోసం, అవసరంకోసం, పదవీ వ్యామోహం కోసం ఆయారాములు గయారాములుగా—ఇతర పార్టీలోకి మారిన ఘటనలు మనకు తెలుసును. ఆ రకంగా ప్రజలచేత ఎన్నుకోబడినటువంటి పద్ధతి మరచిపోయి ఎన్నికైన టికెట్‌ను కూడ మరచిపోయి ఆ పార్టీ ప్రణాళికను మరచి పోయి మరొక పార్టీలోకి దూసుకుపోయిన ఘటనలు కూడ మనం చూశాము. దానిని బట్టి మనకు తేలినది ఏమిటంటే—యీ ప్రజాస్వామ్యం మరి ఎక్కువ స్వేచ్ఛకు కారణము అయినదేమోనని మనం బాధపడ్డాము. ఏ పార్టి కూడ తన సభ్యులను సరైన నియంత్రణలో ఉంచగలిగింది అని చెప్పటానికి తగిన ఆధారాలు కనుపించలేదు. దీనికి రూలింగ్ పార్టి కారణమా, మిగతా వ్యతిరేకపక్షాలు కారణమా—అన్న మీమాంస మనకు యీనాడు అవసరంలేదు. ఒక పార్టి టికెట్‌పైన ఎన్నికైనవారు ఇతర పార్టీలకు షిఫ్ట్ అయ్యే అవకాశాన్ని రద్దు చేయటానికి కావలసిన ఒక చట్టం కూడ తేవాలని పార్లమెంట్‌లో ప్రయత్నాలు జరిగాయి కాని అది ఇంతవరకు జరగలేదు. ఈ ఆర్డినెన్స్ ద్వారా మనం దానిని పునరాలోచన చేసుకోవలసిన అవసరం ఉన్నది. - ఏది.

ప్రజాస్వామ్యము ? ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ పరిమితులు మనకు ఉన్నవి ? ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలు, అభ్యుదయయుతమైన కార్యక్రమాలు అమలుజరప టానికి ఏ పద్ధతులు అనుసరించాలి—అన్నది మనం ఆలోచన చేసుకొని పార్టీలయొక్క వ్యవస్థను క్రమబద్ధమైన వ్యవస్థను రీ ఆర్గనైజ్ చేయటము, అక్రమమైన పద్ధతులు అనుసరించగలిగిన పరిస్థితులను మనం ఎవాయిడ్ చేయటానికి ప్రయత్నం చేయటము— యీ రెండూ ఒక నియంత్రణద్వారా జరిగినట్లయితే అట్లాంటి ఆర్డినెన్స్‌యొక్క అవ సరమే ఉండదు అని నేను అభిప్రాయపడుతున్నాను ఏమైనప్పటికీ—గతంలో ఉన్నటు వంటి స్వేచ్ఛ చాలామంది సక్రమంగా వినియోగించుకొన్నప్పటికీ—కొంతమంది అక్రమంగా వినియోగించుకొన్న ఘటనలు కూడ మన దృష్టిలో ఉన్నవి గాంధీజీ హత్యనాటి నుండి యీనాటివరకు జరిగినటువంటి అనేక పరిణామాలు, దేశంలో స్వేచ్ఛా విహారానికి విచ్చలవిడితనానికి, జాతీయ నాయకులను అప్రతిష్ఠ చేయటానికి పార్టీ నాయకులను అప్రతిష్ఠ చేయటానికి జరిగిన అనేక సంఘటనలు మనం తరచినట్ల యితే ఒక పెద్ద ఉద్గ్రంధము అవటానికి అవకాశం ఉంది. అందుచేత యీ ఆర్డినెన్స్ ఇట్లాంటి అవకతవకలు పోగొట్టటానికి ప్రజలు, పార్టీలు పత్రికలు ఏ క్రమపద్ధతు లలో నడవటానికి అవకాశం ఉండాలో తిరిగి ఆలోచించుకోటానికి ఒక అవకాశం ఇచ్చిందని నేను అభిప్రాయపడుతున్నాను. ఈనాడు యావత్‌జాతిలో—యీ ఆర్డినెన్స్ వల్ల ఎంతో కొంత స్వేచ్ఛముకుళింపబడింది, సంకుచిత పర్చబడింది అని అనుకొనే వాదోపవాదాలు లేకపోలేదు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో 27 సంవత్సరాల గత చరిత్ర మనం పరిశీలించినపుడు మనం ఎన్నో అభ్యుదయ కార్యక్రమాలు తలపెట్టినపుడు అడ్డువచ్చిన శక్తులను చూసినట్లయితే—లేక—తెల్లవారుపాటికి ధనవంతులై మేడలు కట్టి, మిద్దెలు కట్టి ఆ డబ్బుతో రాజకీయ యంత్రాన్ని నడపాలని ప్రయత్నం చేసిన శక్తులు చూసినట్లయితే—మనం గతంలో చేసిన పొరపాట్లు ఇకముందైనా చేయకుండా ఉండాలనే పద్ధతి ప్రభుత్వానికి రావాలి ప్రజలకు రావాలి, పార్టీలకు కూడ రావాలని మనవిచేస్తున్నాను. ఆ దృష్టితో పరిశీలన చేసినప్పుడు యీ ఆర్డినెన్స్ ఒక కొత్త దృక్పథాన్ని ఒక కొత్త ఆలోచనను పొందటానికి, గత అనుభవాలను పునఃపరిశీలన చేసుకొని సరైన క్రమపద్ధతిలో నడిచే సమాజాన్ని నిర్మాణం చేయటానికి కావలసిన వ్యవహారాలను సరిదిద్దుకోటానికి ఉపయోగపడుతుందని అభిప్రాయపడుతున్నాను ఈ ఆర్డినెన్స్‌ను నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. జైహింద్.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి (గూడూరు) :— అధ్యక్షా, ఈనాడు మన దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడింది. ఆ అత్యవసర పరిస్థితి ఏర్పడంకూడ అవస రమని నేను అభిప్రాయపడుతున్నాను. ఎందువల్లనంటే — ప్రజాస్వామ్య పద్ధతులలో ఎన్నికైనటువంటి శాసనసభలను రద్దు చేయాలని ఆందోళన ప్రారంభమైన తర్వాత— ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైనటువంటి ప్రధానమంత్రి మొదలుకొని మంత్రులవరకు— ఆందోళనవల్ల—దిగిపోవాలనే ఉద్దేశ్యం ప్రబలిన తర్వాత—ప్రజాస్వామ్య పద్ధతులకు కట్టుబడి దేశం ఉండాలంటే కొంతకాలం అయినా అత్యవసర పరిస్థితి ఉండటం అవ సరమని నేను భావిస్తున్నాను. అంతేగాక—ప్రజాస్వామ్యంమీద నమ్మకం ఉన్నటువంటి

పెద్దలు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైనటువంటి ప్రభుత్వానికి మిలటరీ ఎదురు తిరగబడాలని, పోలీసు తిరగబడాలని ప్రకటన చేసిన తర్వాత తప్పనిసరిగా యీ అత్యవసర పరిస్థితి అవసరం అనిపిస్తున్నది ప్రజాస్వామ్యం మనుగడకే కొంతకాలం యీ అత్యవసర పరిస్థితి ఏర్పడటం అవసరం అని కూడ అనిపిస్తున్నది

12-30 p.m. కొంతకాలం పరిస్థితులు బాగు పడిన తరువాత జనార్దనరెడ్డిగారి ఆ కాంక్ష ప్రకారం తప్పకుండా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రతి వ్యక్తికి ఉండాలని ప్రజాస్వామ్యంలో మూడు పూవులు ఆరు కాయలుగా విలసిల్లాలని కోరుకొనే వాళ్లలో నేను మొదటి వాడినని మిత్రులు జనార్దనరెడ్డిగారికి మనవి చేస్తున్నాను అత్యవసర పరిస్థితి ఏర్పడిన తరువాత ధరలు కొంత తగ్గుముఖం పట్టినాయనేది గ్రామాలలో స్పష్టంగా కన్పిస్తున్నది, క్రమశిక్షణారాహిత్యం కూడ కొంతవరకు నివారింప బడిన దనేది పట్టణాలలో, గ్రామాలలో కనిపిస్తున్నది ఎంతదూరం దీనిని పరిమితం చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ఆలోచించాల్సిన అవసరం యున్నది. ఆంతరంగిక భద్రతా చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పరిస్థితులలో కూడ మిస్‌యూజ్ చేయము అని హామి యివ్వాల్సిన అవసరం కూడ యున్నది కేవలం రాజకీయమైన, వ్యక్తిగతమైన కక్షలకు దీనిని ఆయుధంగా ఉపయోగిస్తే మాత్రం మరల ప్రమాదం ఏర్పడే అవకాశం కన్పిస్తున్నది. ఎబ్యూజ్ ఆఫ్ పవర్స్, మిస్‌యూజ్ ఆఫ్ పవర్స్ అనేది ఏ మాత్రం పనికి రాదని స్పష్టంగా ప్రభుత్వ దృష్టిలోకి తీసుకోవలసిన అవసరం యున్నదని మనవి చేస్తున్నాను ఈ రాష్ట్రి శాంతి భద్రతలు బాగా కాపాడ బడుతూ ఉన్నాయి. ప్రజలలో క్రమశిక్షణ బాగా ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నది ఎలాంటి ఆందోళనలు లేవు. మిగిలిన రాష్ట్రాల పరిస్థితులు వేరు. మన రాష్ట్రి పరిస్థితులు వేరు మన రాష్ట్రం ఖచ్చితంగా అమలు జరపాల్సిన అవసరం కూడ లేదు. పత్రికా స్వాతంత్ర్యం, వక్తి స్వాతంత్ర్యం కాస్త లిబరల్‌గా ఉంటే బాగా ఉంటుందని రాష్ట్రి ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఖచ్చితమైన ఆదేశాలు కేంద్ర ప్రభుత్వం కొన్ని రాష్ట్రాలలో అవసరం అనుకొన్నది. అది దేశ వ్యాప్తంగా యిచ్చి ఉండవచ్చు. కాని రాష్ట్రి ప్రభుత్వ పరిధిలో ఉన్నంత వరకు కాస్త స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రసాదించాలి. పత్రికా స్వాతంత్ర్యం ఉంటే బాగా ఉంటుంది. ఈ శాసన సభ్యులు వెలిబుచ్చే అభిప్రాయాలు పత్రికలలో రాకుంటే న్యాయం కాదేమోనని నా అభిప్రాయం మనవి చేస్తున్నాను. ఇద్దరు కౌన్సిల్ సభ్యులు, ఒక అసెంబ్లి సభ్యుడు అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేయబడి జైలులో ఉన్నారు. వారి ముగ్గురివల్ల యిక్కడ పెద్ద అపకారం రాష్ట్రి ప్రభుత్వానికి గాని మరొకరికి గాని జరిగింది అంటే సమ్మతం నాకు కనిపించడం లేదు. ఆ ముగ్గురిని వెంటనే విడుదల చేసి రాష్ట్రి ప్రభుత్వం హుందాతనాన్ని ప్రకటించాలి. ప్రజాస్వామ్య దేశంలో ప్రజా ప్రతినిధులుగా ఉన్నటువంటి వ్యక్తులు ఎక్కడైనా అపకారం చేసి ఉంటే నిర్బంధించడం మంచిది గాని అటువంటిది లేనప్పుడు వాళ్లను విడుదల చేయడం మంచిదని సూచన చేస్తున్నాను ఇక్కడ ఓంకార్‌గారిని, అక్కడ కౌన్సిల్‌లో జాపూడి యజ్ఞనారాయణ గారిని, మల్లికార్జునరావుని విడుదల చేస్తే బాగా ఉంటుంది. ఏదైనా తప్పు చేసినా, లేక

ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ప్రయత్నం చేస్తే నిర్బంధిస్తే బాగా ఉంటుంది ఇప్పుడు విడుదల చేస్తే మంచిది. 20 పాయింట్స్ ఫార్ముఁలా ప్రతి ఒక్కరికి ఆమోద యోగ్యమైనది తప్పకుండా వెంటనే అమలు జరపాల్సినది వీకర్ సెక్షన్స్‌కు సంబంధించి ఇళ్ల స్థలాలు 27 సంవత్సరాలు అయినా యిప్పటి వరకు అందజేయలేక పోతున్నాను లాండ్ ఎక్విజిషన్ పెద్ద సమస్యగా తయారైంది లాండ్ ఎక్విజిషన్ ప్రొసీజర్ సింప్లిఫై చేసి త్వరత్వరగా యిచ్చే అవకాశం చూడాలి ఇంతకుముందు యిస్తున్నటువంటి హట్ గ్రాంట్స్ యిప్పుడు సమాప్తం చేశాము, పునరాలోచించి వెంటనే వీకర్ సెక్షన్స్‌కు సంబంధించిన యిళ్ల స్థలాలు కేటాయింపే కాకుండా హట్ గ్రాంట్స్ కూడ మంజూరు చేయాలని కోరుతున్నాను. ఇందిరాగాంధి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసం ప్రతి పక్షాలలో ఉంటే చాల మంది వ్యక్తులకు ఉన్నదని అంటు న్నాను వారు తీసుకొన్న మెజర్స్‌ను సంపూర్ణంగా సమర్థిస్తూ ఉన్నాను. ముఖ్యంగా 20 పాయింట్ ఫార్ముల్యాలాకు పూర్తి సహకారం, సానుభూతి సమర్థన మాపక్షాన ఉన్నది. కేవలం వక్తిగత స్పర్థలకు గ్రూప్ రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలి. ఎబ్యూజ్ అఫ్ పవర్స్, మిస్‌యూజ్ ఆఫ్ పవర్స్ నెట్టిపెట్టి సహకార సంఘాలకు సంబంధించిన విషయాలలో, మార్కెటింగ్ సంఘాలకు సంబంధించిన విషయాలలో, మరొక చిల్లర రాజకీయాలలోకి గ్రూపులకు, వ్యక్తులకు అతీతంగా వ్యవహరించాలని సూచన చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి (దొమ్మత్) · — అధ్యక్షా, దేశంలో ప్రకటించబడిన అత్యవసర పరిస్థితి ప్రకటనపట్ల ముఖ్యమంత్రిగారి ప్రతిపాదనను బలపరుచుకుంటూ కొన్ని విషయాలు మనవిచేయదలచుకొన్నాను ఈ దేశంలో ఉన్నటువంటి ఆకలి, నిరుద్యోగం, పేదరికం, అధిక ధరలు వీటన్నిటికి పరిష్కార మార్గం సోషలిస్టు సమాజ స్థాపన మాత్రమేనని భారతజాతి ఏ నాడో నిర్ణయం తీసుకొన్నది. ఈ నిర్ణయం గిట్టనటువంటి శక్తులు, పార్టీలు మనదేశంలో చాల ఉన్నాయి ఈ నిర్ణయం, ఈ కార్యక్రమం ప్రజాస్వామ్య పద్ధతులద్వారా జరపాలి, ఈ సమాజ స్థాపన జరుపుకోవాలి అనుకోవడం, ఆ ప్రజాస్వామ్యాన్ని ఉపయోగించుకొని ఈ కార్యక్రమాన్ని రెచ్చ గొట్టాలి అనే శక్తులు, పార్టీలు మనదేశంలో ఉన్నటుపంటి సంగతి మనకు తెలిసినదే 1971 లో వివిధ పార్టీలు మధ్య గ్రాండ్ ఎలయన్స్ అవి జరిగింది. 1971 లో 1974లో ఉత్తరప్రదేశ్, ఒరిస్సా తదితర రాష్ట్రాలలో జరిగిన ఎన్నికలలో ప్రజా స్వామ్యాన్ని ఉపయోగించుకొని ఈ కార్యక్రమానికి తూట్లు పొడవాలని తీవ్రమైన ప్రయత్నాలు ఈ పార్టీలు, ఈ వ్యక్తులు చేసిన సంగతి మనకు తెలుసు. దానిలో విఫలం చెందింది ప్రజలమీద విశ్వాసం నశించి, అన్‌కాన్‌స్టిట్యూషనల్ మెథడ్స్, అన్‌పార్లమెంటరీ మెథడ్స్‌ద్వారా సోషలిస్టు సమాజ స్థాపన కార్యక్రమానికి భంగం కలిగించుతాము వెనక్కు త్రిప్పగలుగుతాము అనే నిర్ణయానికి వచ్చి ఈ పద్ధతులు అవలంభిస్తున్న సంగతి నేను మనవి చేయదలచుకొన్నాను. గుజరాత్‌లో చూశాము. ధరలు పెరుగుతున్నాయి అన్నారు ఆ సెంబ్లీలను డిసాల్వ్ చేయమన్నారు. ఆదేమాట బీహారులో అన్నారు, అంతేకాకుండా యింకా తీవ్రమైన హింసాపద్ధతులు

కూడ దిగిన సంగతి తెలుసు ఎ.ఎన్. రే హత్యా ప్రయత్నం. ఇందిరాగాంధి గారి పైన హత్యా ప్రయత్నం. ఎల్. ఎన్ మిశ్రాగారిని హత్య చేయడం, సైన్యాన్ని ఎదురు తిరగమని చెప్పడం, యిటువంటి అనేక చట్ట వ్యతిరేకమైన చర్యలకు వారు పూనుకొన్న సంగతి తెలుసు. వీటికితోడు విదేశీ డబ్బు, విదేశీ శక్తులు కూడ ఉన్న సంగతి పత్రికలలో పార్లమెంటులో వచ్చిన సంగతి మనకు తెలుసు. అదే సమయంలో ప్రజాస్వామ్యం అని ఘోష పెడుతున్నటువంటి వారికి ఆశ్చర్యం కలుగుతుంది. జమాతి ఇస్లామి ఆర్ ఎస్.ఎస్ రెండుపక్షాలు ఏకంకావడం, ప్రజాస్వామ్యం మీద విశ్వాసం లేనటువంటి ఆనందమార్. నక్సలైట్స్ ఒకటి కావడం. వీరంతా దేశంలో ప్రజాస్వామ్యమునకు ముప్పు కలిగించడానికి ప్రయత్నం చేయడం, వీళ్ళకు రాజకీయ పార్టీలు, బి ఎల్ డి. కాంగ్ (ఒ) స్వతంత్ర పార్టీ యివన్ని తోడ్పడడం మనకు తెలుసు ఈ నాడు ఏదైతే జరిగిందో అది కేవలం ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి మాత్రమే తీసుకొన్న చర్య అని మనవి చేయదలచుకొన్నాను. కొంచెం ఆలస్యంగా జరిగిందని నా అభిప్రాయం ఇంతకన్న ముందుగానే ప్రకటించవలసి ఉండె. దేశంలో పరిస్థితులు యింతదూరం చెడిపోకుండా ఉండేవి పరిస్థితులు త్వర త్వరగా బాగుపరచడానికి అవకాశం ఉండేదని మనవి చేస్తున్నాను కొంతమందికి ప్రత్యేకంగా నెహ్రూ ఫామిలిని తిట్టడం అలవాటు ఫాషన్‌కూడ అయినట్లు అక్కడక్కడ కనిపిస్తున్నది. ఆ ఫామిలి మీద మోజు ఉండి ఆ ఫామిలిలో పుట్టినవారు ఎవరా అని పైకి తీసుకువచ్చి నెహ్రూను మనదేశానికి ప్రధానమంత్రిని చేసుకోలేదు అయన దేశానికి చేసిన సేవ దేశ స్వతంత్రం కోసం జరిపిన పోరాటంలో ఆయన చూపిన త్యాగం, ఆయనకు ఉన్న భావాలు, ప్రజల పట్ల ఆయనకు ఉన్న ప్రేమ వీటన్నిటివల్లనే ప్రజలంతా ఆయనను నాయకుడిగా ఎన్నుకొన్నారు. తప్పితే ఈ ఫామిలిలో వారు కావాలని చేసినది కాదని మనవిచేస్తున్నాను ఈ దేశాన్ని సామాజికంగా, పారిశ్రామిక రంగంలో, వ్యవసాయ రంగంలో అనేక రంగాలలో గత 27 సంవత్సరాలనుంచి జరిగిన బ్రహ్మాండమైనటువంటి అభివృద్ధికి అనేక కారణాలతో పాటు, ప్రధాన కారణంగా శ్రీ శ్రీ. జవహర్‌లాల్ నెహ్రూగారి నాయకత్వం అనేది మరచిపోకూడదని మనవిచేస్తున్నాను. భారతదేశంలో అశేష ప్రజానీకం ఇందిరా గాంధిని నాయకురాలిగా ఎన్నుకొన్నారు నెహ్రూ ఫామిలి అని. నెహ్రూగారి డాటర్ అని కాదు. ఆమెలో ఉన్న గుణగణాలు, ఆమెలో ఉన్న ప్రతిభ ఆమెకు ప్రజానీకం పట్ల ఉన్న ప్రేమ విశ్వాసం. ఈ దేశంలో. సమాజంలో దోపిడి విధానాన్ని నాశనం చేసి సోషలిస్టు సమాజ స్థాపన చేయాలనే కోరిక, ఈ కారణాలవల్లనే ఆమెను నాయకురాలిగా ఎన్నుకొన్నారు గాని ఆమె ఏదో కుటుంబంలో పుట్టి వచ్చినదని కాదనేది తెలిసి ఉండాలి. చాల పెద్దవారు, అశేష ప్రజానీకం యొక్క ప్రేమ విశ్వాసం చూరగొన్న వారుకూడ నెహ్రూ ఫామిలిని తిడుతూ ఉంటారేమో నాకు అర్థం కాదు. 25సంవత్సరాలు జరిగిన గణనీయమైనఅభివృద్ధిని మరచిపోకూడదని మనవిచేస్తున్నాను. ఈ నాడు దేశంలో ఉంటున్న కుల. మత. వర్గ దురభిమానాలకు అతీతంగా ఇందిరా గాంధీ నాయకత్వం ఉంటదని మనవి చేస్తున్నాను. ఎమెర్జెన్సీ అనేది సామాన్య ప్రజల

ప్రజలకోసం వచ్చిందని మనవి చేస్తున్నాను వారి సంక్షేమం కొరకే 20 సూత్రాల పథకం అనేది వచ్చింది బ్యూరాక్రెసీ కొరకు నిన్నటివరకు ప్రివిలేజీలను అనుభవించిన భూస్వాములు, పెట్టుబడిదారులు. ఇతర వర్గాలకొరకు ఎమెర్జెన్సీ రాలేదని చెబుతున్నాను అటువంటి విశ్వాసం ప్రజలలో రావడానికి ప్రయత్నం చేయాలి. ఇప్పటికే అటువంటి ప్రయత్నాలు దేశ స్థాయిలోను రాష్ట్ర స్థాయిలోను జరుగుతున్నాయి ఇంకా జరుగవలసి ఉంది. సామాన్య ప్రజల ప్రగతి కొరకు వచ్చిన ఈ ఎమెర్జెన్సీని బలపరుస్తూ ఇంకా సత్వరంగా చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) — అధ్యక్షా, జూన్ 26 తరువాత కొమ్మ ఊగిందంటే, కొమ్మే కాదు మాను, పేరు కూడా ఊగిందనే పద్ధతిలో ప్రచారం ఏ విధమైన పద్ధతిలో కొనసాగుతున్నది మనం చూస్తూనే ఉన్నాం. రోజూ మనం వింటున్నాం. వెనక రాజుల కాలంలో వారి దయా దాక్షిణ్యాలు సంపాదించుకోడానికి కొమ్మ ఊగిందంటే అంతే కాదు, మాను ఊగిందనే వారు. ఇప్పుడు అమలులో ఉంటున్న ప్రజా స్వామికంలో కొమ్మ ఊగిందంటే పేరు కూడా ఊగిందనే అలవాటు మనం పెట్టుకున్నాం. అట్లా ఉంటేనే ఈ దేశంలో బ్రతకడానికి అవకాశం ఉందనే సూత్రం అర్థం చేసుకుని ఆదేపద్ధతిలో పద్దాం అలహాబాదులో ఇందిరా గాంధీ గారి ఎన్నిక పిటిషన్ తీర్మానమైన తరువాత చెలరేగిన దుమారం ప్రతిఫలమే ఈ ఎమెర్జెన్సీ అనేది ఎవరూ కాదనలేం. ఆ తీర్పు రాకముందు ఇప్పుడు ఏ సూత్రాలు వల్లిస్తున్నామో ఏ ప్రమాదమైతే దేశానికి వస్తుందని అంటున్నామో అటువంటివి ఏమీ కేంద్ర నాయకులు కాని రాష్ట్ర నాయకులు కాని పిల్ల నాయకులు కాని ఎప్పుడూ చెప్పినది లేదు. దేశాన్ని హెచ్చరించినది లేదు. ఇటువంటి ప్రమాదానికి లోను కాబోతున్నాం. దేశాన్ని రక్షించుకోవాలి. కట్టుదిట్టాలు చేసుకోవాలని ఎవరూ అనలేదు. ఇందిరా గాంధీ గారికి వ్యతిరేకంగా తీర్పు వచ్చిన తరువాత చెలరేగిన అలజడిలో ప్రతిపక్షాల వారు కాంగ్రెసు పార్టీ వారు రెండు పొట్టేళ్ళ మాదిరి పాల్గొన్నారు. న్యాయస్థానాల మీద ప్రెషర్ తేవడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. ఈ జగడాల ఫలితమే ఎమెర్జెన్సీ అనుకోవడం తప్పడంలేదు. ఎవరిమీద మనకు ద్వేషం లేదు. సుప్రీం కోర్టు వారు చెప్పిన తరువాత కూడా ఇందిరా గాంధీ గారు రాజీనామా ఇవ్వాలని ప్రతిపక్షాలు అల్లరి చేసాయి. ఆమె పార్లమెంటులో మాట్లాడవచ్చును కాని వోటు చేయడానికి వీలులేదు. వోటు చేయడానికి వీలులేని వారు ఎట్లా రాజీనామా చేయకుండా ఉంటారని ప్రతిపక్షాలు ఉద్యమం తీసుకురావడానికి ప్రయత్నం చేసాయి. దానిని దెబ్బతీయడానికి భారత దేశంలో ఆమె తప్ప ఎవరూ నాయకులు లేరు. దేశాన్ని రక్షించే అర్హత మిగతా వారికి ఎవరికీ లేదు అని ప్రపంచానికి చాటారు కాంగ్రెసువారు, అంత శక్తి, అర్హత కలిగిన ఇందిరా గాంధీ గారు ఇతర దేశాలు దండెత్తి వచ్చి పరిస్థితిలో ఉండే ఎమెర్జెన్సీ ఎందుకు తెచ్చారో అర్థం కావడం లేదు. దేశ స్వతంత్రానికి భగ్నం చేసే కుట్ర జరుగుతున్నప్పుడు ఎవరినో కొద్ది మందిని జైలులో పెడితే

దేశంలో అరాజకం రాకుండా పోతుందా అని ప్రశ్నిస్తున్నాను. పది మంది ఏవో ఉపన్యాసాలు చెబితే వాటి ద్వారానే దేశం అంతా నాశనం ఐపోయే పరిస్థితి వస్తే వారిని జైలులో పెడితే దానితో అంతా అంతరించిపోతుందంటే నమ్మడానికి లేదు ఇంతకు ముందు కూడా ప్రతిపక్షాలు సాయుధ పోరాటాలు చేసాయి. వాటిని ప్రభుత్వం ఎదుర్కొని ఏ విధంగా అణచగలిగిందో మనం చూసాం. కోర్టు మీద ప్రెషర్ తీసుకురావడానికి లక్షలు. కోట్లు ఖర్చు చేసే పరిస్థితి మనం ఎరుగుదుం ఇప్పుడు దేశాన్ని రక్షించడానికి ఎమెర్జెన్సీ కావాలి అంటున్నారు ఎవరు ఔనన్నా కాదన్నా మన నెత్తి మీదకు ఎమెర్జెన్సీ వచ్చిపడింది, పోయేదిలేదు ఇంతకుముందు గౌరవ సభ్యులు మాట్లాడుతూ మన రాష్ట్రంలో అటువంటి పరిస్థితి లేదన్నారు నిజంగా లేదు సంతోషం, రాకూడదని భగవంతుని ప్రార్థించుదాము ఈ అవకాశం తీసుకుని అధికార వర్గం తమ కక్షలు తీర్చుకోడానికి కాని పొట్టలు నింపుకోడానికి కాని—

శ్రీ జె. వెంగళరావు .—ఎక్కడ చేసాం అట్లా ? ఎక్కడైనా చేస్తే అయన అట్లా ఎట్లా మాట్లాడగలడు ?

శ్రీ కె రంగదాసు :—మూడు రోజులక్రితం ఒక అధికారి మరొక అధికారితో ట్రంక్ కాల్‌లో మాట్లాడుతున్నాడు. మీరు చెప్పిన వారు ఇక్కడే ఉన్నారు ఎప్పుడు సెలివిస్తే అప్పుడే అరెస్టు చేస్తాం అంటున్నారు. ఆ ఇద్దరూ అక్కడే ఉన్నారు. ట్రంక్ కాల్స్ మీద అరెస్టుల వ్యవహారం నడుస్తున్నది. పై వారి దృష్టిలో పెరిగి పోవాలనో డబ్బులు లాగాలనో—ఇటువంటి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మనకు సంబంధించి నిజంగా చెప్పుకోతగ్గ ఎమెర్జెన్సీ లేదు కనుక రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహించి ఇంతవరకు అధికారులు ఉదాసీనత వహించిన కార్యక్రమాలు జరిపించడంపై దృష్టి కేంద్రీకరిస్తే కొంత ప్రజలకు ఈ ఎమెర్జెన్సీ ఉపయోగపడుతుంది. ఆ బాధ్యత మంత్రి వర్గం తీసుకోవాలని కోరుతున్నాను 20 సూత్రాలు మాత్రమే కాక మనకు ఇంతకు ముందే ప్రధాన మంత్రి గారు చెప్పిన ఆరుసూత్రాలు—మొత్తం 26 సూత్రాలు ఉన్నాయి. వాటిని పటిష్టంగా అమలు జరిగేట్లు చూడవలసి ఉంది పక్షపాతం లేకుండా, స్వపక్షం అనే భేదం లేకుండా, ఇంతవరకు వ్యవహరించిన విధంగానే వెంగళరావు గారు వ్యవహరించి ఈ రాష్ట్రానికి అప్రతిష్ఠ రాకుండా కీర్తి వచ్చేట్లు చేస్తారని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri A. Sriramulu:—Mr. Speaker, Sir, we are to-day discussing a strictly legal point-an amendment to the Constitution. This is supposed to be the thirty eighth amendment to our Constitution within a period of twenty five years. The United States of America has got a Constitution which has been there for the past two hundred years and practically the number of amendments does not exceed thirteen or fourteen. This very fact indicates that this country is obliged to embark upon piece-meal amendments whenever necessity arises. It very clearly shows that a fresh look into the entire Constitutional frame-work and fabric is absolutely essential. The Emergency provisions that are contained in part IX of our Constitution and particuarly

Art 352 etc Are some special provisions that are there I have studied the constitutions of most of the democratic countries in the world I have not come across such an emergency provisions anywhere in any constitution of a democratic country. The only parallel that we can get is in the constitution of Weimar of Third Reich of Germany and Hitler made use of the very same provisions, the emergency provisions to become a dictator and fascist. This is the history I do not know why the framers of our Constitution borrowed this emergency provision from the Government of India Act of 1935. The Birtishers were very much interested in having or in incorporating a provision of that type as they had done the Government of India Act, 1935 Our elders in the Constituent Assembly with all their wisdom have borrowed this particular provision. I shall read an observation made by an Hon Member of the Constituent Assembly in 1949 wherein this particular emergency provision was discussed.

Sri Kamath, Said.—'I have ransacked most of the constitutions of democratic countries of the world I find no parallel of this chapter of emergency provision in any other constitution of democratic countries in the world. The closest approximation to my mind is reached in Weimar Constitution of the Third Reich which was destroyed by Hitler taking advantage from the very same provision contained in that constitution'. He further went on :

"If this article is passed as it is to-day, the Presedent can very well take advantage to unfair advantage or abuse the power vested in him and proclaim emergency just because he wants to abrogate, set at nought, to nullify, destroy the constitution "

We are talking of subvertial elements Let us remember that a Constitution can be subverted not merely by agitators, rebels and revolutionaries, but also by people in office and by the people in power. This is what Mr. Kamath said long ago in 1949. Today if our Prime Minister should say that there is international disturbance I am very sorry to bring to your notice that there is practicaly no internal disturbance and the so-called reactionery forces do not pose a threat at all I understand her point. There is internal disturbance in her own party. Just to contain that particular reactionary element in her party, this emergency has become necessary This is my understanding and I stand corrected if this understanding is not correct. Not only Mr. Kamath, but another hon. member Mr. K. T. Shah said about the substitution of the term 'Internal Disturbance' for the original expression 'Violence'. It is because in the draft, the word used was "violence" and later Dr. Ambedkar brought forward an amendment and said "Internal Disturbance". So Mr. Shah said this substitution of the term "Internal Disturbance" for the original expression "Violence" fills me with deep concern and misgiving. These are the times not only very difficult to define but the contrast, whatever may be the implication, seems to me to suggest unjustifiable invasion of democratic freedom. The slightest disturbance or the slightest fear of disturbance in the internal management of the

State or any part of, may entitle the President to declare emergency and issue proclamation on that accord These were well founded genuinh fears expressed bp the famous of the Constitution, in the Constituent Assembly and these fears have rightly come true That is why, I am opposed to this piece-meal amendment of the Constitution. There is no point in amending the Constitution so many times Let us look at the fabric and framework of the Constitution. Who formulated this Constitution? Persons elected by a restricted electorate. The voters had a qualification in those days-either one must be a property demand or one must have had the minimum educational qualificationl i e, Matriculation These were the voters who elected the members of the Constituent Assembly in 1946 I say this Constituent Assembly is of a restrictive representative capacity. The members who sat in the Constituent Assembly barely represented 20% of the population i. e, top elite, the upper middle class or the property class. Nearly 80% of the illiterate and propertyless masses of India have absolutely nothing to do with this Constitution. That is how the entire Constitution centres round one fundamental corner-stone i. e, right to private property To protect that right to private property all these institutions the courts, the executive, the various organs of the State authority and all these things have been created This is evident in every Chapter of our Constitution I cannot understand, how with this Constitution, an outdated chart, which has outdated its purpose, it is possible for the Prime Minister to usher socialism and I very much doubt. That is why a new look into this Constitution is absolutely warranted At least, this Emergency must be made use of to appoint a new Constituent Assembly or convert the present lok Sabha into the Constituent Assembly, so that a thorough reconsideration of Chapter by Chapter, and Article by Article can be undertaken. Otherwise, all the talk of 20 Point Programme and all the talk of emergency would be a hypocracy and mockery and the nation will be left with only one choice-either STATUS QUO or CHAOS. This choice is before the nation. Either you opt for CHAOS or STATUS QUO and the nation does not want either CHAOS or STATUS QUO. I hear one or two interesting examples of our constitutional provisions more particularly the fundamental rights regarding the right to private property. Look at the Socialist Contitution of the Soviet Union. That Contitution was drafted not by handful of persons sitting in the Constituent Assembly in Moscow. But that Contitutions draft was circulated and thousands and lakhs of meetings were conducted in the factories, schools and in every part of Soviet Russia. I was just referring to the process of constitutional formulation in Soviet Russia a few days ago I got the thrilling statistics as to how the Constitution was discussed by the masses of the Soviet Russia. Discussions were held in every firm, factory' school, club

etc. There were 5,27,000 meetings with an attendence of 30 million people The number of amendments suggested totalled at 1,34,000 This is a Constitution where people's involvment is secured This is how the Constitution can be finalised But the concept of our elders who set in the Constituent Assembly I have a great regard for their wisdom, was altogether different They never thought that India would be obliged to usher to socialism with outdated instrument, which only protects property I again quote what Palkiwala says because he has become the advocate of our socialist Prime Minister He had written" The Constitution Defaced and Defile" I know, making use of the situtıon, there are crores of people in this country to dance round the Prime Minister, to go and simply restore her emergency and intelligence and her initiative But there are very few persons who will remind her of the pit-falls, the shortcomings, the mistakes, and the blunders that she is committing even to contain this reaction It is very difficult to contain this reaction She is now riding a tiger. Unless she successfully rides the tiger, the tiger will swallow her This is going to be a hard reality as far as the Indian situation is concerned This is what Mr Palkiwala tells about the fundamental rights. Still, we want to have this Constitution and we want to have this emergency under this Constitution The right to property is essential for the effective and meaningful exercise of various other fundamental rights. A few examples will suffice to illustrate this point. The right of freedom of the press under Art 19 (1) would be worthless if the publisher could be deprived of his printing plan and the building in which it is housed without compensation The right under Art 19 (1) (c) that some Trade Union would be de-noted of its true content if the property of a Trade Union could be acquired by the State without compensation. The right to reside and to settle in any part of India which is guaranted by Art 19 (1) (b) would be destroyed if the State could have expressly taken the citizen's hut or house or houshold effects. The right to practise and profession or to carry on any occupation,trade business under Art. 19 (1) (g) which includes exploitation also and this includes smuggling also would be merely a right to do forced labour for the State if the net savings from the fruits of the citizen' personal exertion invested in limited companies or in other affairs are liable to be confiscated. This is the concept of over right to the pri-vate property. So I feel even the other things, Iam not sorry that rights are curtailed. After all for whom are these rights? These are in Part III. They are enjoyed by the top elite i e., 2% of India and none of us are affected by the curtailment of these rights. It is the property persons, it is the vested interests and it is the so-called super intellectuals that are very particular about the right of the property I now give another example as to the equality of opportunity So much is being said by our lawyers and courts. We have a wounderful judicial system This is a British legal system which we imported or which we copies from Britian. It does not suit our indian conditions at all. The abnoxious element in the People's Representation Act has been there for

so many years and so many important men were disqualified on some baseless and some filthy grounds But the Prime Minister never bothered to look into it But when she was personally affected by this abnoxious element in the People's Representation Act, now the whole thing has come afoot That is why the entire law, the system of law, the entire courts, and the legislation will have to be thoroughly re-written and they will have to be studied Otherwise, reaching socialism is an impossibility There is equal protection of law and every citizen is equal in the eye of law There is a law which says that sleeping on the pavement is an offence, His Majesty applies this law to the beggar and also the billionaire, That is the equality of opportunity, equal protection of law and equality before law My question is what exactly is the need for the billionairs to sleep on a pavement and then what is the benefit of giving that protection. that equality before law, by saying that Art 14 (c) will give equality of opportunity Now Sir, looking at all these things my humble submission to this House through the Chief Minister and also the Prime Minister, is making use of this opportunity, don't bring forward this piece-meal Constitutional amendments, This Constitution is an outdated chart You can do nothing with the Constitution So, you will have to re-draft the Constitution, where there should be declaration of rights and obligations Here in our fundamental rights, right to property is a fundamental right But right to work and right to gainful employment is not a fundamental right So, a new declaration of rights and obligatsons is necessary. Avery citizen is obliged to do something for the society He cannot be simply idle with ideal incomes of million and millions exploiting the toiling masses, That is why it is absolutely essential "work is duty", for every able bodies citizen, as a matter of honour. On principal 'He who does not work shall not eat' is contained in the Russian Constitution if we can make bold and have coueage to deal with the vested interests and the psoperty class I appeal to the Prime Minister to convert the present Lok Sabha into a Constituent Assembly and to redraft the whole thing, so that India can march forward· Thanking you

1-00 P.M. కుమారి యమ్. కమలమ్మ (నక్రేకల్) :—అధ్యక్షా, అత్యవసర పరిస్థితిపైన ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ప్రతిపాదనను బలపరుస్తున్నాను. 27 సంవత్సరాల తరువాత అత్యవసర పరిస్థితిని పెట్టవలసిన పరిస్థితి వచ్చినది. ఇది డిక్టేటర్‌షిప్ అని చాలమంది అంటున్నారు కాని నేను అట్లా అనుకొనడములేదు. సమయమనేది చాలా గొప్పది. శాంతియుతముగా పరిపాలన చేయాలనుకొన్నప్పుడు, చైనా దాడి సందర్భములోను, పాకిస్తాను దాడి సందర్భములోను ఆ యుద్ధాన్ని ఎదుర్కొనడానికి అత్యవసర

పరిస్థితిని ప్రకటించవలసిన అవసరము ఏర్పడినది. దేశ నాయకత్వముపైన తిరుగుబాటు జరుగుతున్నపుడు మా ప్రియతమ నాయకురాలు దీనిని పెట్టవలసిన అవసరము వచ్చినది. దీనివల్ల పేదవర్గాలకు ఎక్కువ మంచి జరుగుతుందనే నమ్మకము నాకు వున్నది. మంచి జరుగుతుందని ప్రతిపక్షాలవారు కూడ చెప్పారు. ఈ సమయములో అయినా ప్రజలకు న్యాయము జరుగుతుందని ఎదురు చూస్తున్నారు. భూ సంస్కరణలను అమలు చేయుట, ఇండ్ల స్థలాలు కేటాయించుట చాల అవసరము. ఇండ్ల స్థలాలను యిస్తామని చెబుతున్నాము. కాని ఒక చోట జరిగిన చిన్న ఉదంతమును ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తాను, ఆ స్థలాలను యివ్వాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. చెప్పినప్పటికి కోర్టులో రాజీపడి ఆ భూమిపైన ఒక పెద్ద మనిషి పెత్తనము చేస్తున్నారు. కొన్ని వందలమంది యిబ్బంది పడుతున్నారు, వీరికి సరియైన పద్ధతిలో న్యాయము జరిగేటట్లు చూడవలసిన అవసరము వుంది. అత్యయిక పరిస్థితిని ఆసరాగా తీసుకొని పోలీసువారు మంచివారిని కూడ యిబ్బంది పెట్టడంము బాగుండదు. 20 సూత్రాలను అమలు చేయాలి, మధ్య ప్రదేశ్‌లోను, కాశ్మీరులోను కరప్టు ఆఫీసర్లను రిటైర్ చేయించిన సందర్భములు వున్నవి. అదే విధముగా ఇక్కడ కూడ జాగ్రత్త పడాలి, 25 సంవత్సరముల తరువాత ఇంకా ఇట్లాగే వున్నాము. మన ఇంటిని మనము సరి చేసుకొనే బాధ్యత మన పైన వుంది కనుక కాంగ్రెసుపార్టీ ప్రభుత్వమే శ్రద్ధ తీసుకొని చేయాలని చెబుతున్నాను. ఏదో ప్రతిపక్షాలవారు చెబితే చేశామని కాదు.

شری سلطان صلاح الدین ( یاقوت پورہ)—جناب صدر صاحب - ایوان میں ایمرجنسی کے نفاذ کے تعلق سے جو ریزولیوشن پیش ہوا ہے میں اس کی تائید کرتا ہوں۔ ملک میں جب بھی ایمرجنسی کا اعلان کیا گیا مسلمانوں نے اس کی تائید کی اور حکومت کا ساتھ دیا - چنانچہ جب چین سے جنگ ہوئی اور پاکستان سے جنگ کے موقع پر ۱۹۷۰ ع میں غرض ہر ایسے وقت میں اور میری پارٹی اور تمام مسلمان حکومت کے ساتھ رہے۔ اور حکومت کے ہاتھوں کو مضبوط کیا - ( انٹرپشن ) مجھے مرعوب کرنے کی کوشش نہ کیجئے۔ میرے پاس الفاظ کا کافی ذخیرہ ہے جس وقت میں ۱۱ مہینے جیل میں بند تھا اوس وقت کسی نے آواز نہیں اٹھائی اوس وقت ضمیر کو کیا ہو گیا تھا -

اس موقع پر میں یہی کہونگا کہ آپ نے جو ۲۰ پائینٹس پیش کئے ہیں میں اس کی تائید کرتا ہوں - اور میں یقیناً ہر اچھی چیز کی تائید کرنے کے لئے تیار ہوں - میں چیف منسٹر صاحب سے اتنا ہی عرض کرونگا کہ ہمارے بھی کچھ مسائل ہیں جنکے بارے میں ہم انصاف چاہتے ہیں۔ پرائم منسٹر شریمتی اندرا گاندھی نے مجھے اردو میں خط لکھا ہے جسپر پہلی بار مجھے انکی اردو دستخط دیکھنے کا موقع ملا - میں چاہوں گا کہ اردو کے بارے میں جو صرف وعدے کئے جاتے ہیں ان کو عملی جامہ پہنانے کے لئے قدم اٹھا یا جائے؟ اس سے پہلے سشن

میں چیف منسٹر نے کہا تھا کہ اردو اکیڈمی قائم کریںگے - مہاراشٹرا میں قائم ہو چکی ہے لیکن یہاں اب تک قائم نہیں ہوئی- اسے جلد سے جلد کرنا چاہئے - ۱۹۷۱ ع میں غریبی ہٹاؤ کا نعرہ لگا یا گیا - سب عوام نے اس کا ساتھ دیا - ایسا معلوم ہو رہا تھا کہ سب کے سب اس سیلاب میں بہ رہے ھیں - لیکن نتیجہ کچھ نہیں نکلا - آج جبکہ آپ کو اس کا موقع ملا ہے اس منصوبہ کو عملی جامہ پہنا نا چاہئے - اگر اب بھی اس پر عمل نہیں کیا گیا تو ملک میں ایک خونریز انقلاب آئے گا - اور آپ نے جو بیس نکاتی فارمولا بنا یا ہے اس کو عمل میں لانے کی پوری پوری کوشش کرنی چاہئے -

اس کے ساتھ ھی میں یہ بھی کہوں گا کہ شہر حیدر آبا د کے چند مخصوص مسائل ھیں - جس سے چیف منسٹر صاحب واقف ھیں - اس جانب توجہ دینے کی ضرورت ہے- یہاں کے بلدی مسائل ھیں بیروزگاری کے مسائل ھیں- انجیا صاحب نے اعلان کیا تھا کہ اگر اتنے پیسے فراہم ھوں تو وہ ۳۰ ھزار لو گوں کو روزگار فورا ھم کر سکتے ھیں - اس پر توجہ کی جانی چاہئے - اسی طرح بلدی مسائل ھیں - سڑکوں پر ٦ - ٦ فٹ کے گڑھے چھ مہینے سے پڑے ھوئے ھیں - ھمارے ڈپٹی اسپیکر صاحب کی کانسٹی ٹیونسی میں ذاکر حسین کمیونٹی ھال ہے - وھاں ٦ مہینے سے لائیٹ نہیں ہے - چلا سما رائیڈو صاحب اس پر توجہ نہیں دیتے وہ تو دوسری طرف مصروف ھیں- چیف منسٹر صاحب نے اپنے دورے میں کچھ کاموں کے کرنے کا آرڈر دیا تھا - کم سے کم اب پھر دورہ کرکے دیکھئے کہ وہ کام پورے ھوئے ھیں یا نہیں- آپ دورہ کرکے دیکھیں تو معلوم ھو گا کہ کیا حال ہے -

میں آپ کا شکریہ ادا کرتے ھوئے ختم کرتا ھوں -

1-10 P.M.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, ఎమర్జన్సీ రావడానికి, 39 వ రాజ్యాంగ సవరణ రావడానికి గల కారణాలను మా లీడర్ శ్రీ శ్రీకృష్ణగారు స్పష్టంగా చెప్పారు, అవన్నీ వాస్తవాలేనని నేను మనవి చేస్తున్నాను. శ్రీరాములుగారు కాన్‌స్టిట్యూషన్‌ను సోషలిస్టిక్ యాస్పెక్టులో మార్పు చేయాలని చెప్పింది వాస్తవం కాని ఈ దేశంలో ఎమర్జన్సీ డిక్లేర్ చేయవలసిన పరిస్థితి రాలేదని చెప్పడం మాత్రం వాస్తవం కాదని మనవి చేస్తున్నాను. ఇందిరాగాంధిగారి ఎన్నికల పిటిషన్ చేయడం వల్ల, ఆమె రాజీనామా చేయాలనే ఆందోళన తీసుకురావడం వల్ల ఎమర్జన్సీ ఎప్లయి చేశారని రంగదాస్ గారు చెప్పడం కూడా వాస్తవం కాదు. ప్రజా ప్రతినిధులుగా మనం ఎన్నుకోబడిన తరువాత మనం రాజ్యాంగానికి కట్టుబడి వుండాలి గత 10 సంవత్సరాలుగా లెజిస్లేటర్సు కాని, ఎం.పి.లు కాని, మంత్రులు కాని కొందరు రాజ్యాంగం బ్రేక్ చేయాలని సామాన్య ప్రజానీకానికి, ముఖ్యంగా విద్యార్థులకు చెప్పడం జరిగింది

దానివల్ల దేశం అంతటా దుష్ఫలితాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా విద్యార్థి లోకంలో రాజ్యాంగానికి 39 సవరణలు తీసుకువచ్చాము డైరెక్టివ్ ప్రిన్స్‌పల్స్‌కు, ఫండమెంటల్ రైట్స్‌కు కాంట్రడిక్షన్ వచ్చినప్పుడు ఎమెండ్‌మెంట్ తీసుకురావడం ఆ పవర్ పార్లమెంటుకు లేదని, హైకోర్టుకు మాత్రమే వుందనే ఆర్గ్యుమెంట్ వుంది. అలా ఆర్గ్యు చేసే పార్టీలు మన దేశంలో వున్నాయి అయినా ప్రజల చేత ఎన్నుకోబడిన పార్లమెంటుకు ఎమెండ్ చేసే అధికారం వుందని మనం ఎస్టాబ్లిష్ చేసుకున్నాము. పేదవారికి ఉపయోగపడే సవరణ రావడం హర్షించదగిన విషయం అంతేకాని ఇది ఈ సందర్భంలో ఇందిరాగాంధిగారి కోసమే వచ్చిందని అనటం వాస్తవం మన అనుభవమే తీసుకుందాము. మన రాష్ట్రంలో సి ఆర్ పి కి చుట్ట, బీడి, నీరు ఇవ్వటానికి వీలులేదని ప్రకటించాము రైల్వేవర్కర్స్‌ను ఎత్తుకుపోయాము. ఇంటిగ్రేషన్ కావాలన్న వారందరినీ తన్నాము అలా విద్యార్థులను, ప్రజలను రెచ్చగొడుతున్నప్పుడు రాజ్యాంగం గురించి, ఫండమెంటల్ రైట్స్ గురించి ఏదో కొంప మునిగిందని జనార్థనరెడ్డిగారు కేకలు వేయడంలో అర్థం ఏమిటని నేను అడుగుతున్నాను మన అనుభవాలు ఎంతవరకు వెళ్లాయంటే గవర్నమెంటు వుండగానే పోటీ గవర్నమెంటు పెట్టి నడిపేవరకూ వెళ్ళాయి ఆ పోటీ గవర్నమెంటు బాగా నడుస్తున్నదని జయప్రకాశ్ నారాయణ్ ప్రకటించారు. పోటీ గవర్నమెంటు పెట్టటం, ప్రభుత్వానికి పన్నులు చెల్లించవద్దు అని చెప్పడం, ఫైనల్‌గా మిలటరిని తిరుగుబాటు చేయండి అని చెప్పడం ఇలాంటి పరిస్థితులలో ఎమర్జన్సిని డిక్లేర్ చేయడం సమంజసమో కాదో శ్రీరాములుగారు ఆలోచించాలి ఫాసిజం వచ్చేవరకూ దాని ప్రమాదం అర్థంకాదు. అది వచ్చిన తరువాత డెమోక్రసికి స్థానం లేదు ఆలోచించటానికి కూడా టైమ్ వుండదు హిట్లర్ రాజ్యాంగంలో వున్న స్పెషల్ ఎమర్జన్సిని వాడుకున్నాడు. అలాగే ఈ దేశంలో ప్రోగ్రెసివ్ ఫోర్సెస్‌ను దెబ్బకొట్టటం కోసం సమాజాన్ని ముందుకు పోకుండా రియాక్షనరి ఫోర్సెస్ మోనోపలి కేపటలిస్టులు, ఇంటర్నేషనల్ రియాక్షనీర్సు అంతా కలసి అధికారాన్ని చేపట్టటానికి కుట్రచేశారు ఈ కుట్రను అరికట్టకపోతే భవిష్యత్తులో సోషలిజం, డెమోక్రసి వుండవని నేను మనవిచేస్తున్నాను ఎమర్జన్సి ప్రొక్లమేషన్ వచ్చిన తరువాత బ్లిడ్జ్ పత్రికలో ఒక ప్రకటన వచ్చింది దానిని ఎవరూ ఖండించలేదు. మాజీ జనరల్ ధావర్ మరణించినప్పుడు సివిలియన్ రియాక్షనరి లీడర్స్, మిలటరి కమాండర్స్ సమావేశం అయ్యారు, కుట్ర జరుగుతున్నది అని ఆ పత్రిక వ్రాసింది. దాని ఇంప్లికేషన్ ఏమిటి ? 29 వ తేదీన 40 వేలమంది వాలంటీర్స్‌ను తీసుకువచ్చి బ్లడ్ షెడ్‌లో ముంచి రాజధానిని టేకోవర్ చేస్తారని వార్తలు వచ్చాయి దానిని ఎవరూ ఖండించలేదు ఢిల్లీ పోయిన తరువాత మన రాష్ట్రాలు కూడా వుండవు శ్రీరాములుగారు ఒక విషయం ఆలోచించాలి.

శ్రీ ఎ శ్రీరాములు — 40 వేల మంది వాలంటీర్స్ గురించి వారు గట్టిగా చెబుతున్నారు. I have to provide a clarification because there was an amr struggle by the Communist Party and this was admitted by the Geovernment What can this 40,000 volunteers do ?

శ్రీ జె వెంగళరావు —వీరిద్దరి తగాదా నాకు అర్థం కావడంలేదు.

Sri A. Sriramulu :—This is a clarification Let us not discuss more about R S. S. It is giving undue weight to that force and let us not exaggerate that fact.

శ్రీ వి. సత్యనారాయణ —మెంటల్ పొజిషన్ బట్టి స్టేటుమెంటు వుంటుంది
1-20 p m ఫ్రాసి అనేది ఆర్ ఎస్ ఎస్ వస్తుందా రాదా అనేది ఆలోచించాలి శ్రీరాములుగారు రాదు అనుకోవచ్చు, ఆ స్థితి రాలేదని చెప్పుకోవచ్చు. వంకా సత్యనారాయణకు వుంది అని చెప్పుకోవచ్చు ఆర్మడ్ స్ట్రగల్ చేసినమాట వాస్తవమే, కమ్యూనిస్టు పార్టీ అనాడు చేసింది, అనాడు మమ్మలను ప్రభుత్వం ఎదురుకుంది, అనాడుచేసిన సంఘటనలు మాసెస్ విషయములో తప్పు చేశామని ఒప్పుకున్నాము, గట్స్ వుండాలి, ప్రజా వుద్యమాలు నడిపేటప్పుడు తప్పులు చేస్తాము, ఒప్పులు చేస్తాము

Sri A Sreeramulu :—Sir, I want to make a clarification He is ill-informed There is an American High Court decision

"Anything done successfully on mass scale is constitutional"' You are talking of Constitution. This is none on a mass scale Otherwise, there cannot be any revlution any where in the world That is the world history.

Sri Vanka Satyanarayana :—Landlords, blackmarketeers, and bureaucrats are your masses. లంచం పుచ్చుకున్నవారు యువర్ మాసెస్, మై మాసెస్ my masses are working class masses, toilers, and kisans There is a lot of difference between this definition and....

శ్రీ జె వెంగళరావు :—అధ్యక్షా. ఈ కానిస్టిట్యూషనల్ అమెండుమెంటు మీద గౌరవ సభ్యులు చాలామంది సపోర్టుచేస్తూ మాట్లాడారు. కొద్దిమంది విమర్శిస్తూ మాట్లాడారు ఇప్పుడు శ్రీరాములు గారు వంకా సత్యనారాయణ గారు చాలా పెద్ద విషయాల గురించి మాట్లాడారు దానికి జవాబు చెప్పవలసిన అవసరం లేదు కానిస్టిట్యూషను స్క్రాప్ చేసి కొత్త కానిస్టిట్యూషన్ పెట్టాలన్నారు. ఒక్క అమెండుమెంటుకు యింత బాధ పడుతున్నారు మొత్తం అంతా స్క్రాప్ చేస్తే ఎంత యిబ్బంది వస్తుందో, ముఖ్యంగా యీ కానిస్టిట్యూషనల్ అమెండుమెంటు ఎందుకు చేయవలసి వచ్చిందనేది ఆ పరిస్థితులు అందరికి తెలుసు రంగదాసుగారు మాట్లాడినప్పుడు శ్రీమతి ఇందిరా గాంధిగారి పదవి నిలబెట్టుకోడానికి యిదంతా చేస్తున్నదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

శ్రీ కె. రంగదాసు —నేను పదవి అనలేదు, ఆమె తప్పు వేరే లేరని తీర్మానం చేశారన్నాను.

శ్రీ జె వెంగళరావు:— అది మాపార్టీ విశ్వాసం, ప్రజల విశ్వాసం ఎందుకు యీ పరిస్థితి వచ్చినదనేది అందరికి తెలుసు, పరిస్థితులు అలహాబాదు హైకోర్టు తీర్పుకు ముందే-గత రెండు సంవత్సరాలలో గుజరాతు, బీహార్ యితర చోట్ల అరాచక

పరిస్థితులు తెచ్చి ఎన్నుకోబడిన ప్రభుత్వాలను కూలద్రోయడానికి శాసన సభలను రద్దు చేయడానికి పెద్ద కార్యక్రమాలు మన దేశములో ప్రారంభించబడి రాను రాను శృతి మించి రాగాన పడింది దేశములో టోటల్ రెవిల్యూషన్ తీసుకు రావాలని జయప్రకాశ నారాయణ ఆయన అనుచరులు ఆయనతో ఏకీభవిస్తున్న చాలా మంది యితర రాష్ట్రాలు పర్యటించి అన్ని రాష్ట్రాలలో యీ వుద్యమం తీసుకు రావాలని కార్యక్రమాలు వేసుకున్నారు.

శ్రీ పి జనార్ధనరెడ్డి — ప్రజలు మా వెంట వున్నారు అంటున్నారుగదా మరి మీకు భయం ఎందుకు ?

శ్రీ జె వెంగళరావు —నాకు భయం ఏమీ లేదు, మాకు భయం వుంటే మిమ్మలను బయట ఎందుకు వుంచుతాము, పోతే దేశములో వున్న కొన్ని ప్రతిపక్ష పార్టీలు కొంత మంది వ్యక్తులు, కొన్ని యితర దేశాల యొక్క ముఖ్యమైన ధ్యేయం—వన్ పాయింటు పార్ములా ఏమంటే—ఇందిరా గాంధీగారిని పదవి నుండి దింపివేయాలి అనేది అలహాబాదు హైకోర్టు తీర్పు వచ్చిన తరువాత తిరిగి దేశాన్ని అభివృద్ధినిరోధకుల చేతిలో పెట్టాలనే అంశం ఒకటి వుందినది

శ్రీ పి జనార్ధనరెడ్డి .—ఎప్పుడూ మీరే వుండాలా ? ప్రజాస్వామ్యం అన్నప్పుడు మీరు దిగాలి, మేము రావాలి.

శ్రీ జె. వెంగళరావు — జనార్ధనరెడ్డిగారు, ఎన్ని చెప్పినా, మీ మనస్సులో వున్నా ఒప్పుకోరు ఈ మధ్యన రంగదాసుగారిని వదిలిపెట్టి కొత్తగోత్రం తీసుకున్నారు ఒప్పుకోరు. అయితే ఒక మాట మనవి చేస్తాను. ఒక నిదర్శనం. అలహాబాదు హైకోర్టు తీర్పు వచ్చిన తరువాత—అంతకు ముందు యిందిరా గాంధీగారిని తీసివేయాలని డిటర్మైన్డు ఎఫెక్టుతోవున్న ప్రతిపక్షాలు పాకిస్తాన్ రేడియో, చైనా బి బి సి వాయిస్ ఆఫ్ అమెరికా ఏమి చెబుతుందో ఒకసారి ఆలోచించండి. వీరందరు కూడా ప్రధాన మంత్రి పదవి నుండి యిందిరా గాంధీగారు పోవాలి అనేది ధ్యేయంగా పెట్టుకున్నారు దీనికి తోడు విదేశీ ప్రభుత్వాల కుట్రలు దీనివెనకాల వున్నవి. ఇందిరా గాంధీని తొలగించాలి, యిక్కడ ప్రజాస్వామ్యమును నాశనం చేయాలి, తిరిగి అభివృద్ధి నిరోధకుల చేతిలో దేశమును పెట్టాలనే కుట్ర దీని వెనుకాల వుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడే వారు చెప్పారు చిలీలో అలెండియాను ఏ రకంగా హత్య చేసి ఫాసిస్టులు స్వాధీనము చేసుకున్నారో, అలాంటి ప్రమాదం యిక్కడ వుందని తెలుసుకున్న తరువాత యీ నాడు ఎమర్జన్సీని డిక్లెరు చేయడం జరిగింది చూస్తూ వూరుకుంటే హద్దులు మీరిపోతున్నాయి. మన దేశములో ప్రజాస్వామ్యం వుండాలి. వాక్ స్వాతంత్ర్యం వుండాలి, పత్రికా స్వాతంత్ర్యం వుండాలి అని మనమందరము కోరుకుంటాము, వాటి కొరకు యిదివరలో పోరాటము, సాధించుకున్నాము. అయితే వాటికి హద్దులు వున్నవి, హద్దులు మీరి యిష్టం వచ్చినట్లు వ్రాయడం చూస్తున్నాము, మాట చెబితే పత్రికలవారికి కోపం వస్తుందేమోగాని, కొన్ని వారపత్రికలు వున్నాయి, ఎన్నో స్కాండల్స్ వ్రాస్తున్నాయి డబ్బు యిస్తే తిట్టడం పొగడడం చేస్తున్నాయి.

వాటిని కంట్రోలు చేయడానికి అవకాశం లేకుండాపోయింది ప్రధానమంత్రిని పట్టుకొని క్రిందదాకా స్కాండల్స్ చేసి ఏది కావాలంటే అది వ్రాస్తూ దేశాన్ని పాడు చేయడానికి తయారు అయినాయి కొన్ని పత్రికలు. వాటిని కొన్ని పార్టీలు నడుపుతున్నాయి గెరావోలు సమ్మెలు అని పార్లమెంటు అసెంబ్లీలను నడవనిచ్చే పరిస్థితి లేదు ప్రజాస్వామ్యం అని చెప్పినప్పుడు యిలాంటి వాటిని హద్దుల్లో పెట్టకపోతే దేశానికే ప్రమాదం వుంది అసలు ప్రజాస్వామ్యానికే ప్రమాదం వుంది క్రమశిక్షణ లేకుండా పోయిందని మనవి చేస్తున్నాను కాలేజీలలో, స్కూల్స్‌లో ఆఫీసుల్లో మిగతా చోట్ల క్రమ శిక్షణ ఎక్కడ వుంది? దేశములో ఎక్కడ వుంది? ఇప్పుడు పెట్టింది దేశములో ఎప్పుడో పెట్టవలసింది, అయిదారు మాసముల క్రిందట పెట్టి వుండవలసింది ఆలస్యం అయింది ఆలస్యంగా పెట్టినా మన బాగు కొరకే జరిగిందని మనవి చేస్తున్నాను దేశములో క్రమ శిక్షణ తీసుకురావాలి. ప్రజాస్వామ్యం నడిచేట్లు చేయాలి ప్రజలకు యిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడము కొరకు దీనిని సద్వినియోగము చేసుకోవాలి దేశములో భావిపౌరులలో క్రమ శిక్షణ లేకుండా పనికిరాని అరాచక పౌరులుగా తయారు అయితే దేశము భవిష్యత్తు ఏమి అవుతుంది? విద్యార్థులలో క్రమ శిక్షణ వుండాలనే వుద్దేశముతో ఎమర్జన్సీ వచ్చినప్పుడు చెప్పాను మన రాష్ట్రములో విద్యార్థుల ఎలక్షన్స్ స్టాప్ చేయాలని అవసరమైతే టీచర్స్ ఎలక్షన్స్ స్టాప్ చేయాలని క్రమశిక్షణ లేకపోతే దేశానికి భవిష్యత్తు లేదు వారు రష్యా గురించి చెప్పారు రష్యాలో పెద్ద వారికంటే చిన్న పిల్లల గురించి బాధ్యత తీసుకుంటారని, క్రమ శిక్షణ గురించి ప్రయత్నం చేయాలి దేశ భవిష్యత్తు వారి మీద ఆధారపడి వుంటుంది. నిజంగా వ్యక్తి స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం, భావ స్వాతంత్ర్యం అనేవి ఎక్కడా కంట్రోలు చేయలేకుండా పోయినవి యూనివర్శిటీస్ కాలేజీల గతి ఏమి అయిపోయింది? పరీక్షలలో కాపీ చేస్తూ వుంటే టీచరు పట్టుకుంటే తన్నడం, పోవడం, వీటిని హద్దుల్లో పెట్టకపోతే దేశానికి భవిష్యత్తు లేదు యిది మంచి కొరకే వచ్చింది ఇష్టం వచ్చినట్లు చేయడానికి వ్రాయడానికి అలవాటు పడ్డవారికి కొంత జాగ్రత్తగా వుండుమని కంట్రోలు పెట్టినప్పుడు కొంత యిబ్బంది కలుగుతుందేమో, 27 ఏండ్లు హద్దులు లేని స్వాతంత్ర్యం అనుభవించిన తరువాత కంట్రోలు అంటే కొంత యిబ్బందిగా వుంటుంది. కాని సామాన్య ప్రజలకు దీని వల్ల నష్టం లేదు మామూలు పౌరులకు ఎమర్జన్సీ వల్ల ఎక్కడ యిబ్బంది కలిగింది అని అడుగుతున్నాను. వారి ప్రమేయానికి ఎవరు వచ్చారు? అల్లరి చేసి అరాచకం తీసుకురావాలని ప్రయత్నం చేసేవారిని కంట్రోలు చేయడానికి యిది పెట్టడం జరిగింది ఈనాడు మన రాష్ట్రములో ఎమర్జన్సీ వచ్చిన తరువాత దానిని ఎక్కడ మిస్‌యూజ్ చేశాము? దీనివల్ల ఎవరికి బాధ కలిగింది? దేశములో అన్ని రాష్ట్రాలకంటే మన రాష్ట్రములో తక్కువలో తక్కువ మందిని అదపులోకి తీసుకొని మంచి చేసే యీ సందర్భములో మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలి. మనము చేసిన వాగ్దానాలను అమలు చేయడానికి యిదొక తరుణం అయింది. దీనిని తప్పుగా చిత్రించవద్దని మనవి చేస్తున్నాను.

ప్రధానమంత్రి నిర్ణయం చేసే ముందు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను పిలిచి 1.30. p m
మాట్లాడారు. అప్పుడు యీ కార్యక్రమాలు అమలుచేయడంలో మా సహకారం ఉంటుందని మేము సహకరిస్తామని చెప్పాము. పార్లమెంటులో ఎటువంటి అల్లరి ఉందో అందరికూ తెలుసు గత సమావేశం చూడండి ప్రజాస్వామ్యానికి హద్దులున్నాయి దేశ భవిష్యత్తు దృష్టిలో ఉంచుకోవాలి. అంతే కాని ఇది ప్రతిపక్షాలను అణగద్రొక్కడానికి మాత్రంకాదు నేను రాష్ట్రం అంతా పర్యటించాను. ప్రజలంతా ఎంతో ఉత్సాహంగా ఉన్నారు మా మంచికోసమే ప్రధానమంత్రి యీ నిర్ణయం చేశారని ప్రజలు అనుకుంటున్నారు కొంతమందికి బాగుండకపోవచ్చును 27 సంవత్సరాలుగా హద్దుమీరిన స్వాతంత్రం అనుభవించిన వారికి కొంత కోపం రావచ్చును రాష్ట్ర ప్రభుత్వాలు ఇది అమలుచేయాలని ప్రధానమంత్రి చెప్పినప్పుడు ఈ 20 సూత్రాల పథకం అమలుచేయడానికి అన్ని రాష్ట్రాలు పూనుకున్నాయి. మన రాష్ట్రంతో యిది సద్వినియోగం చేయాలి రాష్ట్ర ప్రభుత్వం మన యీ కార్యక్రమంతో ముందుకు వెడుతున్నది ధరలు అదుపులో ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నాము చాలావరకు ధరలు అదుపులోకి వచ్చాయి రైతులను మిగులుధాన్యం ఎంతఉందో డిక్లేర్ చేయమని చెప్పాము. ధరలు తగ్గుతున్నాయి. అవసరమయిన చర్యలు అన్ని తీసుకుంటున్నాము డిస్ట్రిబ్యూషను సక్రమంగా చేయాలని తాలూకాకు ఒక సూపర్ బజారు చొప్పున పెడుతున్నాము మహిళా సంఘాల ద్వారా సూపర్ బజారుల ద్వారా పంపిణి చేయాలని ఉంది. అన్ని రాష్ట్రాలలోను కిరప్టు ఆఫీసర్స్‌ను రిటైర్ చేస్తున్నారు మనం చేయడం లేదన్నారు. మన దగ్గరకూడా యీ ఫస్టునుంచి చేస్తున్నాము మీరు ఎవరూ రికమెండేషన్సు చేయవద్దని మనవిచేస్తున్నాను మన రూల్సు అమెండు చేశాము, కేంద్ర ప్రభుత్వం నుంచి పవర్సు వచ్చాయి నేను సంతకం చేశాను ఒక కమిటి వేస్తారు. ముందుగా ఐ ఏ ఎస్ ఐ పి ఎస్ ఆఫీసర్సు నుంచి మొదలుపెట్టి ముందుగా గెజిటెడ్ ఆఫీసర్సు నుంచి ప్రారంభిస్తారు.

Smt T N Anasuyamma (Thamballapall) :—Why only Officers? Why not corrupt politicians also Sir?

శ్రీ జె వెంగళరావు :— అది తరువాత చేస్తాము. ఈ సందర్భంలో మన రాష్ట్రం ముందుకు వెడుతుంది. లీగల్ కాంప్లికేషన్సు చూస్తున్నాము ఇప్పుడు రిటైరు అయినవారు హైకోర్టునుంచి స్టే తెచ్చుకుని కంటిన్యూ అవుతున్నారు. అవి అమెండుచేసి ముందు గెజిటెడ్ ఆఫీసర్సునుంచి ప్రారంభించి తరువాత నాన్‌గెజిటెడ్ ఆఫీసర్సుకు వర్తింపచేస్తాము.

శ్రీ వంకా సత్యనారాయణ :—డి.సి.యం.యస్ ప్రెశిడెంట్సు కోట్ల రూపాయలు తిన్నారు.

శ్రీ జె వెంగళరావు :— మీరు ఎప్పుడూ ఏలూరు గురించి చెబుతారు. ఇక భూసంస్కరణల విషయం ఉంది కాంగ్రెసు ప్రభుత్వం ఇది అమలుచేయలేదు మేము అమలు చేస్తామని చెప్పేవారు కూడా ఉన్నారు. మన రాష్ట్రంలో ఉన్న శాసనం

మిగిలిన రాష్ట్రాలకంటె ప్రోగ్రెసివ్‌గా ఉంది అదితు చ తప్పకుండా అమలుజరుపుతాం ముందు ముఖ్యమంత్రి నుంచి ప్రారంభించి అందరు సభ్యులూ కూడా

శ్రీ మహమ్మద్ రజాబాలి (ఖమ్మం) — మూడు సంవత్సరాలయిన తరువాత ఇప్పుడు సరండరు చేస్తామని మీరు అంటున్నారు.

శ్రీ జె వెంగళరావు — పేదలకు భూములిస్తామని చెప్పి ఇది గెడకర్రలతో పంచడం కాదు దీనికి ఒక శాసనం ఉంది రూల్సు ఉన్నాయి ప్రతి సెక్షను లీగల్‌గా చూడాలి అక్షరాలా అమలు జరుపుతాము. ఎక్కడయినా పొరపాటులు జరిగితే వ్రాసి ఇవ్వండి. మేము ముందుగా ఆదర్శంగా ముందుకు వచ్చి సరండరు చేస్తున్నాము మీరు కూడా మీ భూములను సరండరు చేయండి. తరువాత ఇళ్ళ స్థలాల విషయంలో గత సంవత్సరంకంటె ఎక్కువ డబ్బు ఇప్పుడు ఖర్చు చేస్తున్నాం రాష్ట్ర ప్రభుత్వాన్ని సహాయం అడిగాము ఈ విషయంలో ఎక్కువ ఖర్చు చేయాలని ఉంది. తరువాత 20 సూత్రాల పథకం క్రింద ప్రధానమంత్రి కొత్తగా అయిదు మిలియనుల హెక్టారుల భూమి ఇరిగేషనుకు తేవాలని అన్నారు 18 లక్షల ఎకరాలు సేద్యం చేయాలని అడిగారు ఈ ప్రాజెక్టులు అన్ని పూర్తి చేసి పవర్సు ప్రాజక్టులు ఎక్కువగా చేయాలని ఉంది. అది చేస్తున్నాము తరువాత గ్రామీణ ప్రాంతాలవారి అప్పుల విషయం ఒక సమస్యగా ఉంది ప్రయివేటు లెండింగు బాన్ చేయాలన్నప్పుడు ఆల్టర్‌నేటివ్ క్రెడిట్ సౌకర్యం ఉండాలి తిరిగి అప్పు చెల్లించే కెపాసిటి ఉండాలి. మీరు సలహాలు ఇవ్వండి. రూరల్ క్రెడిట్ ద్వారా వ్యవసాయదారులకు 400 కోట్ల రూపాయలు ఇవ్వాలి కో-ఆపరేటివ్ బ్యాంకులు నేషనలైజు బ్యాంకులు 100 కోట్లు ఇస్తున్నారు. మిగిలిన 300 కోట్ల రూపాయలకు క్రెడిట్ ఫెసిలిటిస్ మనం కల్పించాలి. అందువల్ల దీనికి ఆల్టర్‌నేటివ్‌గా చేయాలని ఆలోచిస్తున్నాము. ఈ విషయం ఈ మధ్య ప్రధానమంత్రిగారితో చెప్పాను శ్రీ సుబ్రమణ్యంగారు దీనికి కొత్తగా కొన్ని బాంకులను ఆర్గనైజు చేస్తున్నారు అంతవరకు తక్కావి లోన్సుగా డబ్బు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తే బాగుంటుందని అనుకొంటున్నాము. ట్రయిబల్ ఏరియాలలో 5, 6 సంవత్సరాల క్రితం పెట్టిన గిరిజన కార్పొరేషనుద్వారా 10% వరకు ఇవ్వగలిగాము. మిగిలిన 90% ప్రయివేటువారి దగ్గర తెచ్చుకొంటున్నారు. కాబట్టి ఆల్టర్‌నేటివ్‌గా ఆదుకోవడానికి మార్గాలు ఆలోచించి కొద్ది రోజులలో ఒక నిర్ణయం తీసుకోవాలని ఉంది. ఈ నెల 30 వ తేదీన 20 పాయింట్సు ఫార్ములా క్రింద ఇంతవరకు ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యల గురించి వివరంగా ఒక నోటు పెడుతున్నాను అవసరమైతే వచ్చే సెషనులో డిస్కషను చేసుకోవచ్చును. ఈ ప్రోగ్రాంలో నాన్ అఫీషియల్సును, ఎమ్.ఎల్ ఏలను ఎట్లాగ ఇన్‌వాల్వు చేయాలో ఆలోచిస్తున్నాము ; అఫీషియల్సును ఎలాగ ఇన్‌వాల్వు చేయాలో చూస్తున్నాము. జిల్లా స్థాయిలోను, తాలూకా స్థాయిలోను మా పార్టీనుంచి కొంతమంది ఎమ్ ఎల్ ఏలను అపోజిషను నుంచి కొంతమంది ఎమ్ ఎల్ ఏలను వేసి కమిటీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న లోపాలను చర్చించవచ్చు.

దీనిని అమలు చేయడానికి ప్రభుత్వం ఎంతో ఆసక్తితో ఉంది. ఈ ఎమర్జన్సీవల్ల మన రాష్ట్రం లాభం పొందాలి. ఈ ఎమర్జన్సీని దుర్వినియోగంచేసి ఎక్కడా కక్ష సాధించడం జరుగలేదని, జరుగదని నేను గౌరవసభ్యులకు హామీ ఇస్తున్నాను చేతి లోనికి వచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేయాలని లేదు. చేతిలో అధికారం ఉన్నప్పుడే మనం జాగ్రత్తగా ఉండాలి. ఆ అధికారాన్ని సద్వినియోగం చేయాలి దాని వల్ల ఎవరికీ బాధ కలుగకుండా ఉండాలి. ఎక్కడైనా పొరపాటు జరిగితే నా దృష్టికి తీసుకొనిరండి. ఈ అమెండుమెంటు విషయంలో పార్లమెంటు ఉభయ సభలలోను పెద్ద చర్చ జరిగిన తరువాత దీనిని ఆమోదించారు. కాబట్టి తమరందరూ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

Mr. Speaker — I am putting the resolution to vote

The question is

"That this House ratifies the amendments to the Constitution of India falling within the purview of the proviso to clause (2) of article 368 thereof, proposed to be made by the Constitution (Thirty-ninth Amendment) Bill, 1975 as passed by the two Houses of Parliamentt and the short title of which has been changed into 'The Constitution (Thirty-eight Amendment) Act, 1975"

The resolution was put to vote and Sri P Janardhan Reddy pressed for division and the House divided thus

| Ayes | Noes | Neutrals |
|---|---|---|
| 109 | 1 | 2 |

Sri A. Sreeramulu —I am neutral because I am opposed to the amendment in the present forms

The resolution was adopted

## PAPER PLACED ON THE TABLE

Decision of the Business advisory Committee.

The Chief Minister (Sri J Vengala Rao —Sir, under Rule 356 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I beg to place on theTable of the House a copy of the Report of the decisions of the Business Advisery Committee taken at its meeting held on 28th July, 1975 "

Mr. Speaker —Paper placed

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

### REPORT OF THE DECISIONS OF THE BUSINESS ADVISORY COMMITTEE TAKEN AT ITS MEETING HELD ON 28TH JULY, 1975.

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 28th July, 1975 in regard to the Business to be transacted in the Assembly.

29-7-1975 (Tuesday) Discussion and Voting on the Supplementary Estimates of Expenditure for 1975-76.

30-7-1975 (Wednesday) 1. The appropriation Bill pertaining to the Supplementary Estimates of Expenditure for 1976-76

2. The Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1975.

3 The Andhra Pradesh Municipalities (Fourth Amendment Bill, 1975.

4 Government Resolution on the Water (Prevention and control of Pollution)

Hyderabad, J VENGALA RAO,

28-7-1975 Leader of the House.

## ANNOUNCEMENTS

re: Pannel of Chairman.

Mr. Speaker —I am to announce to the House that I have nominated the following Members to the panel of Chairmen for the Fifth Session.

1. Dr (Mrs.) Fathimunnisa Begum.
2. Sri M V Subba Reddy.
3. Sri Y Venkata Rao.
4. Sri N. Venkataratnam

re, Schedule of time for receiving amendments.

Mr. Speaker—I am to announce to the House that amendments to the following two Bills will be received upto 12 noon on Tuesday, 29th July, 1975.

1. The Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1975
2. The Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1975.

1,46 p. m

The House now stands adjourned to meet again at 10.00 a. m. to-morrow.

The House adjourned at 1.46 p m. to meet again 10 00 a m. on Tuesday, the 29th July, 1975.)